28-09Pg1exHMNWJQEKV 1 ong_28-09Pg1exHMNWJQEKV.qxd 9/28/2025 12:24 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 238 పేజీలు: 12 వెల: 8.00



ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక 9లో

దక్షిణ అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ


# తెలుగుజాతిని నం.1 చేస్తా

## డబుల్ ఇంజిన్ సర్కార్‌వల్లే 15 నెలల్లో ఇంత ప్రగతి

### 4న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేలు

### వచ్చే జూన్‌కు 6.15లక్షల ఇళ్లు అందుబాటులోకి

### స్త్రీశక్తి పథకం నాకు చాలా సంతృప్తి నిచ్చింది..

### సూపర్‌సిక్స్, మేనిఫెస్టో అమలుపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పేదల కోసమే అనునిత్యం ఆలోచన చేస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం, తెలుగు జాతిని నెంబర్1 రాష్ట్రంగా చేయడానికి తాను పనిచేస్తున్నా అని అన్నారు. అలాగే అందరూ పని చేయాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది కాబట్టే 15నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను చేయగలిగామన్నారు. ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని తమదో టీం అన్నారు.ఈ టీంలో ఏ ఒక్కరు తప్పు చేసినా, విఘాతం కలిగించేలా వ్యవహరించినా రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుందన్నారు. శనివారం అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై చర్చ జరిగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ ప్రసంగించారు.ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అడ్డంకి కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించనున్నట్టు సభలో సీఎం ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పని చేయాలని ప్రజా ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి. అభివృద్ధిసంక్షేమంసుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. కలిసి ఉన్నాం కాబట్టే ఇవన్నీ చేయ గలుగుతున్నాం. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అక్టోబర్ 4వ తేదీనఆటో డ్రైవర్ల సేవల్లో పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద సొంత వాహనం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15వేల చొప్పున అందిస్తాం. ఈ పథకానికి అర్హులుగా 2,90, 234మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్దిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే. వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్దిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింప చేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతినెలా ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఎంతో ఆలోచించి పేదల సేవలో అని పేరు పెట్టాం. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతృప్తినిస్తోంది. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఫించన్ల పంపిణీ >>2



2లో

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

# ర్యాలీలో ఘోరం



### నటుడు విజయ్ కరూర్ రోడ్‌షోలో తొక్కిసలాట

### 10మంది చిన్నారులు సహా 38 మంది మృతి

### మరణించిన వారిలో 17 మంది మహిళలు

### హీరో విజయ్‌పై కేసు నమోదుచేసినపోలీసులు

### మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించిన సిఎం స్టాలిన్

### గాయపడిన వారికి రూ.లక్ష చొప్పన సాయం

**కరూర్, సెప్టెంబరు 27:** తమిళనాడులో ప్రముఖ నటుడు, టివికె వ్యవస్థాపకుడు విజయ్ హోరెత్తిస్తున్న తన పర్యటనల్లో అపశృతి చోటుచేసుకుంది. శనివారం కరూర్ రోడ్‌షోలో కనీసం 38 మంది చనిపోగా వారిలో 10మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. సుమారు 30వేలమందికిపైగా వచ్చిన ఈ రోడ్‌షోకు విజయ్ ఆరుగంటలు ఆలశ్యంగా అక్కడికి చేరుకోవడంతో అభిమానులు, పార్టీకేడర్‌లో ఒక్కసారిగా హుషారుపెరిగింది. దీనికితోడు విజయ్ ప్రసంగానికి చప్పట్లు కొడుతూ కేరింతలు కొడుతున్న అభిమానులను కట్టడిచేయడం పోలీసులకు కూడా సాధ్యంకాలేదు. ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక స్పృహతప్పి చనిపోయిన వారు 34 మందికిపైగా ఉన్నారు. మరో 46మందికిపైగా తీవ్రగాయాల పాలయితే వారిని కరూర్‌లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో >>2

## ఒడిశాలో రూ.50వేలకోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఝార్సుగూడ(ఒడిశా), సెప్టెంబరు 27:** ఒడిశా పర్యటనలో ప్రధానిమోడీ రూ.50 వేలకోట్లకుపైగా అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఉన్నతవిద్య, హెల్త్‌కేర్ నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ పక్కా ఇళ్లపథకాలను ప్రారంభించారు. 11 వేలకోట్ల విలువైన మౌలికవసరుల విస్తరణ ప్రాజెక్టులు ఎనిమిది ఐఐటిలు ప్రారంభించారు. తిరుపతి, పాలక్కాడ్, భిలాయి, జమ్ము, ధార్వాడ్, జోధ్‌పూర్, పాట్నా, ఇండోర్‌లలో వీటిని ఏర్పాటుచేసారు. వచ్చే నాలుగేళ్లలో 12వేల సీట్లు అదనంగా ఈ ఐటిఐలలో పెరుగుతాయి. సంబల్‌పూర్ నగరంనుంచి సరళా వరకూ ఐదు కిలోమీటర్ల ఫ్లైఓవర్‌నిర్మాణానికి భూమిపూజచేసారు. 273కోట్లతో ఈ ఫ్లై ఓవర్ నిరానమణం అవుతుంది. అలాగే ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ ఉత్పత్తి(ఇఎస్‌డిఎం) పార్కును ఐఐటి భువనేశ్వర్‌తో కలిసి ఏర్పాటుచేసేందుకు ప్రాథమిక పనులు పూర్తిచేసారు. అలాగే బహుళ క్రమశిక్షణ విద్యాపరిశోధన అభివృద్ధి సాంకేతిక విద్యస్కీం 'మెరిట్'కింద 275రాష్ట్ర ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ సంస్థలనున ప్రారంభించారు. ఒడిశా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు రెండోదశ పనులు ప్రారంభించారు. 1979 కోట్లతో వరల్డ్ స్కిల్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు మోడీ తెలిపారు. సంబల్‌పూర్, బెర్హంపూర్‌లలో వీటిని ఏర్పాటుచేస్తున్నారు. ఐదు ఐటిఐలను ఉత్కర్ష్ ఐటిఐలుగా అప్‌గ్రేడ్‌చేసారు. 25 ఐటిఐలు ఎక్సెలెన్స్ కేంద్రాలుగా అభివృద్ధిచేస్తున్నారు.

## 'కల్తీనెయ్యి' కేసులో మళ్లీ సిట్ విచారణ

### రెండు మూడురోజుల్లో రంగంలోకి అధికారులు

**తిరుమల,సెప్టెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** సరిగ్గా ఏడాదిక్రిందట తిరుమల లడ్డూకు కల్తీనెయ్యి సరఫరాచేశారనే కేసులో విచారణ మొదలై ఆ తరువాత సిబిఐ సిట్ చేతికి వెళ్ళింది. ఇప్పుడు మళ్ళీ ఆ దేవుని బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో మళ్ళీ కల్తీనెయ్యి ఘటన కేసులో విచారణ కొనసాగింపుకు సిబిఐ సిట్ రంగంలోకి దిగనుంది. తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు కొందరిని అరెస్టులు చేసింది. వారంతా బెయిల్‌పై ఉండటంతో మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి మాజీ పిఏ చిన్నప్ప సుప్రీంకోర్టుకెళ్ళడంతో ఆయన పిటిషన్ తిరస్కరించడం, మళ్ళీ సిట్ విచారణకు ఆదేశించడం జరిగింది. దీంతో మళ్ళీ సిట్ బృందం చర్యలకు సిద్ధమవుతోంది. కల్తీనెయ్యి కేసులో సిట్ బృందంలోని ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు డిఎస్పీ స్థాయి అధికారులు ,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావుతో కలసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని కార్యాలయం కేంద్రంగా పూర్తిగా నివేదికలు సుప్రీంకి అందజేసింది.

## న్యాయ విద్య, పరిశోధనకు

# అంతర్జాతీయ విశ్వవిద్యాలయం



### కౌన్సిల్‌లో మంత్రి లోకేష్

### ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు, సవరణ బిల్లును మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి

### ఆయా బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలిలో న్యాయ విద్య, పరిశోధనకు భారత అంతర్జాతీయ విశ్వవిద్యాలయం బిల్లు(ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ద బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎట్ ద ఆంధ్రప్రదేశ్ బిల్2025), ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లుతో పాటు ఏపీ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు2025ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1986లో నేషనల్ లా స్కూల్‌ను బెంగళూరులో ఏర్పాటుచేయడం జరిగింది. ఇదొక మోడల్ లా యూనివర్సిటీ. దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇలాంటి సంస్థలను అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని 1993లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల కాన్ఫెరెన్స్ లో తీర్మానించారు. ఇందుకు బీసీఐ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌ను గోవాలో ఏర్పాటుచేశారు. ఈ బోర్డులో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నారు. రాష్ట్రానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో గవర్నర్ గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ యూనివర్సిటీని సాధించుకోవడం జరిగింది. అమరావతిలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. యూనివర్సిటీతో పాటు ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ అండ్ కన్సల్టేషన్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ లీగల్ ఎడ్యుకేషన్, జ్యుడీషియల్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఇందుకోసం ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం అమరావతిలో 55 ఎకరాలను కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను >>2

## స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం

### బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశీయంగా తయారు చేసుకున్న సాంకేతికతతో దేశంలోని మారుమూల ప్రాంతాలన్నీ అనుసంధానం కావటం ప్రగతికి సూచిక అని సీఎం స్పష్టం చేశారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచ అంతా నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని.. దీనిని మనదేశ యువత అందిపుచ్చుకోవాలని అప్పుడే సంపద సృష్టి జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. 4జీ లాంటి సేవల ద్వారానే ఇది సాధ్యమైందని సీఎం వివరించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్‌ఫోన్లు ప్రపంచ >>2

## సౌందరరెడ్డి అరెస్ట్‌పై

# దర్యాప్తు చేయండి

### సిబిఐకి హైకోర్టు ఆదేశం, విచారణ అక్టోబరు 13కు వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన కుంచాల సౌందరరెడ్డి(సవేంద్రరెడ్డి) అరెస్ట్ విషయంలో పోలీసులు చట్టవిరుద్ధ చర్యలు కప్పిపుచ్చుకునేందుకు ఆయన్ని గంజాయి కేసులోకి లాగినట్లు హైకోర్టు ప్రాథమికంగా అభిప్రాయపడింది. వారెంట్ లేకుండా అరెస్ట్ చేశారని,సుప్రీం కోర్టు వివిధ తీర్పుల్లో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించలేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఏపీహెచ్‌సీలా బులిటిన్ ఈ విషయాన్ని వెల్లడించింది. సీబీఐ ఏపీ విభాగాధిపతి(విశాఖ)ని సుమోటోగా వ్యాజ్యంలో ప్రతివాదిగా చేర్చింది. దర్యాప్తు చేసి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 13కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు,జస్టిస్ టీసీడీ శేఖర్‌ల ధర్మాసనం ఈ మేరకు కీలక ఉత్తర్వులిచ్చింది.ఈ నెల 22వ తేదీన తన భర్తను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ సౌందరరెడ్డి భార్య లక్ష్మీప్రసన్న 23న హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్‌ను దాకలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న జరిగిన విచారణలో ప్రత్తిపాడు ఎస్‌హెచ్‌వో హైకోర్టుకు హాజరై సౌందరరెడ్డిని గంజాయి రవాణా కేసులో తాము అరెస్ట్ చేశామన్నారు. అరెస్ట్ సమయంలో పోలీసు యూనిఫాం ఎందుకు ధరించలేదని ధర్మాసనం అడిగిన ప్రశ్నకు నిందితుడు అప్రమత్తమై తప్పించుకుపోయే ప్రమాదం ఉందని బదులిచ్చారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ 'సౌందరరెడ్డిని 22న రాత్రి 7.30 నుంచి 8.45 మధ్య అరెస్ట్ చేశామని మీరు చెబుతున్నారు. అదే రోజు తన భర్తను అపహరించారని సాయంత్రం 7 గంటలకు సౌందరరెడ్డి భార్య తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తరపు న్యాయవాది చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఠాణా సీసీ టీవీ ఫుటేజ్‌ను తమ ముందు ఉంచాలని తాడేపల్లిపోలీసులను ఆదేశించాం. మరోవైపు సెల్‌ఫోన్ లొకేషన్ వివరాలను సమర్పించాలని కోరామని పేర్కొంది.ఈ వ్యవహారంపై విచారణ జరిపిన ధర్మాసనం..కోర్టు ముందున్న ఆధారాలను పరిశీలిస్తే పోలీసుల చట్ట విరుద్ధ చర్యలను కప్పిపుచ్చుకోడానికి సౌందరరెడ్డిని ఎన్‌డీపీఎస్ (గంజాయి) కేసులోకి లాగారని ప్రాథమికంగా స్పష్టమవుతోంది. అరెస్ట్ సమయంలో పోలీసులు యూనిఫాంలో ఉండాలని డీకే బసు కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.ప్రస్తుత కేసు విషయంలో >>2





ఎల్ఐసి ఆఫ్ ఇండియా సమర్పిస్తోంది వడ్డీలో రాయితీతో కూడిన స్పెషల్ రివైవల్ క్యాంపెయిన్

18/08/2025 నుండి 17/10/2025 వరకు

త్వరపడండి! ఈ అవకాశం పోగొట్టుకోవద్దు.

మీ బీమా సురక్షతని తిరిగి తెచ్చుకునే మరియు దాని ప్రయోజనాన్ని నిరంతరంగా పొందుతూ ఉండేందుకు అవకాశం

| మొత్తం చెల్లించవలసిన ప్రీమియం | వడ్డీలో రాయితీ % | రాయితీలో గరిష్ట పరిమితి* |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 30% | ₹3000 |
| 1,00,001 నుండి 3,00,000 వరకు | 30% | ₹4000 |
| 3,00,001 కన్నా ఎక్కువ | 30% | ₹5000 |

*షరతులు, నిబంధనలు వర్తిస్తాయి
ప్రీమియం బకాయి పడిన తేదీ నుండి 5 సంవత్సరాలలోగా పాలసీ మళ్లీ రివైవ్ చేయవచ్చును.
దయచేసి, మీకు దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచి లేదా ఏజెంట్‌ని సంప్రదించండి, మాతోఅనుసంధానమై ఉండండి. మీ పాలసిలో మీ మొబైల్ నంబరు, ఈమెయిల్, ఎన్ఈఎఫ్‌టి మరియు పాన్ నంబరు అప్‌డేట్ చెయ్యండి.

డౌన్ లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి:licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | IRDAI Regn No.: 512

వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.

మమ్మల్ని ఇక్కడ అనుసరించండి LIC India Forever

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతోకూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి. ఐఆర్‌డిఏఐ, ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందున్న ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము. రిస్క్‌ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్‌ను జాగ్రత్తగా చదవండి.

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC / MI / 2025-26 / 15 / Tel

28-09pg2exHMNWJQE 2_28-09pg2exHMNWJQE.qxd 9/28/2025 12:25 AM Page 1



# తెలుగుజాతిని నం.1 చేస్తా

>> కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సచివాలయాల ఉద్యోగులు పోటీ పడి తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నారు. నెలకు రూ.2745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్దిదారుల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నాం. ఏడాదికి రూ.32,143 కోట్లు పెన్షన్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7295 కోట్లు పెన్షన్లు కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం ఏపీ ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి." అని సీఎం వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీంకు ఏడాదికి రూ.2963 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది స్త్రీ శక్తి పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది" అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశాం. ఈ పథకానికి రూ. 10,090.74 కోట్లను ఖర్చు పెట్టాం.ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేశాం. ఇప్పటికీ తల్లికి వందనం పథకం ఎరికైనా అందకుంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 2,79,720 మందికి రూ.363.64 కోట్లు అందచేస్తున్నాం. మొత్తంగా తల్లికి వందనం లబ్దిదారులు 66,57,508 మంది విద్యార్థులు ఉన్నారు. దీపం2.0 పథకం అమలు చేశాం. నా తల్లి వంటింట్లో పడే కష్టాలను చూసి... మరే మహిళా ఆ కష్టాలు పడకూడదని ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం పెట్టాం. ఇప్పుడు దీపం2.0 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు అందచేశాం.. దీని నిమిత్తం రూ.1718 కోట్లను ప్రభుత్వం భరిస్తోంది" అని చంద్రబాబు అన్నారు.

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను బలోపేతం చేశాం. డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున డబ్బులను పొదుపు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించేస్తున్నారు. డ్వాక్రా మహిళల్లో కేవలం 1 శాతం మాత్రమే ఎన్పీఏలుగా ఉన్నారంటే మహిళా శక్తి ఏంటో అర్థం చేసుకోండి. చాలా పరిశ్రమలు, చాలా మంది అప్పులు తీసుకుని ఎన్పీఏలుగా మారుతున్నారు. కానీ డ్వాక్రా సంఘాలు మాత్రం తీసుకున్న అప్పులను నిఖార్సుగా తిరిగి చెల్లిస్తున్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే 1000 మంది మహిళలను గుర్తించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి" అని సీఎం సూచించారు, ఇప్పటి వరకు 14 సార్లు తిరుమల వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించాను. ఎవ్వరికీ దక్కని అదృష్టం నాకు దక్కింది. పెద్ద ఎత్తున క్లైమోర్ మైన్లు పెట్టి నన్ను హతమార్చాలని చూశారు. వేంకటేశ్వర స్వామి ప్రాణభిక్ష పెట్టాడు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నాం. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశాం. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నాం. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తాం" అని సీఎం స్పష్టం చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇప్పటి వరకు 3 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. వచ్చే ఏడాది జూన్ నాటికి 6.15 లక్షల ఇళ్లను అందుబాటులోకి తెస్తాం. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇవే కాకుండా.. మేనిఫెస్టో హామీలను చాలా వరకు అమలు చేశాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

"గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలకు పాల్పడ్డారు. రామతీర్థంలో రాముని తలను తీసేశారు. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు. దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా వేరే విగ్రహాలు పెట్టుకోండని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నాం. ఉచిత ఇసుక పాలసీలో ఇప్పటికీ కొన్ని అంశాలు నా దృష్టికి వస్తున్నాయి. ఉచిత ఇసుకలు అక్రమాలు చోటు చేసుకోకుండా స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలే చూసుకోవాలి. గత ప్రభుత్వం ఇసుకలో పెద్ద స్కాం జరిగింది. దేశంలో బెస్ట్ ఎక్సైజ్ పాలసీని తెచ్చాం. వ్యవసాయానికి ఉచితంగా తొమ్మిది గంటలవిద్యుత్ అందిస్తున్నాం. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఇంకా పెండింగులో ఉన్న ఉద్యోగుల సమస్యలను త్వరలో తీరుస్తాం. చెప్పిన మాటకు కట్టుబడి అన్నీ చేస్తున్నాం. పీ4లో భాగంగా స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం.మొత్తంగా 99,822మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి పీ4 వేదిక. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా అందరూ పని చేయాలని సీఎం కోరారు.



శనివారం విజయవాడ ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

## అమరావతికి బ్రాండ్ సిఎం చంద్రబాబు: బాలకృష్ణ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నటుడు, తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఏపీ దేశ పటంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని నొక్కిచెప్పారు. ఏపీలో ఆర్థిక సమస్యలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు.ఒక ఈవెంట్ నిర్వహణ సంస్థ నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్2025లో భాగంగా శనివారం గొల్లపూడిలో ఎగ్జిబిషన్ను బాలకృష్ణ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగాని విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆశీస్సులు, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 46 రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. 11రోజుల పాటు కనక దుర్గమ్మను వివిధ రూపాల్లో అలంకరిస్తారని వివరించారు. కళకు చావు లేదని.. కళలను నేటి తరానికి చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. కూచిపూడి, తోలు బొమ్మలు కృష్ణా జిల్లాలో ప్రాచుర్యం పొందాయని వ్యాఖ్యానించారు. సినిమాలకు రాజధాని విజయవాడ అని నొక్కిచెప్పారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతోమంది తోడ్పడ్డారని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. అమరావతిలో నిర్మించే హాస్పిటల్ను త్వరలోనే పూర్తి చేస్తామని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఇక గతఅయిదు రోజులుగా విజయవాడ ఉత్సవ్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రైడింగ్స్,ఈవెంట్లు జరుగుతున్నాయి.పలువురు ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

## అంతర్జాతీయ విశ్వవిద్యాలయం

>> పాటిస్తాం. ఏపీ విద్యార్థులకు 25శాతం సీట్లు రిజర్వ్ చేశాం. మరోవైపు కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటుచేస్తామని గతంలో హామీ ఇచ్చాం. ఆ ప్రక్రియ కూడా ప్రారంభించాం, పూర్తిచేస్తాం. అక్కడ కూడా ఆర్బిట్రేషన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లును మంత్రి లోకేష్ మండలిలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో ప్రైవేటు యూనివర్సిటీల కోసం 11.02.2016లో ప్రత్యేక చట్టం చేశారు. అందులో ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ కేటగిరీలు చేశారు. ఈ చట్టం కింద 14 ప్రైవేటు యూనివర్సిటీలు రాష్ట్రానికి వచ్చాయి.

ఈ యాక్ట్కు 2023లో సవరణ చేశారు. ఆ సవరణలో టాప్ 100 గ్లోబల్ యూనివర్సిటీలతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలని నిబంధన పెట్టారు. యూజీసీ 2022 రెగ్యులేషన్ లో జాయింట్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఎలిజిబిలిటీ క్రైటీరియా ఇచ్చారు. న్యాక్ 3.0 కంటే ఎక్కువ ఉండాలి, లేకపోతే కనీసం మూడు గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ లు ఉండాలి, ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో టాప్100లో ఉండాలి అంటూ అనేక నిబంధనలు పెట్టారు. దీనివల్ల గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలు న్యాక్ కు అర్హత సాధించాలంటే కనీసం నాలుగేళ్ల నుంచి ఆరేళ్లు పడుతుంది. మనం చేసిన చట్టం ఏకంగా యూజీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. దీనివల్ల విదేశీ యూనివర్సిటీలు దేశానికి రావాలన్నా,రాష్ట్రంలో యూనివర్సిటీలు ప్రారంభించాలన్నా ఇబ్బందిగాఉంది. దీంతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని తొలగించి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు.సవరణ బిల్లు2025ను కూడా మంత్రి శాసనమండలిలో ప్రవేశపెట్టారు. కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభా సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుతెలిపారు. ఎనిమిది రోజులపాటు జరిగాయి అసెంబ్లీ సమావేశాలు. 23 బిల్లులు సభలో ప్రవేశపెట్టామని అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని పేర్కొన్నారు. మూడు బిల్లులు ఉపసంహరణ చేశామని వెల్లడించారు. అసెంబ్లీలో ఆరు అంశాలపై లఘుచర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శాసనసభ నిరవదిక వాయిదా వేశామని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఏపీ శాసనమండలి ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కుష్టు వ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.



వరద ప్రభావానికి గురైన రైలుమార్గం పటిష్ఠపరుస్తున్న అధికారులు

## సీమ రైల్వేడివిజన్లో రైలు పట్టాలను తాకిన వరద

### అప్రమత్తమైన రైల్వే యంత్రాంగం, పరిమిత వేగంతో తిరుగుతున్న రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 27, ప్రభాత వార్త:** కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలు,వరద ప్రభావం రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ కు తాకింది. సమాచారం అందుకున్న డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగంతో పరిస్థితిని సమీక్షి ంచి ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. స్పిక్ ప్రత్యేక రైలులో సంఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. ప్రస్తుతం దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో వరద నీరు రైలు మార్గాన్ని తాకిన విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు అప్రమత్తమై రైలు మార్గం పటిష్టత పనులను చేపట్టారు. కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు వరదనీరు శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ లోని చెన్నైముంబై ప్రధాన రైలుమార్గంలో గుంతకల్లు వాడి సెక్షన్,నాల్వార్ సోంపూర్ హొళ్లీథానగుండీ స్టేషన్ ల మధ్య వరదనీరు భారీగాచేరి రైలుమార్గానికి చెందిన ఓవైపును కోసి వేయడం సమాచారం తెలుసుకున్న డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సీనియర్ డి ఇ ఎన్ కోఆర్డినేషన్ జి బి ఎస్ శ్రీనివాస్ ల అధ్వర్యంలో రైల్వేమార్గం పర్యవేక్షక విభాగం, రైల్వే వంతెనల విభాగం అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రైలుమార్గం పటిష్టత పనులను చేపట్టారు. రైల్వేకి సంబంధించిన ప్రత్యేక యాంత్రాలతోపాటు,జెసిబి, హిటాచి, వంటి భారీ యంత్రాల సహాయంతో,కంకర, మట్టిపనులతో రైలుమార్గాన్ని పటిష్టత, సామర్థ్యపనులను చేపట్టారు. వరద నీరు ప్రవాహానికి రైలు మార్గం దెబ్బతినకుండా ప్రత్యేక ప్యాట్రో లింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎలాంటి పరిస్థితులనైన ఎదుర్కోనేందుకు ముందస్తుగా ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులను, ఇసుక బస్తాలను, స్లీపర్లను, రైలు కమ్మీలను సిద్ధంగా ఉంచాలని డి ఆర్ ఎం,అదనపు డి ఆర్ ఎంలు ఆదేశించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం, రైళ్లరాకపోకలకు అంతరాయం ఉత్పన్నంకాకుండా సంబంధిత అధికారులు సదరు ఘటన ప్రాంతాలలో పరిమిత వేగంతో రైళ్ళు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం



బీఎస్ఎన్ఎల్ రజతోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

>> దేశాలు వాడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని వివరించారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని.. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రకరకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి మారాలని సీఎం పిలుపునిచ్చారు. పేటెంట్స్ కూడా గరిష్టంగా నమోదు కావాలని అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.అలాగే బీఎస్ఎన్ఎల్ నుంచి మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావాలని.. వినియోగదారులకు మరింత మెరుగ్గా ఆ సంస్థ సేవలు అందించాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. ఒడిశాలోని జార్సుగూడ నుంచి ప్రధాని మోదీ బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్ వర్క్ ను ప్రారంభించిన సందర్భంగా విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సీడాట్ సీఈవో ఉపాధ్యాయ్, బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్ పాల్గొన్నారు.

## మండలిలో అధికార,ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం

### తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వఉద్యోగం కోసం బిల్లు

### అభ్యంతరం వ్యక్తం చేసిన వైఎస్సార్సీ, బిల్లును రిజర్వ్లో పెట్టిన ఛైర్మన్

**సచివాలయం,సెప్టెంబరు27,ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టిడిపి కార్యకర్త తోట చంద్రయ్య హత్యకు గురైన సమయంలో తాము అధికారంలోనికి వస్తే ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చంద్రయ్య కుటుంబానికి టిడిపి అధినేత హామీ ఇచ్చారు.ఈ మేర అధికారంలోనికి రావడంతో ఉద్యోగం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఇందులో భాగంగా చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చేందుకు చట్టసవరణ చేసే బిల్లుపై శనివారం శాసనమండలిల ప్రవేశపెట్టారు.మండలిలో శనివారం రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ప్రతిపాదనపై మండలిలో చర్చ జరిగింది.దీన్ని పల్నాడులో రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదన వైసీపీ తిరస్కరించింది.చంద్రయ్య కుమార్డు తోట వీరాంజనేయులును జూనియర్ అసిస్టెంట్గా నియమించేందుకు చట్ట సవరణ కు అంగీకరించలేదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ శాశ్వత ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనలపై చట్టసవరణ పై తీవ్ర అభ్యంతరం తెలిపింది.చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే అంశంపై అధికార,ప్రతిపక్షాల వాద ప్రతివాదనలు జరిగాయి.రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన కుటుంబానికి శాశ్వత ఉద్యోగం ఇవ్వడం సరికాదని బొత్స పేర్కొన్నారు.

ఇలాంటి చర్యలవల్ల రాజకీయ గొడవలు తగ్గడం కాదని ప్రోత్సహించి నట్లవుతుందని తెలిపారు. భావితరాలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో తెలుసుకొని చట్ట సవరణ చేయాలని సూచించారు. రాజకీయ హత్య అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ఫ్యాక్షన్ను అంతమొందించడంలో భాగంగా బాధితులకు న్యాయం చేసేందుకే చట్ట సవరణ చేస్తున్నట్లు తెలిపారు.విపక్షనేత బొత్స మాట్లాడుతూ ఇలా ఉద్యోగాలిస్తే ఫ్యాక్షన్ అంతమొందించడం కాదు..ఫ్యాక్షన్ను ప్రోత్సహించినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఛైర్మన్ కొయ్యే మోషేన్రాజు మాట్లాడుతూ బిల్లును సమావేశం చివర్లో తీసుకుంటామని తెలిపారు.చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం కోసం చట్ట సవరణ చేసి ప్రతిపాదనను వైసీపీ తిరస్కరించింది.దీంతో చట్ట సవరణ చేయకుండానే శాసనమండలిని ఛైర్మన్ మోషేన్ రాజు నిరవధిక వాయిదా వేశారు.

## ర్యాలీలో ఘోరం

>>16 మంది మహిళలు కూడా ఉన్నట్లు తమిళనాడు ఆరోగ్యమంత్రి మా సుబ్రహ్మణియన్ చెప్పారు. వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులు ఇతర ఆసుపత్రులనుంచి కరూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పరిస్థితిపై వెంటనే స్పందించారు. ఆరోగ్యమంత్రిని వెంటనే కరూర్ వెళ్లాలని ఆదేశించారు. బాధితుల తరలింపులో సహాయకార్యక్రమాల్లో స్థానిక ప్రజలు ఆరోగ్యసిబ్బందికి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. బాధితులకు అన్నివిధాలా సాయం అందిస్తామని ప్రకటించారు. సుబ్రహ్మణియన్తోపాటు వి సెంథిల్బాలాజీని కూడా కరూర్కువెళ్లాలని ఆదేశించారు. కరూర్ కలెక్టర్ను ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల విద్యమంత్రి అన్బిల్ మహేష్ పోయ్యమోజికూడా కరూర్కువెళ్లమని స్టాలిన్ ఆదేశించడంతో వెంటనే ఆయన కూడా అక్కడకు చేరుకున్నారు. వెంటనే అక్కడ తక్షణ చర్యలు తీసుకుని పరిస్థితిని అదుపులోకి తేవాలని సీఎం అదనపు డిజిపికి సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిలు ఈ ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసిందని సంతాప సందేశాలు ఇచ్చారు. చికిత్సపొందుతున్న బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. వాస్తవానికి టివికె విజయ్ కరూర్కు మధ్యాహ్నమే రావాల్సి ఉంది. అయితే సుమారు ఆరుగంటలు ఆలశ్యంగా రాత్రి ఏడు గంటలకు వచ్చారు. విజయ్ చేరుకునేసరికే రోడ్షో కావడంతో 30 వేలమందికిపైగా వచ్చారు. తొక్కిసలాటజరిగి ఈ ఘోరం సంభవించింది. ఈసంఘటన జరిగిన వెంటనే విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసారు. ఈసంఘటనకు సంబంధించి విజయ్ బాధ్యులని తేల్చి కరూర్ పోలీసులు కేసునమోదుచేసారు. అలాగే కరూర్ ర్యాలీకి అనుమతి తీసుకున్న టివికె నేతలను కూడా అరెస్టులుచేసారు. పోలీసులు చేసిన పదేపదే హెచ్చరికలను కూడా నిర్వాహకులు పెడచెవి నపెట్టారని పోలీసులు చెవుతున్నారు. బాధితులు, మృతులను తరలించేందుకు రెండు అంబులెన్సులు అక్కడికి వచ్చాయి. మరిన్ని వాహనాలు సంఘటన ప్రాంతానికి చేరుకోవడమే అత్యంత కష్టం అయింది. అభిమానులు ఆసాంతం విజయ్ ఉన్న వాహనాన్ని చేరుకోడానికి పెద్ద ఎత్తున తోపులాటకు దిగడంతోనే ఈఘోర విపత్తు సంభవించిందని ప్రాథమిక అంచనా. మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

### ప్రధానిమోడీ సంతాపం

తమిళనాడులోని కరూర్లో సంభవించిన తొక్కిసలాట మృతులసంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర విచారం వ్యక్తంచేసారు. జరిగినసంఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని ఆయన తమిళనాడు ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు.

### మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలపరిహారం

కాగా ఈ తొక్కిసలాటలో మృతుల్లో ఒక్కొక్కరి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని సీఎం స్టాలిన్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందిస్తామని, క్షతగాత్రులకు కార్పొరేట్స్థాయి వైద్యచికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు.

## ప్రధాని మోడీ వచ్చే 16న కర్నూలు రాక



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడి అక్టోబర్ 16వ తేదీన ఎపిలో పర్యటించనున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధానమంత్రి పర్యటిం చనున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారు. కర్నూలులో మోడితో కలిసి కూటమి నేతల రోడ్షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోడి, సిఎం చంద్ర బాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోడి పర్యటన వివరాలను మంత్రి లోకేష్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద వెల్లడించారు.

## దర్యాప్తు చేయండి

>> ప్రత్తిపాడు ఎస్హెచ్వో ప్రకారం సౌందరరెడ్డిని అరెస్ట్ చేసేటప్పుడు పోలీసులు యూనిఫాంలో లేదు.అరెస్ట్ విషయంలో ఈ కోర్టు సహజంగా లోతుల్లోకి వెళ్ళదు. తన భర్తను అపహరించారని సౌందరరెడ్డి భార్య తాడేపల్లి పోలీసులకు 22న సాయంత్రం 7 గంటలకు ఫిర్యాదు చేశారు. మరోవైపు అదే రోజు సాయంత్రం 7.45-8.30 మధ్య సౌందరరెడ్డిని వేరే ఠాణా పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు రిమాండ్ రిపోర్టు ప్రకారం ఈ నెల 22న రాత్రి 8.30కి అరెస్ట్ చేశామని, మధ్యవర్తుల నివేదికను సాయంత్రం 7.30-8.45కి మధ్య సిద్ధం చేశామని పేర్కొన్నారు. మీడియేటర్ల రిపోర్టు 7.30నుంచి తయారు చేస్తుంటే 8.30 గంటలకు అరెస్ట్ చేయడం ఏంటి? ఈ విషయంలో స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో నిర్బంధానికి గురైన వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కల్గకుండా మేం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత కేసుల అరెస్ట్ చేసిన పోలీసు అధికారుల సదుద్దేశ్యంపై సందేహం ఇఉన్నందున జోక్యం చేసుకుంటు న్నాం. ఈ కేసులోని అంశాలు,దర్యాప్తు చేయాల్సిన వ్యక్తుల్లో రాష్ట్రపోలీసు అధికారులు ఉన్నందున, కేసులో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యాజ్యంలో సీబీఐని ప్రతివాదిగా చేర్చుతున్నాం.

విచారణ జరిపి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తున్నాం. సీబీఐ ప్రాథమిక నివేదిక ఇచ్చేంత వరకు సౌందరరెడ్డిని గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ముందు హాజరుపర్చే ప్రక్రియను వాయిదా వేస్తున్నాం. సౌందరరెడ్డి సెల్ఫోన్ టవర్ లొకేషన్ డేటా తాడేపల్లి ఠాణా సీసీటీవీ ఫుటేజ్,రిమాండ్ రిపోర్టు,ఫిర్యాదును సీల్డ్ కవర్లో సీబీఐకి అప్పగించాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్ను ఆదేశిస్తున్నాం'అని పేర్కొంది.

## వారం - వర్జ్యం

28-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.2.25
జ్యేష్ఠ రా.3.54
వర్జ్యం : సా.5.21-7.07
దు.సా.4.20-5.08
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం :** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థాన చలనం.

**సింహం:**దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకొంటారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురైనా అభివృద్ధికూడా అంతర్లీనంగా ఉంటుంది.

**వృశ్చికం:** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** పారిశ్రామిక, రాజకీయ రంగాలలోని వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**కుంభం:**గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్త అవసరం.

**మీనం :** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

### అభిమానులకు డిసిఎం పవన్ సూచన

**విజయవాడ, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సిఎం, సినీ నటుడు పవన్ కళ్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు శ్రేణులకు ఈ మేరకు దిశా నిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.

హైదరాబాద్ సహా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీట మునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు.

ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.

తిరుపతి ఐఐటిని

# ప్రపంచస్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దుదాం!

### రూ.2313కోట్లతో రెండవ పేజ్ భవనాలు

### వర్చువల్ విధానం ద్వారా ప్రధాని శంకుస్థాపన



రెండవ దశ పనులకు భూమి పూజ, జ్యోతి ప్రజ్వాలన చేస్తున్న కలెక్టర్, ఎంపి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న ఐఐటిని ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దాలని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. శనివారం న్యూఢిల్లి నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రదాని రూ.2313కోట్ల రెండవ దశ భవనాలకు ఆయన శంకుస్థాపన చేసారు. పది సంవత్సరాల క్రితం తిరుపతి జిల్లాలో ఐఐటిని మంజూరు చేసారు. రెండవ దశ భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించిన తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ హాజరయ్యారు. వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించి డైరెక్టర్ ప్రొపెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తిరుపతి ఐఐటి అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిందని వివరించారు. రెండవదశ పనులకు రూ.2,313కోట్లు మంజూరు చేయగా ఇందులో భవన నిర్మాణాల కోసం రూ.1,243 కోట్లు కేటాయించామన్నారు. రూ.517కోట్లు పరికరాలు, ఫర్నిచర్ కోసం టెండర్లు పిలిచామన్నారు. ఈ సందర్భంగా ప్లానింగ్ మరియు ఇన్‌ఫ్రాక్చర్ డైరెక్టర్ డీన్ ప్రొఫేసర్ ఎ.మురళీకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాబోయే నిర్మాణానికి సంబంధించి వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్‌మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ ఇదో అందమైన లోకంగా మారగలదన్నారు. భారత దేశంలోని ఐఐటిలో తిరుపతి మొదటి స్థానంలో నిలవటానికి కృషి చేస్తామన్నారు. తిరుపతి జిల్లాకు తిరుపతి పార్టమెంటు నియోజకవర్గంలో ఇదో ఎపెద్ద విద్యాసంస్థయే కాకుండా పేరు ప్రతిష్టలకు నిలయంగా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు. అటు వంటి క్యాంపస్‌ను తీర్చి దిద్దటంలో డైరెక్టర్ సత్యనారాయణ చొరవను అభినందించారు. సెమి కండక్టర్లు, శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధనా కార్యాకపాలను తీర్చి దిద్దటంలో ఐఐటి చొరవను ఎంపి ప్రశంసించారు. ప్రాంతీయ పర్యవరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించటానికి సవాళ్ళను ఎదుర్కొవాల్సి ఉందని ఎంపి అభిప్రాయపడ్డారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. వర్చువల్ విధానంలో తిరుపతిఐఐటిలో ంరెండవ దశ నిర్మాణ పనులకు వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేసిన సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఓ వైపు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఐఐటి ఓ వరం అన్నారు. పేస్ టూ పనులతో తిరుపతి ఐఐటి రూపు రేఖలు మారిపోతాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు పరిశోధనలతో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చిదిద్దటంలో డైరెక్టర్ సత్యన-ారాయణ చొరవ కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ అభివృద్ధి సమాజానికి ఎపెద్ద ముందడుగు అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్ బి.ఎస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కళాకారులతో నృత్యం చేసిన టిటిడి ఇఓ సింఘాల్



**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కొండపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో అధికార దర్పం చూపకుండా స్వామిసేవకుడిగా ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ భక్తులతో, కళాకారులతో మమేకమై తానూ స్వామిసేవకుడినేనని వాయిద్యనృత్య సేవ చేశారు.

## నేడు ఏడుకొండలస్వామి గరుడసేవ - శనివారమే నిండిన కొండ

### - రెండు లక్షల మంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం

**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరీశుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైనది గరుడవాహనసేవ. ఐదవరోజు రాత్రికి (నేడు)జరిగే అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత వున్న గరుడవాహనసేవకు టిటిడి అదనపు ఏర్పాట్లు చేసింది. నేటి సాయంత్రం 6.30 గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవు తుంది. ఈ వాహనసేవ విశిష్టతను దృష్టిలో వుంచుకుని రెండులక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. దసరా సెలవులు కూడా రావడంతో శనివారం ఉద యానికి తిరుమలభక్తజనసంద్రంగా మారి పోయింది. పెరటాసి మాసం రెండవశనివారం కావడం, ఆదివారం గరుడసేవకోసం తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారు. నేటి రాత్రి ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అద నంగా ఈశాన్యంవైపు 8 వేలమంది భక్తులు కూర్చు నేలా గ్యాలరీ అందు బాటు లోకి వచ్చిందని, దక్షిణ వైపు రెండు వేల మంది భక్తు లుకు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గరుడ సేవలో మొత్తం 2.30లక్షల మంది గ్యాలరీ ల్లో కూర్చుని స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. నాలుగు మాఢ వీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందు బాటులో వున్నాయి. తిరుమలలో మొత్తం 38ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశారు. ఉదయం 11గంటల నుండే భక్తులను అనుమతించి, 14 రకాల అన్నప్రసా దాలు, ఆహారపదార్థాలు నిరంతరాయంగా శ్రీవారిసేవకులతో అందించేలా అన్నీ సిద్ధ మయ్యాయి. నిరంతరాయంగా భక్తులకు సాం బార న్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు తదితర అన్నప్రసాదాలు,



తాగునీరు, నాలుగులక్షల మజ్జిగ ప్యాకెట్లు, కాఫీ, పాలు అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు, పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది సమన్వయంతో సేవలందించేలా సూచనలు చేశారు. 8లక్షలు లడ్డూలునిల్వచేసి భక్తులకు నేడు విక్రయించనున్నారు. తిరుమలలో నాలుగు వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలని ఈఓ సింఘాల్, ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.

## ఆలయ సిబ్బందికి వేమిరెడ్డి బ్రహ్మోత్సవ బహుమానం



**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల ఆలయంలోని పోటు సిబ్బంది, వాహనం మోతదారులు, మేళంసిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు బోర్డు సభ్యురాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి వస్త్రబహుకరించారు. వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఈ వస్త్రాలను పంపిణీ చేశారు. గత 8సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో స్వామివారిఆశీస్సులతో విజయ వంతంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం ఉన్నారు.

# పెరిగిన పెరటాసి రద్దీ

### - స్వామివారి దర్శనానికి 30 గంటలు

**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసిమాసం రెండవశనివారం, దసరాసెలవులతో బాటు బ్రహ్మోత్సవాల్లో నేటి సాయంత్రం గరుడసేవజరగనుండటంతో 36 గంటలు ముందుగానే తిరుమలకు భారీగా భక్తులు చేరుకుంటున్నారు. దేవదేవుని దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్య భక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 30గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం



వస్తోంది. గరుడసేవ దృష్ట్యా సర్వదర్శనం తప్ప మిగిలిన అన్ని దర్శనాలను రద్దుచేశారు. తిరుమలకు చేరుకున్న భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడనేది భక్తులు ఆవేదన. శనివారం ఉదయం నుండే వైకుంఠం కాంప్లెక్స్‌లలోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. సాధారణంగా తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన కూడా ఎక్కువగా వస్తున్నారు. శనివారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. వైకుంఠం-2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు వెలుపల బారులుతీరారు.

## అమృత్ 2.0 పనులు 2027 నాటికి పూర్తి

### - మంత్రి నారాయణ

**విజయవాడ, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమృత్ 2.0లో భాగంగా తణుకు, నిడదవోలు, పాలకొల్లు, నర్సాపురం, భీమవరం, ఆకివీడు ప్రాంతాలకు రూ.420 కోట్లతో త్రాగునీరు అందించే పనులను 2027 నాటికి పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శాసనసభలో శుక్రవారం ప్రశ్నోత్తరాల్లో మంత్రి మాట్లాడారు. తణుకులో రూ.118.11 కోట్లతో చేపడుతున్న పనుల్లో 65 కి.మీ డిస్ట్రిబ్యూటరీ పైపులైన్లు, 4,900 ఇళ్ళకు తాగునీటి కనెక్షన్లు ఇస్తామన్నారు. ప్రీబిడ్‌కు సంబంధించి గుత్తేదారులు అడిగిన అంశాలను కేబినెట్‌లో పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరులో తనికెళ్ళపాడు నుంచి గోరంట్ల వరకు రూ.33.53 కోట్లతో అమృత్-1లో మంజూరైన పనులు 90 శాతం పూర్తయ్యాక గుత్తేదారు ఆపేశారని తెలిపారు.

## సవీంద్ర కేసు సిబిఐకి అప్పగించటాన్ని స్వాగతిస్తున్నా : జగన్

**విజయవాడ, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** సవీంద్ర కేసును సీబీఐకి అప్పగించటంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన సుమోటో ఆదేశాలను తాను స్వాగతిస్తున్నానంటూ శనివారం ట్వీట్ చేశారు. సత్యమేవ జయతే హ్యాష్ ట్యాగ్‌తో ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. హైకోర్టు నిర్ణయం రాష్ట్రంలో నెలకొన్న ఆందోళనకరమైన పరిస్థితికి నిదర్శనమన్న వైఎస్ జగన్.. చంద్రబాబు ప్రభుత్వంలో పోలీసులు హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవటం లేదన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని ఆరోపించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 111ని దుర్వినియోగం చేయటం నిత్యకఅత్యంగా మారిందన్నారు. సరైన విచారణ, ప్రజల హక్కుల పరిరక్షణ అవసరాన్ని కోర్టు ఆదేశాలు తేటతెల్లం చేశాయని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగానే పరీక్షలు

### - ప్రతి ఒక్కరికి కేన్సర్ పరీక్షలు నిర్వహణ : ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఆరోగ్య చిత్తూరు జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాయని ఈ మేరకు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు ప్రతి ఒక్క మహిళ హాజరై ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని అందుకు అనుగుణంగా చికిత్స పొంది ఆరోగ్య సమాజం ఆవిష్కరణకు నడుం బిగించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు మురకంబట్టు జివిజి కళ్యాణ మండపంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శనివారం స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరంను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రారంభించారు. అలాగే అక్కడే నిర్వహించిన గర్భవతుల శ్రీమంతం కార్యక్రమంలో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మహిళ వెన్నుముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా వుంటేనే తన కుటుంబం ఆరోగ్యంగా వుంటుందని, మహిళ ఆరోగ్యంగా వుంటే తన కుటుంబం బాగుం టుం దన్నారు. ప్రతి మహిళకు తన ఆరోగ్యం పట్ల అవగాహన వుండాలన్నారు. ప్రధాని నరేంద్రమోడి స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంకు శ్రీకారం చుట్టి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు. వైద్య శిబిరాలకు ఆరోగ్యం సరిగా లేనపుడే వచ్చి పరీక్షలు చేసుకుంటారని, అలా కాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించినపుడు ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు, పూర్వీకులు జొన్న, రాగి సంగటి తింటూ ఆరోగ్యంగా వుండేవారని, ప్రస్తుతం మన ఆహార అలవాట్లు



స్వస్థ నారీ స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

మారాయని, అలాగే కష్టపడటం తగ్గడంతో రోగాలు పెరిగిపోతున్నాయన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాల్లో ప్రత్యేక స్పెషలిస్టు డాక్టర్లతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తారన్నారు.

# తిరుమల సమాచారం

## కల్పవృక్షంపై వైకుంఠవాసుడు



**తిరుమల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదించే కల్పవృక్షాన్ని వాహనంగా చేసుకుని కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శనివారం ఉదయం ఊరేగాడు. రాజమన్నార్ అలంకారంలో మలయప్పస్వామి శ్రీదేవి భూదేవులతో కలసి ఉదయం కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించారు. వాహన మండపం వద్ద జీయరుస్వాముల వేదమంత్రోచ్చరణల నడుమ, అర్చకులు కర్పూరహారతులిచ్చిన అనంతరం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరాడు. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా... తిరుమలవాసా గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కలుగుతుంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## సర్వభూపాలునిపై శ్రీహరి



**తిరుమల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండలవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారంరాత్రి శ్రీ కృష్ణ పరమాత్మునిగా ఉభయదేవేరులతో కలసి సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. చేతిలో వెన్నముద్దలతో నవనీతకృష్ణుడి అలంకారంలో మలయప్ప సాయంత్రం సర్వభూపాల వాహనంలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. రాజులకురాజు సర్వభూపాలుడు, ఆయనే అన్నింటా ఉత్తమోత్తముడు. భక్తులు గోవిందనామస్మరణలతో ఆలయమాఢవీధులు పులకించాయి. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం పాల్గొన్నారు.

## గరుడసేవకు చెన్నై గొడుగులు

### - ఏడుకొండలస్వామికి తొమ్మిది గొడుగులు అందజేత



**తిరుమల, సెప్టెంబర్ 27 ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేటి(ఆదివారం)రాత్రికి జరిగే గరుడవాహనసేవకు అలంకరించేందుకు గొడుగులు చేరాయి. శనివారం ఉదయం తొమ్మిది గొడుగులను చెన్నైకి చెందిన హిందూ ధర్మార్థ సమితి నిర్వాహకులు టిటిడి ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏటా సాంప్రదాయాన్ని పాటిస్తూ తమిళనాడు చెన్నై నుండి గరుడసేవకు గొడుగులు అందించడం జరుగుతుంది. చెన్నై హిందూ ధర్మార్థసమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్‌జీ, సమితి వ్యవస్థాపకుడు వేదాంతం, భక్తబృందంతో కలసి కాలినడకన శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠం వద్దకు చేరుకున్న చెన్నై గొడుగులకు టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ, పూజలుచేసి స్వీకరించారు. బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఈ గొడుగులను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు అందజేశారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రి జరిగే గరుడసేవలో ఈ గొడుగులు అలంకరిస్తారు. కాగా చెన్నై గొడుగులను శుక్రవారం సాయంత్రం తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయానికి 2గొడుగులు సమర్పించారు. గత 18 సంవత్సరాలుగా వెంకన్నపై భక్తివిశ్వాసాలతో ఈ గొడుగులు సమర్పిస్తున్నామని గోపాల్‌జీ తెలిపారు.

## తిరుమలేశుని చెంతకు గోదాదేవి మాలలు



**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు విల్లిపుత్తూరు గోదాదేవి ఆలయం నుండి తీసుకువచ్చిన పవిత్రమైన పూలమాలలను తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయ అధికారులు అందజేశారు. శ్రీవారికి గోదాదేవి (ఆండాళ్)ప్రియభక్తురాలు. తమిళనాడు విల్లిపుత్తూరు ఆలయంలోని గోదాదేవి స్వయంగా ధరించిన పూలమాలలను వేంకటేశ్వరస్వామి గరుడసేవలో అలంకరించడం ఆనవాయితీ. మంగళవాయిద్యాల నడుమ ఆద్యంతం భక్తిశ్రద్ధలతో విల్లిపుత్తూరు ఆలయం నుండి వచ్చిన పూలమాలలు, చిలుకలను బుట్టలో పెట్టుకుని శనివారం మధ్యాహ్నం తిరుమలకు చేరారు. తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ సెల్లదొరై, విల్లిపుత్తూరు ఆలయ ఛైర్మన్ రవిచంద్రన్, ఆలయ ఈఓ ముత్తురాజ, ఆలయ స్థానాచార్యులు రమేష్‌స్వామి, సుదర్శన్ తిరుమలలో ఊరేగంపుగా బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేర్చారు. ఇక్కడ పూలమాలలకు పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి ఊరేగింపుగా మాఢవీధుల మీదుగా ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రికి జరిగే గరుడవాహనసేవలో విల్లిపుత్తూరు గోదాదేవి పూలమాలలు అలంకరిస్తారు. పెరటాసి మాసంలో గోదాదేవి ధరించిన పూలమాలలను గరుడసేవలో వినియోగించడం సంప్రదాయం.

## ఉత్సవమూర్తులకు కుంకుమపువ్వు మాలలు, కిరీటాలు

## వేదమంత్రాలతో 'స్నపనతిరుమంజనం'



**తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శనివారం మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా తొలిస్నపన తిరుమంజనం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి విశేష పవిత్ర జలాలతో నీరు, చందనం, కొబ్బరి జలం, పాలు, పెరుగు, తేనె, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూప దీపకర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. బాదం, పిస్తా, యాలకుల మాలలు అలంకరించారు. పెద్దజీయ్యంగార్లు, చిన్నజీయ్యంగార్లు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాంతారాం, నరేశ్, జానకిదేవి, అర్చకులు పాల్గొన్నారు.

ఆక్వా ఎగు మతుల్లో దేశంలోనే 70శాతం ఉత్పత్తులతో ఏపీ అగ్రస్థానంలో ఉండగా అందులో కూడా ఉభయ గోదావరి జిల్లాల రైతుల ద్వారానే ఆక్వాఉత్పత్తులు ఎగుమతులు జరుగుతున్నాయని అంచనా. డాలర్ల సంపద దేశానికి, రాష్ట్రానికి తీసుకొస్తున్న ఆక్వా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా రైతులే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అంపశయ్య మీదకు వెళుతున్న ఆక్వా పరిశ్రమ నిలదొక్కుకోవాలంటే పటిష్టమైన జీవోల ద్వారా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేతల్లోనూ, మందు ల్లోనూ, ఎగుమతుల ప్రక్రియలోనూ సిండికేట్ వ్యవస్థను రూపుమాపితేనే ఆక్వా రైతులు బాగుంటారని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



ట్రంప్ విధించిన సుంకాల బారి నుంచి ఆక్వా రైతులు బయటపడాలంటే ప్రభుత్వం చేయ దగ్గ విద్యుత్తు, మేత, మెడిసిన్లలో రాయితీలు వచ్చేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే ఆక్వా పరిశ్రమ ముందుకు వెళ్తుందని,అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాం క్షించిన లక్ష్యానికి చేరువ కాగలమని ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సబ్సిడీ విషయంలో తాత్సారం చేయడం ఆక్వా రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వంలో తొలగించిన ఆక్వా విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం తాత్సారం చేయకుండా వెంటనే పునరుద్ధరించాలి. అక్టోబర్ నెల నాటికి సబ్సిడీ వచ్చేలా చొరవచూపడంద్వారా ఆక్వా రైతులు కొంత వరకు ఉపశమనం పొందుతారు.

# ఆపదలో ఆక్వా పరిశ్రమ!

**వట్టికూటి గోవింద రావు**

ఇప్పటికే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రంగానికి ట్రంప్ సుంకాల దెబ్బతో మరింత అథఃపాతాళానికి వెళ్లేలా చేసింది. డాలర్ల పంటగా పేరుగాంచిన ఆక్వా పరిశ్రమ వరుస దెబ్బలతో కుదేలవుతోంది. విదేశీ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టిన ఆక్వా పరిశ్రమ క్రమక్రమంగా అథఃపాతాళానికి జారుకునే పరిస్థితిలోకి వెళ్లిపోయే ప్రమాదంలో పడింది. రాష్ట్రంలో సుమారు 4.50లక్షల ఎకరాల్లో ఉన్న ఆక్వా పరిశ్రమ ఈసంక్షోభ పరిస్థితుల్లో రైతులు ఆక్వాకు దూరమవుతుండగా ఏపీ ప్రభుత్వం పది లక్షల సాగువరకు విస్తరించాలన్న లక్ష్యం వరుస దెబ్బల ధాటికి అసలుకే ఎసరు వచ్చే పరిస్థితిలోకి వెళ్లిపోతోంది. ఓ పక్క సుంకాల దెబ్బ, మరోపక్క దళారుల దోపిడీ, అన్నివైపులా చుట్టేస్తున్న తెగుళ్ల బెడద వెరసి ఇక మేము ఆక్వాసాగును ఇక చేయలేమంటూ రైతులు చేతులెత్తేస్తున్నారు.ఏపీలో అధికారిక లెక్కల ప్రకారం 4.50 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోందని అంచనా. రాబోయే రోజుల్లో ఈ విస్తీర్ణాన్ని పదిలక్షల వరకు తీసుకెళ్లాలని ఇటీవలే విజయవాడలో నిర్వహించిన ఆక్వారైతుల సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అయితే ఆక్వారంగంలో ఉన్న సమస్యలన్నిటీపైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలను చూపాలని ఆయన కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చాక విదేశీ సుంకం అదనంగా 25 శాతం భారం పడింది. అయితే అది అమలు కాకుండానే ఆ మాటను ఆధారంగా చేసుకున్న ఎక్స్‌పోర్టర్లు టన్నుకు రూ.30 వేల నుంచి రూ. 40 వేలు తగ్గించి వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, రైతుల కష్టం రైతులకు దక్కకుండా చేస్తున్నారని ఆక్వా రైతులు వాపోతున్నారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీడ్‌కు సంబంధించిన మేత మీద విదేశీ సుంకం పూర్తిగా తొలగించినప్పటికీ టన్నుకు రూ. 25వేలు నుంచి రూ.30వేలు తగ్గించాల్సి ఉన్నా అది అమలు కాకపోగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో రైతులు అపార నష్టాన్ని చవిచూస్తున్నారంటున్నారు. విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయంలో తెలంగాణా ప్రభుత్వంతో పోల్చుకుంటే ఏపీలో అత్యధికంగా 60శాతం ఎక్కవ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆక్వా చెరువులకు ఎక్కువగా 100 కేవీఏ, 63కేవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఇది భారీ తేడా కనపడుతుండగా ఈ లోపాన్ని రైతులు ఎత్తి చూపిస్తున్నారు. మొత్తం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధిని కల్పిస్తోన్న ఆక్వారంగానికి ఒక్క



విద్యుత్తు సరఫరాలో రాయితీ తప్ప మరింకేమీ ఒరిగిందేమీ లేదని ఆక్వా రైతులు పెదవి విరుస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. నేటికీ క్రమబద్ధీకరించని రాయితీ విద్యుత్తు కారణంగా ఆక్వా రంగం సమస్యలను ఎదుర్కొంటోంది. వైసీపీ ప్రభుత్వంఆఖరి ఏడాదిలో ఒక్కసారిగా రాష్ట్రంలో సుమారు 12 వేల విద్యుత్తు కనెక్షన్లు వివిధకారణాలను చూపించి తొలగించింది. గత ప్రభుత్వంలో తొలగించిన విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం వచ్చినవెంటనే పునరుద్ధరిస్తామని హామీకూడా ఇచ్చింది.అయితే నేటికీ రాష్ట్రంలో సుమారు 12వేల కనెక్షన్లు సబ్సిడీను కోల్పోతున్న పరిస్థితిఉంది. దీంతో ఆక్వా సాగులో డీజీల్ కొనుగోలు వల్ల అదనపు భారం పడి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తుతుందని రైతులు వాపోతున్నారు. నాసిరకం సీడ్ నియంత్రించే నాథుడు లేకుండాపోయాడు. ఆక్వా పరిశ్రమకు ప్రధానమైన సీడ్ విషయంలో కూడా నాసిరకం సీడ్‌ను కొన్ని హేచరీలు రైతులకు అంటగడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సీడ్ మేత విషయంలో బ్రూడ్‌స్టాక్ పైనా, లోకిట్స్, సిష్టులు, తదితర రా మెటీరియల్ ఉత్పత్తులపై కష్టమ్స్ తగ్గించినా సీడ్ ధరల్లో నియంత్రణ లేకపోవడం, నాసిరకం సీడ్ ఉత్పత్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో ఆక్వా పరిశ్రమ తీవ్రనష్టాల్లోకి వెళుతుందంటున్నారు. ఆక్వారంగంలో కీలకంగా ఉండే సీడ్, ఫీడ్, భారీస్థాయిలో ఫామ్ ల్యాండ్స్, ఎక్స్‌పోర్టర్స్ ఇలా అనేక రంగాలను ఒక్కరే నిర్వర్తించడం వీరంతా సిండికేట్‌గా మారడంతో రైతులు గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వీటిని నియంత్రించే పరిస్థితి లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోతున్నారు. దీనితో ఆక్వాపరిశ్రమ ఎదుర్కొంటున్న గడ్డుపరిస్థితి ఎదుర్కొంటోంది. నేపథ్యంలో ఇప్పటికే 50శాతం ఎకరాల్లో రైతులు సాగుకు దూరంగా ఉంటూ ట్యాంకులను ఖాళీగా ఉంచుతున్న దృశ్యాలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.ఆక్వా ఎగుమతుల్లో దేశంలోనే 70శాతం ఉత్పత్తులతో ఏపీ అగ్రస్థానంలో ఉండగా అందులో కూడా ఉభయ గోదావరి జిల్లాల రైతుల ద్వారానే ఆక్వాఉత్పత్తులు ఎగుమతులు జరుగుతున్నాయని అంచనా. డాలర్ల సంపద దేశానికి, రాష్ట్రానికి తీసుకొస్తున్న ఆక్వా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా రైతులే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అంపశయ్య మీదకు వెళుతున్న ఆక్వా పరిశ్రమ నిలదొక్కుకోవాలంటే పటిష్టమైన జీవోల ద్వారా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేతల్లోనూ, మందుల్లోనూ, ఎగుమతుల ప్రక్రియలోనూ సిండికేట్ వ్యవస్థను రూపుమాపితేనే ఆక్వా రైతులు బాగుంటారని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాల బారి నుంచి ఆక్వా రైతులు బయటపడాలంటే ప్రభుత్వం చేయదగ్గ విద్యుత్తు, మేత, మెడిసిన్లలో రాయితీలు వచ్చేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే ఆక్వా పరిశ్రమ ముందుకు వెళ్తుందని, అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన లక్ష్యానికి చేరువ కాగలమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సబ్సిడీ విషయంలో తాత్సారం చేయడం ఆక్వా రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వంలో తొలగించినఆక్వా విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం తాత్సారం చేయకుండా వెంటనే పునరుద్ధరించాలి. అక్టోబర్ నెల నాటికి సబ్సిడీ వచ్చేలా చొరవచూపడం ద్వారా ఆక్వా రైతులు కొంత వరకు ఉపశమనం పొందుతారు. దేశ సరిహద్దుల్లో చనిపోతామని తెలిసినా ఎలా దేశ రక్షణకోసం జవాను ముందుకు వెళతాడో నష్టం తప్పదని తెలిసినా ప్రస్తుత పరిస్థితుల్లో ఆక్వారైతులు ఆక్వారంగంలోనే కొనసాగుతున్నారు. అదేవిధంగా అనేక దేశాలకు ఆక్వా దిగుమతులు అవసరం ఉన్నాయి. ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క వెరైటీ రొయ్యలను, చేపలను వినియోగిస్తుంటారు. ఆమేరకు ఆక్వా ఉత్పత్తులను ప్రోత్సహించవలసి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వెనామీ రంగంరొయ్యల ఉత్పత్తి అధికంగా ఉంది. దీనినే అమెరికాకు ఎగుమతి చేస్తున్నారు. ప్రపంచ విపణి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్వారంగంలో వేర్వేరు వంగడాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రస్తుతం రొయ్యలను, చేపలను ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి ఆధునిక పద్ధతులు అందుబాటులో లేవు. ఫ్రీజింగ్‌వల్ల కొన్నిరోజులు మాత్రమే రొయ్యలు, చేపలు తాజాదనాన్ని కోల్పోకుండా ఉంటాయి. దీనితో చెరువుల నుంచి వచ్చిన రొయ్యల ఉత్పత్తిని ఆఘమేఘాలపై ఎగుమతి చేయాల్సి వస్తోంది. ఏ మాత్రం ఆలస్యమైనా ఇక్కడ నుంచి వెళ్లిన నౌకలు సరుకు దిగుమతి చేయకుండా తిరిగి వెనక్కు వస్తుంటాయి. వేల కోట్ల రూపాయల విదేశీమారకాన్ని సాధిస్తున్న ఆక్వారంగాన్ని మరింతగా అభివృద్ధిచేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. దశాబ్దాల తరబడిగా పాత విధానాలనే కొనసాగించడం వల్ల ఆశించిన మేరకు ఆక్వారంగం పురోగతి సాధించలేకపోతోంది.ఎన్నో ఏళ్లుగా కేవలం అమెరికా మార్కెట్ మీద మాత్రమే ఆధారపడిన ఎగుమతుల విధానాన్ని సవరించుకుని మన దేశం నుంచి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతులను చేసుకోగలిగే ప్రత్యామ్నాయ మార్కెట్ వెసులుబాటు ధోరణులను అనుసరించడం మరింత శ్రేయస్కరంగా ఉంటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించాల్సిన అవసరముంది. దేశానికి విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న ఆక్వారంగంపై ప్రభుత్వాలు చిన్నచూపుచూస్తుయని ఆక్వారైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ●

# మండుతున్న 'మంచు' కొండ!

జమ్మూ కాశ్మీర్

**ఎ.వి.వి ప్రసాద్**

ప్రశాంతమైన మంచుకొండల్లో మంటలు చెలరేగుతున్నాయి. సహజ సుందరమైన ప్రాంతంలో సమస్యల జ్వాలలు చుట్టుముడుతున్నాయి. కాశ్మీర్ లోయ ఉగ్రవాద ఉద్రిక్తతలతో మరిగిపోతున్న కాలంలో కూడా చాలా ప్రశాంతంగా కనిపించిన లడఖ్ ఇప్పుడు తీవ్ర సంక్షోభంతో అట్టుడుకుతోంది. అయితే ఇది హఠాత్తుగా జడలు విప్పిన భూతం కాదు. చాలా కాలం నుంచే అక్కడ స్వరాష్ట్ర ఆందోళనలు చాపకింద నీరులా సాగుతున్నాయి. అవి ఇప్పుడు హింసాత్మకం కావడమే విచారించాల్సిన అంశం. గత బుధవారం (24, సెప్టెంబరు) హఠాత్తుగా చెలరేగిన హింసాకాండలో నలుగురు మరణించగా, కొన్ని డజన్లమంది తీవ్రంగా గాయపడడం మరింత విచారకరం.పర్యావరణ మేధావి సోనమ్‌వాంగ్చుక్‌ను దీనంతటికీ బాధ్యునిగా భావించిన పోలీసులు శుక్రవారం ఆయనను అరెస్టు చేసి గుర్తు తెలియని చోటుకు తరలించినట్లు సమాచారం. మరింత రక్తపాతం జరగకుండా లేహ్ జిల్లా వ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు కనిపిస్తున్నా ఉద్రిక్తంగానే ఉంది. వాంగ్చుక్ అరెస్టు తొందరపాటు చర్యేననే అభిప్రాయం అందరి నుండి వినిపిస్తోంది. దానివల్ల ఉద్రిక్తతలు తగ్గకపోగా పెరిగే అవకాశాలున్నాయి. గతంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భాగంగా ఉన్న లడఖ్ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దుచేసిన తర్వాత కేంద్రపాలిత ప్రాంతంగా మారింది. అంటే కేంద్రప్రభుత్వం కనుసన్నల్లోనే ఆ ప్రాంతంలో ఏ చర్య అయినా ఉంటుంది. జమ్మూకాశ్మీర్ (జెకె)తో పాటు లడఖ్‌కు కూడా రాష్ట్రహోదా ప్రకటించాలనే డిమాండ్ అప్పటి నుంచే ఉన్నా తాజాఘటనలతో దేశం ఒక్కసారిగా నివ్వెరపోయింది. పర్యావరణ మేధావిగాపలు అవార్డులు కూడా అందుకున్న సోనం వాంగ్చుక్ నాయకత్వంలో ఆందోళనలు మొదలైన మాట వాస్తవమే అయినా శాంతియుతంగా నిరా హార దీక్షలకే అవి పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు హింసాత్మకం కావడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు.ఇరుపక్షాలు ఒకరిపైఒకరు దాడులు జరుపుకోవడంతో బుధవారం పరిస్థితి పూర్తిగాఅదుపు తప్పిఘర్షణల్లో నలుగురు బలైపోవలసి వచ్చింది. యువత హింసను విడనాడాలనే వాంగ్చుక్ పిలుపునిచ్చారు. నిరసనకారులపైబాష్పవాయువు ప్రయోగించవద్దనీ, లాఠీచార్జి జరపవద్దనీపాలనా యంత్రాంగాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. హింసాకాండలో ప్రజలు ప్రాణాలు కోల్పోతే నిరాహార దీక్ష ఫలప్రదంకాదని కూడా ఆయన అన్నారు.కానీ కొందరువ్యక్తులు 'జనరేషన్ జడ్'అంటూ నినాదాలు చేయడం, ఘర్షణలకు దిగడంతో పరిస్థితి చేయిదాటింది. నేపాల్‌లో ఇటీవలఅటువంటి ఆందోళనలు,హింసాకాండ చెల రేగడంతో అటువంటి పరిస్థితే లడఖ్‌లోను తలెత్తిందనే ప్రచారంకొందరు చేశారు.కానీ నేపాల్‌లోని రాజకీయ సంక్షోభంవేరు, లడఖ్ ఆందోళనలు వేరు. ప్రత్యేక రాష్ట్రం కోసంగత మూడు నాలుగేళ్లుగా ప్రశాంతంగానే ఆందోళనలు జరుగుతున్నాయి.



సోనమ్ వాంగ్చుక్

జాతుల మధ్య ఘర్షణలతో ఇంకా రావణ కాష్ఠంగానే ఉన్న మణిపూర్ కంటె భిన్నమైన పరిస్థితే లడఖ్‌లో ఉంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన లడఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్‌ను శాంతియుతంగానే వారు ఇంతకాలం అడుగుతున్నారు. లడఖ్‌లో ప్రధానంగా లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) ప్రత్యేక రాష్ట్రడిమాండ్‌తో ఆందోళనలు కొనసాగిస్తోంది. రాష్ట్ర హోదా నిరాకరిస్తే జమ్మూ కాశ్మీర్ ప్రజల మనోభావాలు ఎలా ఉంటాయో లేహ్ పరిస్థితి చూసి కనువిప్పుకలగాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లావ్యాఖ్యా నించడం కూడా మంటలను ఎగదోసినట్లయింది. అయితే ఇక్కడ ఒక విషయం గమనించవలసి ఉంది. జెకెకు రాష్ట్ర హోదా ఇస్తామని కేంద్రంచెప్పింది కానీ లడఖ్‌కు ఇస్తామని ఎలాంటి వాగ్దా నం చేయలేదు. కేంద్ర పాలిత హోదా ఇవ్వడమే ఎక్కువనే అభిప్రాయం కూడా ఉంది. ఈ పరిణా మాలు కేంద్రానికి కొత్త తలనొప్పిని కలిగించేవిగానే ఉన్నాయి. నిజానికి ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు దేశంలోఇంకా చాలా చోట్ల ఉన్నాయి. త్రిపురలో 'టిప్రాలాండ్', అసోంలో బ్యారక్ వ్యాలీ,మహారాష్ట్ర లో విదర్భ, బీహార్‌లో మిథిల, ఇంకా మణిపూర్‌లో కొండ ప్రాంతంనుంచి ప్రత్యేకరాష్ట్ర డిమాండ్లు వినిపిస్తున్నాయి. అందుకు స్థానిక కారణాలు వేర్వేరనే చెప్పాలి. పదిసంవత్సరాల క్రితంప్రత్యేక తెలంగాణ డిమాండ్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలైన తర్వాత చాలారాష్ట్రాల నుంచి అటువంటి డిమాడ్లు మొదలయ్యాయి. అయితే ఆ ఆందోళనలన్నీ చాలావరకు ప్రశాంతంగానే సాగుతున్నాయి. మణిపూర్ కథవేరు. అక్కడ జాతుల మధ్య ఘర్షణలతో హింసాకాండ పెల్లుబికింది కానీ ప్రత్యేక రాష్ట్రంకోసం కాదు.ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలను 6వ షెడ్యూల్‌లో చేర్చి కొన్నిప్రత్యేక రక్షణలు, హక్కులు కల్పిస్తున్నట్లుగా లడఖ్‌కు కూడా ప్రయోజనం చేకూర్చాలని ఎల్ఎంబి చాలాకాలం నుంచే కోరుతోంది. చైనా, పాక్‌సరిహద్దుల వద్దఉండడంతో ఆ రెండుదేశాల ప్రభావం కూడా లడఖ్‌పై కనిపిస్తూంటుంది.కానీ వాంగ్చుక్ ఉద్యమాన్ని రెచ్చ గొట్టిన దాఖలాలేవీ లేవు.మెగసెసే అవార్డుగ్రహీత కూడా అయిన ఆయన ఇంతకాలంశాంతియుతంగా ఆందోళనలు జరగాలనే సూచిస్తున్నారు.పరిస్థితి అదుపు తప్పడానికి ఆయన కారణం కాకపోయినా, ఆయన అరెస్టుతో ఇప్పుడు మరింతగా పరిస్థితి అదుపు తప్పుతుందనే పరిశీలకులు భావిస్తున్నారు.లడఖ్‌ను ఆరవ షెడ్యూలులో చేర్చడం వల్ల కేంద్రానికి వచ్చే నష్టం ఏదీఉండదు. కనీసం ఆ ప్రయోజనమైనా లడఖ్‌కు తొలుత కల్పిస్తే స్థానికులు కొంత శాంతించవచ్చు. కొన్ని మార్పులు జరిపినప్పుడు లాభనష్టాలు రెండూ సహజమే అయినా ప్రజల హక్కులకు నష్టంవాటిల్లితే ఆందోళనలు తప్పవని లడఖ్ కూడా నిరూపిస్తోంది. వాంగ్చుక్‌ను ఎక్కడ ఉంచారో, ఆయన తాజా పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలియవలసి ఉంది. కేంద్రం ఆ దిశగా చర్యలు తీసుకొని తిరిగి శాంతియుత పరిస్థితులు నెలకొనే వాతావరణం కల్పించవలసి ఉంది. ●

# వలసల కట్టడికే 'డిజిటల్ ఐడి'

బ్రిటన్

**గన్ని మోహన్**

అక్రమ వలసలను కట్టడి చేయాలనో లేక పెరిగిపోతున్న వలసదారుల జనాభాను హేతుబద్ధీకరించడం కోసమో కాని బ్రిటన్ లేబర్‌పార్టీ ప్రధాని కీర్‌స్టార్మర్ డిజిటల్ ఐడి గుర్తింపు కార్డు వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. దీనివల్ల పౌరులకు విశిష్టప్రయోజనాలుంటాయని ప్రకటించారు. మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉండే ఈ ఐడి బ్రిటన్‌లో ఉద్యోగాలకు తప్పనిసరి అలాగే ఆరోగ్య, సంక్షేమ పథకాల్లో ప్రభుత్వపరమైన సేవలుసులభంగా అందుకునేందుకు వీలువుతుందని స్టార్మర్ చెపుతున్నారు. ఈ డిజిటల్ ఐడి అంటే ఇంచుమించుగా భారత్‌లో అమలులో ఉన్న ఆధార్ ఐడియేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.భారత్‌లో కూడా ఆధార్ భద్రత గోప్యతపై ఇప్పటికీ ఆందోళనలు ఉన్నట్లే బ్రిటన్‌లో కూడా పౌరుల నుంచి కలవరపాటు కనిపిస్తోంది. కేవలం బ్రిటన్ పౌరులకే కాకుండా బ్రిటన్‌లో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్న విదేశీయులకు కూడా ఈ డిజిటల్ కార్డు లభిస్తుంది. దీనివల్ల పన్నుల ఎగవేతను కూడా సులువుగా అరికట్టవచ్చన్నది ఆయన కీలక కసరత్తుల్లో ఒకటి. భారత్‌లో ఇదేవిధంగా ఆధార్‌పాన్ లింక్ ప్రతివ్యవస్థకు ఇప్పుడు అనుసంధానమై ఉంది.దీనివల్ల అక్రమ లబ్ధిని పొందడంకానీ, లేదా పన్నులు ఎగవేతకు పాల్పడటం వంటివి పూర్తిగా కట్టడి అయ్యాయి.ఇప్పుడు అదే బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకు కూడా మూలం అవుతోంది. ఈ గుర్తింపు సంఖ్య వల్ల చట్టబద్ధమైన వలసదారులు, పౌరులు తమ నివాసస్థితిని సులువుగా రుజువు చేసుకోగలుగుతారు. డ్రైవింగ్ లైసెన్సులు, శిశుసంరక్షణ, సంక్షేమ పథకాలు వంటి సేవలకు దరఖాస్తు చేసుకోడం కూడా మరింత సులువవుతుంది. డిజిటల్ ఐడితో పన్ను రికార్డులు కూడా క్రమబద్ధీకరిస్తారు.ఇది కేవలం వలసల కట్టడికే కాదని బ్రిటన్ పౌరుల ప్రయోజనాలను కూడా పరిరక్షించడంతోపాటు సులువుగా ప్రభుత్వలబ్ధి సమకూరుతుందని ఇది యుకె పౌరులకు గొప్ప అవకాశంగా లేబర్ పార్టీ అభివర్ణిస్తోంది. గతంలో కన్సర్వేటివ్స్ హయాంలో కూడా ఈ ఐడి స్కీం తీసుకువచ్చే ప్రతిపాదనలు తెచ్చారు. అయితే హౌస్ఆఫ్ కామన్స్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో వెనకడుగు వేసారు.ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యతో బ్రిటన్ మొత్తంగా ఆ వ్యక్తికి గుర్తింపు లభిస్తోంది. ఇది కేవలం ఆధార్ తరహాలోనే ఉంది కాబట్టి పౌరుల స్వేచ్ఛా జీవనానికి కొంత రక్షణ ఇస్తుందన్న భావన కూడా వలస జీవుల్లో ఉంది. నిజానికి బ్రిటన్ జనాభా 6.92 కోట్లు. ఇందులో స్కాట్ ల్యాండ్,వేల్స్, నార్తరన్ ఐర్లాండ్‌లు కూడా ఉం టాయి. అలాగే బ్రిటన్ మొత్తం వలస పౌరులు 68.50 లక్షలమంది వరకూ ఉన్నారు. వీరిలో 81 శాతం మంది ఐరోపా యేతర దేశాల వలస జీవులే. యుకెట, ఈ యూకు చెందనివారే వీరిలో ఉన్నారు.ఇక విదేశాల్లో జన్మించిన వారి జనాభా కూడా యుకెలో 9.3 మిలియన్ల వరకూ ఉంది.2023 జూన్ నాటికి సుమారు 12.18లక్షల మంది వచ్చారు. అదే నెలచివరి నాటికి వీరితో కలుపుకుంటే 68.50లక్షలమంది వలస జీవులున్నట్లు తేలింది.ఐరోపా జాతీయులు 1.22 లక్షల మంది ఉంటే బ్రిటన్ జాతీయులు కొత్తగా 60 వేలమంది వచ్చిచేరారు. ఏతావాతా చూస్తుంటే 2004 నుంచి 2023 వరకూ వలస జీవుల రాక 65శాతం పెరిగిందన్నది నిర్ధారణ అయింది. 2046నాటికి యుకె జనాభా మొత్తం వృద్ధి 77 మిలియన్లకు చేరుతుందని అంచనా. వీరిలో వలసజీవుల రాక కూడా 104శాతం వృద్ధి ఉంటుందని యుకె ప్రభుత్వం అంచనా వేసింది. ఈ జనాభా వృద్ధి ఎక్కువ ఇంగ్లండ్‌లోనే ఉంది. అదే నార్తరన్ ఐర్లాండ్, స్కాట్‌ల్యాండ్, వేల్స్‌లలో కొంత తక్కువేనని సర్వేలు చెపుతున్నాయి. ఎక్కువగా ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసమే బ్రిటన్‌కు వస్తుంటారు. వీరుకాకుండా నైజీరియా, చైనా, పాకిస్థాన్‌ల నుంచి వస్తున్నవారు కూడా లేక పోలేదు. ఇప్పుడు యుద్ధం జరుగుతున్న ఉక్రెయిన్‌తోపాటు హాంకాంగ్‌నుంచి కూడా వస్తుండటం గమనార్హం. ఈ వలసలను అరికట్టేందుకే గత ప్రభుత్వం కఠిన కార్యాచరణను అమలు చేసింది. అక్రమ ప్రవేశాలపై కఠిన చర్యలు తీసుకుంది. ఎన్నిచర్యలు తీసుకున్నప్పటికీ వలసలను కట్టడి చేయలేకపోతోంది.బ్రిటన్ జాతీయులుకాని వలసదారుల జనాభా బ్రిటన్‌లో మొత్తం 15 శాతం వరకూ ఉన్నారని అంచనా. ఈ వలసదారులు పెరుగుతున్నారన్న అక్కసుతోనే ఇప్పుడు ఐర్లాండ్‌లో కూడా భారతపౌరులపై దాడులు జరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెపుతున్న అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతోపాటు మేక్ అమెరికా గ్రేట్‌అగైన్ (మాగా)అన్నట్లుగా ఇప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాలు కూడా వలసలకట్టడి లేదా క్రమబద్ధీకరణకు నడుం బిగిస్తున్నాయి.ఇది కేవలం బ్రిటన్‌లో ఉన్న పౌరుల భద్రత కోసమేనని చెపుతున్నప్పటికీ ప్రధాని కీర్‌స్టార్మర్ అసలు కార్యాచరణ అక్రమ వలసలను పూర్తిగా కట్టడి చేసే లక్ష్యంతోనేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఐరోపా కూటమి నుంచి వేరుపడిన తర్వాత బ్రిటన్ స్వతంత్ర దేశంగా మారేందుకు అష్టకష్టాలు పడుతున్న సంగతి తెలిసిందే. జిడిపిని వృద్ధి చేసుకోవడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామికవృద్ధి, ఉత్పాదకత పెంపు,ప్రజలకు తక్కువ పన్నులతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యాలు ఆదేశానికి పెను సవాళ్లుగానే ముందున్నాయి. అందుకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు బ్రిటన్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. వలసల కట్టడికే తెస్తున్నారన్న అపవాదును అధిగమించేందుకు సంక్షేమం, నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధి అంటే భారత్‌లో అమలవుతున్న డిబిటి లాంటివి కొన్ని చేర్చారు. వీటన్నింటినీ అంచలంచెలుగా సాధించే అవకాశం ఉన్నప్పటికీ ముందు వలసల కట్టడి కోసమే ఈ డిజిటల్ గుర్తింపును తీసుకువస్తున్నారన్నది బ్రిటన్ జాతీయులతోపాటు ప్రవాస బ్రిటన్‌పౌరుల్లోను బలంగా నాటుకుపోయిందన్నది జగమెరిగిన సత్యమే. అయితే ప్రధాని ఈ కార్యాచరణలో ఎంత మేరకు సక్సెస్ అవుతారన్నది వేచి చూడాలి. ●



కీర్‌స్టార్మర్

# ఖనిజాలే దేశ భవిష్యత్తుకు ఆధారం

**డి జె మోహన రావు**

మన నిత్య జీవితంలో, ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ఒక అద్భుతమైన ప్రపంచంలో క్లిష్టమైన లేదా కీలకమైన ఖనిజాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇవి భూమిపై అరుదుగా లభించే ఖనిజాలు. లిథియం, కోబాల్ట్, గ్రాఫైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటివి ఈ కోవలోకి వస్తాయి. వీటిని ఎందుకు కీలకం అంటారంటే ఇవి లేకపోతే మనం ఈరోజు ఉపయోగిస్తున్న ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్‌లు, బ్యాటరీల వంటి అధునాతన ఉత్పత్తులను తయారు చేయలేం. మన దేశం 2070 నాటికి కర్బన ఉద్గారాలను సున్నాకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు వేగంగా మారుతోంది. ఈ మార్పుకు ప్రధాన ఆధారం ఎలక్ట్రిక్ వాహనాలు, సౌరశక్తి వ్యవస్థలు, శక్తిని నిల్వ చేసే బ్యాటరీలు. వీటన్నిటి తయారీకి కీలకమైన ఖనిజాలు అత్యవసరం. దేశ భద్రతకు అవసరమైన రక్షణ పరికరాల తయారీలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే, ఈ ఖనిజాలు ఒక దేశం ఆర్థిక, సాంకేతిక, రక్షణ భవిష్యత్తుకు పునాది వంటివి. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఈ ఖనిజాల లభ్యత, సరఫరా చాలా కీలకం. దేశ ఆర్థిక వృద్ధి, సుస్థిరమైన భవిష్యత్తు, ప్రపంచ వేదికపై నాయకత్వం వహించాలంటే ఈ ఖనిజాల విషయంలో మనం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. ఇంతవరకు, మన దేశానికి అవసరమైన కీలక ఖనిజాలలో దాదాపు 90శాతం పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. కోబాల్ట్ కోసం కాంగో, లిథియం కోసం ఆస్ట్రేలియా, గ్రాఫైట్ కోసం చైనా వంటి దేశాలపై మనం ఎక్కువగా ఆధారపడుతున్నాం. ఈ దిగుమతుల కోసం ప్రతి సంవత్సరం సుమారు 20,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు అవుతోంది. ఈ విదేశీ దిగుమతులపై ఆధారపడటం వల్ల మనం రెండు పెద్ద సమస్యలను ఎదుర్కొంటున్నాం. మొదటిది ఈ ఖనిజాల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో చాలా హెచ్చుతగ్గులకు లోనవుతాయి. దీనివల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రెండవది సరఫరా గొలుసులో ఏదైనా అంతరాయం ఏర్పడితే, మన పారిశ్రామిక ఉత్పత్తి ఆగిపోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు ఒక దేశం ఈ ఖనిజాల ఎగుమతిని ఆపేస్తే, దీనిపై ఆధారపడే పరిశ్రమలు తీవ్రసంక్షోభంలో పడిపోతాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, కేంద్ర ప్రభుత్వం జనవరి 29, 2025న 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్'ను ప్రారంభించింది. ఈ మిషన్ గనుల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుంది. దీని ప్రధాన లక్ష్యం కీలక ఖనిజాల విషయంలో మనదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం. ఈ లక్ష్యాలను సాధించడానికి మిషన్ కోసం4,000 కోట్ల నిధులను కేటాయించారు. ఇది భవిష్యత్తులో అవసరాన్ని బట్టి మరింత పెరగవచ్చు. ఈ మిషన్ ప్రధాన లక్ష్యాలు కీలక ఖనిజాల కోసం దేశవ్యాప్తంగా అన్వేషణను వేగవంతం చేయడం, విదేశాలలో ఈ ఖనిజాలు పుష్కలంగా ఉన్న దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని దిగుమతి చేసుకునే మార్గాలను సులభతరం చేయడం. అలాగే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం ఆధునిక సాంకేతి కతను అభివృద్ధి చేయడం.ఈ మిషన్‌ప్రారంభించకపోతే అధునాతన టెక్నాలజీ ఉత్పత్తుల తయారీ ఆగిపోయేది. ఎలక్ట్రిక్ వాహనాల లక్ష్యాలు నెరవేరకపోయేవి. ఇది చివరికి దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీసేది. ఇంతకు ముందు, భారత ప్రభుత్వం అరుదైన ఖనిజాల కోసం ఒక విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నించింది.



***అంతర్జాతీయ పోటీని ఎదుర్కోవడానికి, భారత్ కీలక ఖనిజాలు సమృద్ధిగా ఉన్న దేశాలతో వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబాల్)వంటి సంస్థలు ఈ ఒప్పందాల బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. స్వదేశంలోనే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలను ఈ కృషిలో భాగస్వామ్యం చేస్తున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసు కుంటున్న ఈ చర్యలు మన దేశాన్ని భవిష్యత్తులో కీలకఖనిజాల విషయం లో స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడతాయి. ఇది మన ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని ఇవ్వడమే కాకుండా, దేశ భద్రతను కూడా బలోపేతం చేస్తుంది.***

కానీ అది నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ లాగా ఇంత సమగ్రమైనది కాదు. ఈ మిషన్ మొదటిసారిగా నిధులు, బాధ్యతలు, నిర్దిష్ట లక్ష్యాలతో ఒక ప్రణాళికను రూపొందించింది. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా, వాటిని చేరుకోవడంలో కొన్ని కీలకమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అన్వేషణలో అధిక వ్యయం, సమయం ఒక ప్రధాన సవాలు. కీలకమైన ఖనిజాల నిల్వలను కనుగొ నడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఖనిజాలు భూమిలో చాలా లోతుగా, లేదామారుమూల ప్రాంతాల్లో ఉంటాయి. వాటిని గుర్తించడానికి అత్యాధునిక సాంకేతికత, ఉపగ్రహ చిత్రాలు, నిపుణులైన బృందాలు అవసరం. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల పెట్టు బడులపై రాబడి ఆలస్యం అవుతుంది. మరొక సవాలు పర్యావరణ సమస్యలు. ఖనిజాల తవ్వకాలు, ముఖ్యంగా పెద్దఎత్తున జరిగేవి. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించ వచ్చు. అడవులను నరికివేయడం, నదులు, భూగర్భ జలాలు కలుషితం కావడం, జీవ వైవిధ్యం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. పర్యావరణ అనుమతులు పొందడం చాలా కఠినమైన ప్రక్రియ, ఇది ప్రాజెక్టుల పురోగతిని ఆలస్యం చేస్తుంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న పోటీ కూడా ఒక అడ్డంకి. చైనా,అమెరికా వంటి దేశాలు ఇప్పటికే ఈమార్కెట్‌లో బలంగా ఉన్నాయి. విదేశాలలో గనులను కొనుగోలు చేయడానికి, లేదా వాటితో ఒప్పందాలు కుదు ర్చుకోవడానికి ఈ తీవ్రపోటీ ఒక ప్రధాన అడ్డంకి. చివరగా ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడం, వాటిని శుద్ధి చేయడం, పాత ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి వాటిని తిరిగి పొందడానికి అత్యాధునిక సాంకేతికత అవ సరం. మన దేశంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది. ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వం సమగ్ర వ్యూహాలను అనుసరిస్తోంది. అన్వేషణ, తవ్వకాలలో పెట్టుబడులను పెంచడానికి ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలను ప్రోత్సహిస్తోంది. దీని కోసం గనుల వేలంలో పారదర్శకమైన విధానాలను ప్రవేశపెట్టారు. పర్యావరణానికి నష్టం కలగకుండా ప్రభుత్వం కఠినమైన నిబంధనలను రూపొందించింది. అంతేకాకుండా, పర్యావరణ అనుకూలమైన 'తవ్వకం పద్ధతులు' అనుసరించే సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అంతర్జాతీయ పోటీని ఎదుర్కోవడానికి, భారత్ కీలక ఖనిజాలు సమృద్ధిగా ఉన్న దేశాలతో వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబాల్)వంటి సంస్థలు ఈ ఒప్పందాల బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. స్వదేశంలోనే ఈ ఖనిజాల శుద్ధి, పునరుపయోగం కోసం పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలను ఈ కృషిలో భాగస్వామ్యం చేస్తున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు మన దేశాన్ని భవిష్యత్తులో కీలకఖనిజాల విషయంలో స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడతాయి. ఇది మన ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని ఇవ్వడమే కాకుండా, దేశ భద్రతను కూడా బలోపేతం చేస్తుంది. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు. ఇది మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక వ్యూహాత్మక ప్రణాళిక. ఈ మిషన్ విజయవంతమైతే, భారతదేశం కీలక ఖనిజాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించి, ప్రపంచ పటంలో ఒక శక్తివంతమైన దేశంగా నిలబడుతుంది. ఇది వికసిత భారత్ కలను సాకారం చేయడానికి వేసిన ఒక బలమైన అడుగు. ఈ ప్రయాణంలో ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పని చేయడం చాలా అవసరం. ●

Main tab page 111_Main tab page 111.qxd 9/27/2025 11:53 PM Page 1



## క్విస్ కళాశాలలో ఉత్సాహంగా దసరా సంబరాలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. విద్యార్థులకు బహుమతి ప్రదానం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ పాటలకు విద్యార్థులంతా ఆడిపాడారు. దసరా సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దసర సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, ఆర్ట్, పెయింటింగ్, మెహందీ తదితర పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం దసరా శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కల్చరల్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణ పర్యవేక్షించారు.

## తక్కువ ఖర్చుతో పేదలకు అధునాతన వైద్య సేవలు..

- *పేదవాడికి అండగా స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్*
- *వైద్య సేవతో పాటు ప్రజా సేవలో దూసుకుపోతున్న డాక్టర్ అనపర్తి శ్రీనివాస్*
- *పేదలకు అన్నదానం చేపట్టిన డాక్టర్ అనపర్తి*

**ఒంగోలు, ప్రభాతవార్త**



పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్య సేవలు అందించేందుకు ఒంగోలు సుందరయ్య భవనం రోడ్లో స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ అనపర్తి శ్రీనివాస రావు తెలిపారు. స్విమ్స్ హాస్పిటల్ నూతన్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని నాలుగు అన్నా క్యాంటీన్ల నందు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు ప్రజలకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఒంగోలు పట్టణంతో పాటు సుధీర్ఘ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మహానగరాల్లో ఉండే వైద్య సేవలను జిల్లా వాసులకు అందించాలనే సంకల్పంతో నూతనంగా స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు,ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా తమ వైద్యసేవలు ఉంటాయని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ 28వ తేదీ ఆదివారం రోజున అతిథులు చేతుల మీదుగా స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు. కార్యక్రమంలో 21వ డివిజన్ కన్వీనర్ కోటపాటి కాశీరావు, చల్లా సురేష్, చల్లా హరి, చల్లా హృదయ రాజ్ గొల్లపూడి బాబురావు, తోక వీరయ్య, మందపల్లి శ్రీను, కాక శ్రీను, కాంగో నాగేశ్వరరావు, నందూరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దేవుని మాటలు వ్యర్థముగా మాట్లాడరాదు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని సెయింట్ థెరిస్సా చర్చి నవదిన వేడుకలలో భాగంగా ఆరవ రోజు శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ కానీ స్టానిస్లాస్ దేవుని వాక్యము వ్యర్థముగా పడుకోక అనే అంశంపై భక్తులకు వివరించి బైబిల్ లోని వాక్యాలను అర్థం చేసుకొని మంచి జీవనం జీవించాలని కోరారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు నగరంలోని పలు ప్రాంతాల సంఘ పెద్దలు బైరం రమేష్, బైరం సురేష్ ఆధ్వర్యంలో పునీత చిన్నతరేసమ్మవారిని కొనియాడారు. అనంతరం దివ్య బల్లి పూజ సమర్పించి భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## హైస్కూల్ విద్యార్థులకు బస్సు పాసుల బహూకరణ

**కొత్తపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



కొత్తపట్నం గ్రామంలో విద్యాభివృద్ధి కోసం, విద్యార్థులు బడి మానెయ్యకుండా ప్రతి రోజూ పాఠశాలకు వెళ్ళేలా చూడటం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా ఆర్ టి సి బస్ పాసులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ పల వంశీ కృష్ణ, డాక్టర్ పల శాంత కుమారి ఈ ఉచిత బస్సు పాసులను కొత్తపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బలిశెట్టి శ్రీనివాసరావు కు అందజేయడం జరిగింది. ఈ ఉచిత బస్సు




పాసుల వలన విద్యార్థులు ప్రతి రోజూ క్షేమంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నుండి స్కూల్ కు తిరిగి స్కూల్ నుండి ఇంటికి రావడానికి అవకాశం ఉంటుంది. తద్వారా పిల్లలు స్కూలు మానెయ్యకుండా ఉండడానికి అవకాశం ఏర్పడుతుంది. హెడ్ మాస్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు పేద ప్రజలకు వైద్య పరంగానే కాకుండా, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు బహుకరించడం, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల ద్వారా ట్యూషన్లు చెప్పించడం, అలాగే శ్రీరామ్ ఆరోగ్య రక్ష కార్డు ద్వారా పేద విద్యార్థులకు వారి కుటుంబ సభ్యుల కు ఉచితంగావైద్య సేవలు అందించడం అభినందనీయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైజ్‌లో అంబరాన్నంటిన ఫ్రెషర్స్‌డే సంబరాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**




స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ కళాశాలలో రెండు రోజుల పాటు ఫ్రెషర్స్ డే సంబరాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో బిటెక్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరము విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకములైన సాంస్కృతిక నృత్యాలు అందరిని అంలరించాయని కళాశాల ఛైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ తోటి విద్యార్థులను ఎలా గౌరవించాలి, సీనియర్ విద్యార్థులనుండి వారి అనుభవాలను తెలుసుకుని భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని తెలియజేస్తూ, గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఛైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, డైరెక్టర్ ఎవి భాస్కరరావు తదితరులు ప్రశంసాపత్రాలను అందజేశారు.

## కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్‌కు ఘననివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**



కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున స్థానిక రెవిన్యూ భవన్ నందు సుధాకర్ ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్‌రావు, కలెక్టరేట్ అధ్యక్షులు బి సత్యసాయి శ్రీనివాస్, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్‌వింగ్ జిల్లా అధ్యక్షులు జయలక్ష్మీ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా ఈసీ మెంబర్ ప్రశాంత్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రావు మాట్లాడుతూ తోట సుధాకర ప్రసాద్ వారి ఆశయాలను కొనసాగిస్తామని వారు ఉద్యోగుల కోసం అహర్నిశలు పోరాటం చేసి ఉద్యోగస్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని కొనియాడారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## శ్రీ గజలక్ష్మీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**కంభం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు శనివారం కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ గజలక్ష్మి మ్మ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ కోటా సత్యమాంబ దేవి అమ్మవారు శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# ట్రాక్టర్ బోల్తా

- *ఇరువురు కూలీలు మృతి*
- *మరొకరికి గాయాలు*
- *తిమ్మాయిపాలెం ఎస్.సి. కాలనీలో విషాద ఛాయలు*

**అద్దంకి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

బ్రతుకుతెరువు కోసం కూలి పనికి బయలుదేరిన మహిళలు, పనిలోకి వెళ్ళకముందే జరిగిన ప్రమాదంలో ఇరువురు మహిళలు, అక్కడిక్కడే మృతిచెందగా మరొకరికి గాయాలు అయ్యాయి. అందిన వివరాలు ప్రకారం బాపట్ల జిల్లా అద్దంకి మండలం తిమ్మాయిపాలెం గ్రామం ఎస్‌సి కాలనీకి చెందిన వేము నరసమ్మ (60), కొప్పోలు స్వరూప రాణి (47)తోపాటు మరికొందరు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పోలవరం గ్రామ పోలాలలో పనులకై ఉదయం బయలు దేరారు. అయితే తిమ్మాయి పాలెం సమీపంలో ఒక ట్రాక్టర్ ఇటుకబట్టీలో లోడ్ చేయించుకొని, తిమ్మాయిపాలెం వైపు నుండి ముండ్లమూరు వైపు దర్శి రోడ్డులో వెళుతుంది. అదే సమయంలో పొలం పనులకై వెళుతున్న వేము నరసమ్మ, స్వరూపరాణిలను ట్రాక్టర్ డ్రైవర్ తిమ్మాయిపాలెం గ్రామంలో ఇటుకల లోడుపై ఎక్కించుకున్నాడు. అక్కడ నుండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలోకి వెళ్లిన ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్ళి బోల్తాపడింది. ఈ సంఘటనలో వేము నరసమ్మ, కోప్పోలు స్వరూపరాణిలు అక్కడిక్కడే మృతిచెందారు. ఇది ఇలా వుండగా తోకల శ్రీనివాసరావు



వారి ఇంటిముందు రోడ్డు మార్జిన్‌లో ఇంకుడుగుంట తవ్వకుంటడగా ట్రాక్టర్ అదుపుతప్పి దుసుకొస్తున్న పరిస్థితిని గమనించిన టి.శ్రీనివాసరావు గుంటలో కూర్చొండంతో ప్రాణాపాయస్థితి తప్పి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే శ్రీనివాసరావును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. అయితే మృతులు, నరసమ్మకు 5ఏళ్ళమే భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమెకు ముగ్గురు సంతానం, మరో మృతురాలు స్వరూపరాణికి భర్త ముగ్గురు పిల్లలు వున్నారు. ఈసంఘటనతో గ్రామంతోపాటు ఎస్‌సి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై అద్దంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పిఎం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో మృతుల కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని భవానీ సెంటర్‌లో రాత్రి ధర్నా నిర్వహించారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

**డ్రైవర్‌పై కఠినచర్యలు తీసుకోవాలి:**

అద్దంకి పట్టణానికి చెందిన పలు ప్రజాసంఘాలు, పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో రెండు ప్రాణాలు బలిఅయ్యాయిని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఏపీ వైపు ముంచుకొస్తున్న తీవ్రవాయుగుండం

- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన
- వర్షాలు ఇప్పట్లో వీడే పరిస్థితి కనిపించడం లేదు

**ఒంగోలు, ప్రభాతవార్త**

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడనుంది. శనివారం ఉదాయానికి తీరం దాటనుంది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒరిస్సా మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం చెప్తుంది. అయితే ఈ వాయుగుండం ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండనుంది. ఇప్పటికే హైదరాబాద్‌లో వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏపీలో శుక్రవారం నుంచి అక్కడక్కడ ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రధానంగా ఏలూరు, ప్రకాశం, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఇప్పటికే సముద్రం అల్లకల్లోలంగా మారింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళ రాదని అధికారులు సూచిస్తున్నారు. ఆదివారం వరకు మత్స్యకారులు తీరానికి పరిమితం కానున్నారు. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరు సీతారామరాజు, విజయనగరం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. వాస్తవానికి ఈ నెల 17నాటికి నైరుతి రుతుపవనాలు నిష్క్రమిస్తాయని వాతావరణ శాఖ చెప్పింది. కాని రుతుపవనాల కదలిక చురుగ్గా ఉండడంతో బంగాళఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడడానికి అనుకూలమైన వాతావరణం కలిగింది. దీంతో వరుసగా అల్పపీడనాలు ఏర్పడుతున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. తీవ్ర వాయుగుండంగా మారితే ఉత్తరాంధ్రకు పెనుముప్పు తప్పదు. అందుకే ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తుల నిర్వహణ సంస్థ వర్ష బాధిత జిల్లాలను ప్రత్యేకంగా అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు కూడా జారీ చేసింది.

## లలితాదేవి ఆలంకరణతో భక్తులకు అమ్మవారు
## అష్టోత్తర శతవస్త్ర అలంకారంతో భక్తులను అలరించిన వాసవిమాత





**చీమకుర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య మహిళలు శ్రీవాసవి అమ్మవారికి అష్టోత్తర శత వస్త్ర అలంకరణ నిర్వహించారు. శత వస్త్ర అలంకరణ తో శ్రీ వాసవి అమ్మవారు సాక్ష్యాత్తు పెనుగొండ క్షేత్రంలో వెంచేసి ఉన్న శ్రీ వాసవి అమ్మవారిని తలపించింది. రెండు తెలుగు రాష్టలలో ఎక్కడా లేని విధంగా దశరా శరన్నవ రాత్రులు సందర్భంగా విశేష, పూజలు, అలంకరణ, సేవలు వినూత్న రీతిలో నిర్వహిం చడంలో శ్రీ హరిహర క్షేత్రం ప్రత్యేకం అని మహిళా భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతలచే కుంకుమ అర్చన, అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం జరిగింది అని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం శ్రీ కంచి కామాక్షి దేవి అలంకారంతో పాటుగా సువాసిని పూజలు నిర్వహిస్థామని శిద్దా లక్ష్మీ పద్మావతి కలిగిస్తారని తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## ఏపీఛాంబర్స్‌అధ్యక్షుడిగా పి భాస్కరరావు ఎన్నిక

- సెంట్రల్ ఆంధ్రా వైస్‌ప్రెసిడెంట్‌గా శిద్దా సుధీర్‌బాబు

**ఒంగోలు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అత్యున్నత పరిశ్రమల సంస్థ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్కామర్స్ అండ్ఇండస్ట్రీఫెడరేషన్ (ఏపీఛాంబర్స్), శనివారం విజయవాడలో జరిగిన వార్షిక సర్వసభ్యసమావేశంలో పొట్లూరి భాస్కరరావును 2025-27 రెండేళ్లకాలానికి అధ్యక్షుడిగా తిరిగి ఎన్నుకున్నారు. ఏపీఛాంబర్స్ నూతన కమిటీలో ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా బహుదొడ్డ రాజశేఖర్, జనరల్ సెక్రటరీగా శ్రీరావురిసుబ్బారావు, కోశాధికారిగా ఎస్. అక్కయ్యనాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా(సెంట్రల్ జోన్) శిద్దా సుధీర్‌బాబు, వైస్‌ప్రెసిడెంట్‌గా (విశాఖపట్నం జోన్)గా ఎ.లీలారాణి, వైస్ ప్రెసిడెంట్‌గా(రాయలసీమజోన్) కె.వి. చౌదరిని ఎన్నుకున్నారు.







వ్యాపారం, వాణిజ్యం, పరిశ్రమలలోని ప్రతిప్రధాన విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 78 సెక్టోరల్ అసోసియేషన్లతో, ఏపీఛాంబర్స్ ఆంధ్రప్రదేశ్లో అత్యంతప్రాతినిధ్యం వహించే గౌరవనీయమైన పరిశ్రమలసమాఖ్యగా తననుతాను స్థాపించుకుంది. ఎంఎస్‌ఎంఈలకు మద్దతు ఇవ్వడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, రాష్ట్రపారిశ్రామికవృద్ధికి నిరంతరవిధాన అడ్వకసీ అందించడంలో ఈ కమిటీ ముందంజలో ఉంది.

# పేదల కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- *కాలనీల పేరుతో వైకాపా కోట్ల ప్రజాధనం దుర్వినియోగం*
- *మౌళిక వసతులు లేక పేద ప్రజల అవస్థలు*
- *ఇష్టానుసారంగా కాలనీల పేరుతో వైకాపా పేదలను మోసం చేశారు*
- *కాలనీల మోలిక వసతులపై ప్రభుత్వపై దృష్టి సారించాలి*
- *అసెంబ్లీలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి*

**మార్కాపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

వైకాపా హయాంలో లక్షల కోట్లను కాలనీల పేరుతో ప్రజా ధనము దుర్వినియోగం చేయడం జరిగిందని, ఆ కాలనీలలో మోలిక వసతులు కరువయ్యాయని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వస్థం చేశారు. గత రెండు రోజులుగా పేద ప్రజల కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కందుల ఈ అంశాలను అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం ఇందిరమ్మ కాలనీల ప్రజల అవస్థలను,శనివారం జగనన్న కాలనీల ప్రజలు ఎదురుచూస్తున్న మౌళికవసతులను ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. మార్కాపురం పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న 129 ఎకరాల వాగు పోరంబోకు భూమితో పాటు, 84 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి జగనన్న కాలనీకి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి మొదటి దశ లేఅవుట్ లో 3732 ప్లాట్లకు గానూ 2300 పక్కా గృహాలు, రెండవ రెండవ దశ 3140 ప్లాట్లు వేసి 240 గృహాలు మంజూరు చేశారన్నారు. రెండు దశల్లో 9,59 పక్క



గృహాలను మంజూరు చేశారన్నారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారు తప్ప ఆ గృహాల్లో చేరేందుకు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. మోలిక వసతులు లేకపోవడం వల్ల ఆ గృహాలు నిరుపయోగంగా తయారయ్యాయన్నారు. జగనన్న కాలనీలో మౌళిక వసతులు కల్పిస్తే వాటిలో చేరేందుకు లబ్ధిదారులు ముందుకు వస్తారన్నారు. ఈ కాలనీల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.

**ఇందిరమ్మకాలనీలపై ప్రభుత్వం దృష్టి సారించాలి...**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్కాపురం పట్టణానికి సమీపం లో రెండు దశల్లో ఇందిరమ్మ కాలనీల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2006 2007లో మొదటి దశలో 1384 మందికి, రెండవ దశ 2008 నుంచి 2009లో880 మందికి పక్కాగృహాల మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండు దశల్లో 2229 మందికి పక్కా గృహ నిర్మాణాలు పూర్తి చేశారే తప్ప మోలిక వసతుల గురించి అప్పటి ప్రభుత్వాలు మరిచాయన్నారు. డ్రైనేజీ త్రాగునీరు, విద్యుత్తు తదితర మోలిక వసతులు కల్పించకపోవడం వల్ల ఇప్పటికే ఆ కాలనీల ప్రజలు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కూలి నాలీ చేసుకుని జీవనం సాగించే ఆ కాలనీల ప్రజల దుస్థితి వర్ణాతీతమన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సిఎం చంద్రబాబునాయుడు మార్కాపురం పర్యటనకు వచ్చినప్పుడు కాలనీల మోలిక వసతులపై నివేదించడం జరిగిందన్నారు. సంబంధిత మంత్రి ప్రత్యేక దృష్టి సారించికాలనీల

**షాదీఖానా నిర్మాణానికి నిధులు ఇచ్చే ఆదుకోండి ...**

అసంపూర్తిగా నిలిచిపోయిన షాదీఖానా నిర్మాణానికి నిధులు ఇచ్చి ఆదుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. 2013లో అప్పటి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మార్కాపురం పర్యటనలో భాగంగా షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా కూడా తూతూ మంత్రంగానే నిధుల కేటాయింపు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఒక ఫ్లోర్ పూర్తి చేసి గోడలు కట్టి వదిలేసారని, ముస్లిం మైనార్టీలు అధికంగా నివసించే మార్కాపురంలో షాదీఖానా ఆవశ్యకతఎంతైనా ఉందన్నారు. నిర్మాణానికి నిధులు మంజూరుచేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి




**అద్దంకి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా, అద్దంకి మండలం సింగరకొండ పై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమును శనివారం ఏ.పి. హైకోర్టు న్యాయమూర్తి డా॥ యడవల్లి లక్ష్మణ రావు, దంపతులు సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తి దంపతులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, అద్దంకి అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి బత్తుల అఖిల, అద్దంకి మండల తహసిల్దార్ శ్రీచరణ్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి విశేషమైన పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఒ మద్దినేని శ్రీనివాసరావు న్యాయమూర్తి దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

## 6వ రోజున అన్నదాన సత్రంలో పూజలు



**అద్దంకి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త**
సింగరకొండలోని వాసవీ నిత్య అన్నదాన సత్రంలో దేవీ నవరాత్రుల సందర్భంగా 6వ రోజున శనివారం గజలక్ష్మీదేవిఅలంకారంలో, కాశి అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు అమరా రామకృష్ణ దంపతులు, ఘంటసాల రామకృష్ణ దంపతులు, కెఎస్‌పి నాగరాజు సత్ర కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి ప్రసాద వినియోగము, అన్న ప్రసాద్ వితరణ జరిగింది.

## ఎజిపిగా బాధ్యతలు చేపట్టిన బిఆర్‌కె



**అద్దంకి ,సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
అద్దంకి సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిల కోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా బత్తుల రామకోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్‌కె ప్రభుత్వ ప్రయోజనాలకు చట్టపరమైన ప్రాతినిధ్యం, రాజ్యాంగ విలువలకు అచంచలమైన అంకితభావం, సంబంధిత చట్టాల ప్రకారం ప్రజల అంచనాల యొక్క అత్యున్నత ప్రమాణాల ద్వారా వృత్తిపరమైన నైతిక ప్రవర్తనను సమర్థించడం ద్వారా చట్టాల ప్రకారం ఎటువంటి అడ్డంకులు లేకుండా నా పదవీకాలాన్ని నిర్వహిస్తానని ప్రకటించారు. సమాజంలో ప్రజలకు విశిష్టమైన, గౌరవ ప్రదమైన జీవితం ఉండాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

### బిఆర్‌కెకి పలువురు శుభాకాంక్షలు



**అద్దంకి ,సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
అద్దంకి ఎజిపిగా బాధ్యతలు చేపట్టిన బత్తుల రామకోటయ్యను శనివారం సాయంత్రం ఆయన నివాస గృహంలో పలువురు కలిసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ధేనువకొండకు చెందిన నాగినేని కోటేశ్వరరావు, అద్దంకికి చెందిన నల్లూరి యలమంద తదితరులు వున్నారు.

### నడిచే విజ్ఞాన జ్యోతి చంద్రమౌళి.. బీరం



**అద్దంకి , సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
నడిచే విజ్ఞానజ్యోతి జ్యోతి చంద్రమౌళి అని బీరం సుందర రావు అన్నారు. పట్టణంలోని ఎస్ వి కన్వెన్షన్ హాల్లో శనివారం చంద్రమౌళీయం గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్రాస్ తెలుగు యూనివర్సిటీ తెలుగు శాఖ డైరెక్టర్ శంకర్రావు, ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ధర్మవరపు శ్రావణ్ కుమార్ సభా ఆహ్వానం పలికారు. ఈ సభకు ఉబ్బాదేవపాలన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీరం సుందర్రావు చంద్రమౌళీయం గ్రంథంపై సమీక్ష నిర్వహించారు. అదే విధంగా సాహితీవేత్తల చేతులమీదగా గ్రంధాన్ని అవిష్కరించారు. అనంతరం చంద్రమౌళి దంపతులను సాహితీవేత్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు, సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 4న కూకట్ల కళ్యాణమండపంలో వైసిపి కార్యక్రమం

- బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ ఆశోక్ కుమార్
- పుట్టినరోజు కార్యక్రమ నిర్వాహణకై ప్రత్యేక ఏర్పాట్లు



**అద్దంకి , సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి నూతన సమన్వయకర్తగా పిడుగురాళ్ళకు చెందిన డాక్టర్ చింతలపూడి ఆశోక్‌కుమార్ నియమితులు అయ్యారు. ఈ నేపధ్యంలో ఆయన నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలు వచ్చే నెల 4వ తేదిన స్వీకరించాలని నిర్ణయించారు. అదే రోజున ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వాహణకు కూడ ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు వేదికగా అద్దంకి సింగరకొండ రోడ్డులోని కూకట్ల కళ్యాణమండపాన్ని నిర్ణయించారు. ఆమేరకు శనివారం అద్దంకి పట్టణ వైసిపి అధ్యక్షులు కాకాని రాధకృష్ణమూర్తితోపాటు 5మండలాల పార్టీ కన్వీనర్‌లు, మరి కొందరు పార్టీ నేతలు కూకట్ల కళ్యాణమండపాన్ని పరిశీలించి, 4వ తేది కార్యక్రమ నిర్వాహణకు అవసరమైన పనులను చేపట్టారు.

## అమ్మ ఆశ్రమంలో ఉచిత దంత వైద్యశిబిరం



**మార్టూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
ఫ్రెండ్లీ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ చిలకలూరిపేట వారు స్థానిక అమ్మ ఆశ్రమంలో ఎస్‌వీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సుధారాణి ఎండీఎస్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం నిర్వహించారు. వృద్ధులను పరీక్షించి వారికి మందులు బ్రష్‌లు, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.భాగ్యలక్ష్మీ కార్యదర్శి స్నేహ సభ్యులు అచ్యుత్ రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 50 మంది వృద్ధులు హాజరయ్యారు. అనంతరం వారికి అన్నదానం నిర్వహించారు. అడిగిన వెంటనే ఆశ్రమానికి విచ్చేసి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించి అన్నదానం నిర్వహించిన ఫ్రెండ్లీ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## భూముల రీ సర్వేకు అన్నదాతలు సహకరించాలి

- తహాశీల్దార్ రవి నాయక్




**బల్లికురవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
భూముల రీ సర్వేకు రైతులంతా తమ వంతు సహకారం అందజేసి సర్వే పారదర్శకంగా జరిగేందుకు చేయూతనివ్వాలని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొప్పెరపాలెం గ్రామంలో భూములరీ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో జరిగిన విధంగా లోపాలకు తావు లేకుండా, అన్నదాతకు వెన్నుదన్నుగా ఉండేందుకు మహాకూటమి ప్రభుత్వం భూముల రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తుందన్నారు. అధికారులు తెలియజేసిన విధంగా రైతులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ తమ సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు సర్వేపారదర్శకంగా ముందుకుసాగేందుకు సహకారం అందజేయా లన్నారు. గ్రామంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు, మండల సర్వేయర్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**అద్దంకి , సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఆదివారం అద్దంకిలోని విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో బిల్లులు చెల్లింపుకై బి.కౌంటర్ తెరచివుంటుందని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు సృజన సాహిత్య సమావేశం

**అద్దంకి , సెప్టెంబరు 27 ప్రభాతవార్త**
స్థానిక కమఠేశ్వర ఆలయంలో ఆదివారం సాయంత్రం 6.30గంటలకు సృజన సాహిత్య సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని సృజన బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతిభా మూర్తుల మధురస్మృతులు

## - 47వ సభా కార్యక్రమం



**అద్దంకి , సెప్టెంబరు 27 ,ప్రభాతవార్త**
ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలానిర్వహించే ప్రతిభామూర్తులు మధుర స్మృతులు 47 వ సభా కార్యక్రమం శనివారం చిన్ని మురళీ కృష్ణ ఆర్థిక సహకారంతో స్థానిక బంగ్లా రోడ్డు లోని చిన్ని శాంతయ్య పిచ్చమ్మ గార్ల సేవా సదన్ లో ప్రజా కళా కారుడు గరికపాటి రాజారావు స్మారక కళా వేదికలో ఘనంగా జరిగినది. మొదట ప్రతిభా మూర్తులచిత్ర పటాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు జ్యోతి ప్రజవలన చేశారు డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ గరికపాటి రాజారావు ప్రజానాట్య మండలి ద్వారా ఎందరో కళాకారులుని తయారు చేసి ప్రజలను తమ నాటక ప్రదర్శనల ద్వారా చైతన్య పరిచారని పేర్కొన్నారు. తరువాత సినీ హాస్య నటుడు సుత్తి వేలు గురించి జీవ శాస్త్ర ఉపాధ్యాయులు లక్కరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, సినిమా హాస్యంలో, దర్శకులు జంధ్యాల, నటుడు వీరభద్రరావు, సుత్తి వేలు కాంబినేషన్ లో సినిమా హాస్యంలో కొత్త ఒరవడి సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఉబ్బా దేవపాలన అధ్యక్షత వహించగా, పిసిహెచ్ కోటయ్య, అన్నంనేని వెంకటరావు, వారణాసి రఘు రామశర్మ. నిమ్మరాజు నాగేశ్వరావు, దివాకర దత్తు, రాఘవరావు, కోటఅంజమ్మ, చప్పిడి వీరయ్య, యోగిశ్వరావు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, కొల్లా భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థలనటులు షేక్ మీరావలి ని ప్రతిభా మూర్తుల సేవా పురస్కారంతో సత్కరించారు.


## 30న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - డాక్టర్ ఆశోక్‌కుమార్



**అద్దంకి ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రవేటి కరణ చేసేందుకు జరుగుతున్న కుట్రను అడ్డుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ స్థాయిలలో ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈనేపద్యంలో ఈనెల 30వ తేదిన ఎస్‌సిసెల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆందోళనలో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ ఆశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి కలిసివచ్చే అన్నీ ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, సామాన్య ప్రజానికాన్ని సమైఖ్యంగా కలుపుకొని అద్దంకి నియోజకవర్గం నుండి బాపట్లకు తరలివెళ్ళి జయప్రదం చేయాలని ఆశోక్‌కుమార్ తెలిపారు.

## నేడు మంత్రి పర్యటన వివరాలు



**అద్దంకి , సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంను సందర్శిస్తారని, అదే విధంగా ఉదయం 10:30 గంటలకు దివ్యాంగులకు ట్రై స్కూటీ లను అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేస్తారని ఆయన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గం



**మార్టూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
మార్టూరు మండలం దేగర్లమూడి గ్రామానికి చెందిన దళిత యువకులను మార్టూరు సీఐ మద్దినేని శేషగిరిరావ్ అత్యంత క్రూరత్వంగా నిన్నటి రోజున మార్టూరు పోలీసు స్టేషన్‌కు పిలిపించి చిత్రహింసలకు గురి చేసి అరికాళ్ళపై లాటిలతో కొట్టి, గులకరాళ్ళపై నడిపించిన విషయం అందరికి తెలిసిందే. మార్టూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి యొక్క ఆరోగ్య విషయాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్న పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా గాదె మధుసూదన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేగర్లమూడి గ్రామంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ఎవరైతే యాక్టివ్‌గా ఉన్నారో వారి మీద ఏదో ఒక రాజకీయ ఒత్తిడిలు తీసుకొచ్చి అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఒక బ్యానర్ చించి వేశారని మార్టూరు పోలీసు స్టేషన్‌కు తీసుకెవెళ్లి చిత్రహింసలకు గురి చేసి ఇబ్బంది పెట్టారని వారు నిజంగా తప్పు చేస్తే కేసు ఫైల్ చేసి శిక్షించాలి కానీ వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. అధికారులకు ఒక హెచ్చరిక జారీ చేసిన గాదె మధుసూదన్‌రెడ్డి అధికారం అనేది శాశ్వతం కాదు, రాజకీయ పార్టీలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి అది గుర్తుపెట్టుకుని పోలీసులు నడుచుకోవాలని వారు సూచించారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరం కలిసికట్టుగా పోరాడి బాధితులకు అండగా నిలుస్తామని, రాబోయే రోజుల్లో మా పార్టీ నాయకులతో చర్చించి అన్ని విధాలుగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితులకు వైసీపీ అన్ని వేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసు, మార్టూరు మండల కన్వీనరన జంపాని వీరయ్య చౌదరి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ఉప్పలపాటి అనిల్ చౌదరి, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకర్, పర్చూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూతలపాటి బలరాం, మార్టూరు టౌన్ అధ్యక్షులు అడకా గంగయ్య, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అట్లూరి వెంకయ్య, మార్టూరు మండల ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, మైలా నాగేశ్వరరావు, రామ్ బూరగ, తమ్మలూరి సురేష్, రాజుపాలెం అంజిబాబు, పర్చూరు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు చిన్న నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు తగదు



**పొన్నలూరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేసారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం పొన్నలూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని , మెగాస్టార్ చిరంజీవిని అవమానపరిచేలా మాట్లాడటం తగదన్నారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా అనేక సార్లు మహిళలను కించపరుస్తూ మాట్లాడారని, ప్రస్తుతం సందర్భం లేకుండా అసెంబ్లీలో అధికార మదంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. సినిమా పెద్దలను గౌరవించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన జగన్ మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నా, సొంత అన్నపై బాలకృష్ణ వ్యంగ్యాస్త్రాలు వేస్తున్నా పవన్ కళ్యాణ్ స్పందించక పోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలకు పైగా అవుతున్నా అధికార పార్టీ నేతలు ఇంకా జగన్ జపం చేస్తున్నారు. బాలకృష్ణ వెంటనే జగన్మోహన్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## స్వచ్ఛ గ్రామాలతోనే అభివృద్ధి సాధ్యం : డిపిఓ పిలుపు




**సింగరాయకొండ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
స్వచ్ఛ గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఇంటికి స్వచ్ఛ వాతావరణాన్ని నెలకొల్పడం అందరి బాధ్యతగా భావించాలని జిల్లా పంచాయతీ అధికారి ముప్పూరి వెంకటేశ్వర రావు పిలుపు నిచ్చారు. స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మూలగుంట పాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సౌజన్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక వసతులు, పారిశుద్ధం, ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత రంగాల్లో చర్యలు చేపట్టాయని చెప్పారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జయమణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, పచ్చదనం అంశాలపై గ్రామస్తులకు చైతన్యం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లలు వారధిలా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. గ్రామంలో స్వచ్ఛత అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రమేష్‌బాబు, ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు ఎం. శేషగిరి, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## 6వ రోజున దత్త పాదుకాక్షేత్రంలో పూజలు



**అద్దంకి ,సెప్టెంబరు 26 ,ప్రభాతవార్త**
స్థానిక నాగులబండ బజారులోని దత్తపాదుకాక్షేత్రం(దత్తగుడి)లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోభాగంగా శనివారం 6వ రోజున పూజలు నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం



**అద్దంకి , సెప్టెంబరు 27 ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీచక్రసహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 6వ రోజున ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారు గజలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని సందర్శించనున్న మంత్రి



**అద్దంకి , సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఉదయం 10గంటలకు అద్దంకి పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించనున్నట్లు ఆలయ పాలకమండలి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మంత్రికి ఆలయం వద్ద అధికార లాంఛనాలతో పూర్ణకుంభ స్వాగతం పలకనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేణుక అంకమ్మ తల్లి కొలుపులు ప్రారంభం



**బల్లికురవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
మండలంలోని అంబడిపూడి గ్రామంలో రేణుక అంకమ్మ తల్లి కొలుపుల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోని పల్లపు వంశస్థులు ప్రతి ఏటా కొలుపులు మహోత్సవం నిర్వహిస్తుంటారు. ఏడాది ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు, ప్రత్యేక అలంకరణగా అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మూడు రోజులు పాటు కొనసాగే ఈ కొలువుల మహోత్సవంలో ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మొక్కుబడులు చెల్లింపు, అన్న సంతర్పణ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అదే విధంగా పెద్ద అంబడి పూడి గ్రామంలో రజక కులస్తులకు చెందిన రేణుకమ్మ తల్లి కొలుపులు మహోత్సవం కూడా ఘనంగా ఆరంభమైంది. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి ఆయా వంశస్థులు గ్రామాలకు చేరడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## లలిత త్రిపురసుందరీ దేవిగా అలరించిన అమ్మవారు





**బల్లికురవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులను కనువిందు చేశారు. బ్రాహ్మి ముహూర్త సమయంలోనే అమ్మవారి విగ్రహాలకు పంచామృతాభిషేకాల అనంతరం, సువర్ణ శోభితమైన చీరతో లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వేదపండితులు సుధీర్‌శర్మ మాట్లాడుతూ త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఆమెది అని, లక్ష్మీ సరస్వతులు ఇరువైపులా ఉండి విధ్యా, మరులు వీస్తుండగా శ్రీ చక్ర అధిష్టాన శక్తిగా ఆమె కొలువై ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి అనుగ్రహం కోసం మహిళలు సువాసిని పూజలు నిర్వహించారు. విద్యా స్వరూపునిగా, మహాదేవుని వక్షస్థలంపై కూర్చుని వరాలు ఇచ్చే దేవతగా పంచ దశాక్షరి మహామంత్రాది దేవతగా భక్తులు ఆమెను కొలుస్తుంటారు అని సుధీర్ శర్మ వివరించారు. సాయంత్రం వేళ అమ్మవారికి ఐదు రకాల తీపి పదార్థాలను నైవేద్యాలుగా సమర్పించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పెద్దదోర్నాలలో దసరా శోభ

## - శ్రీలలితా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రుల శోభతో భక్తి పారవశ్యంతో కళకళలాడుతుంది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు శోభాయమానమైన శ్రీ లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. పుష్పాలతో బంగారాభరణాలతో అందంగా అలంకరించబడిన అమ్మవారి రూపము భక్తులను ఆధ్యాత్మిక చింతలోనికి నడిపించింది. ఆలయ పూజారి బీదర్ రాంప్రసాద్‌శర్మ ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్ర సమయ దీపారాధనలో పాల్గొన్న భక్తులు జై లలితాంబ నినాదాలతో స్మరించుకున్నారు. ఆలయ అర్చకులు మీదరే రామ్ ప్రసాద్‌శర్మ శ్రీ లలిత సహస్రనామ పారాయణం చేయించారు. పెద్దదోర్నాలలో భక్తి వాతావరణం పరుచుకుంది. దసరా శోభలో లలితాదేవి రూపం భక్తుల మనుసులను దోసెసింది. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం మహిళా భక్తులతో పోటెత్తింది. ఇదే క్రమంలో గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ గుడిలో కూడా ప్రత్యేక పూజలు పురస్కారాలు నిర్వహించారు.

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 26వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవిగా, స్వామి వార్ల అలంకరణ దొనకొండ - ప్రభాతవార్త

7_7.qxd 9/28/2025 12:27 AM Page 1



# స్వచ్ఛతాహి సేవ అందరి బాధ్యత




**వెలిగండ్ల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్వచ్ఛతాహి సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా మండల ప్రజలకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సంస్థలు ముందడుగు వేస్తున్నాయని గ్రామాల్లో ఎస్సీ కాలనీలలో ప్రజలు ఎక్కువగా జీవించే ప్రాంతాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలలో పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించడం గ్రామాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవడం వ్యర్థాలను సక్రమంగా పారవేయటం, శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను సక్రమంగా వర్గీకరించి పారవేయాలని, గ్రామంలో ప్రత్యేక శుభ్రత గురించి ప్రజలు స్వచ్ఛతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని స్వచ్ఛతాహి సేవ ద్వారా ఆరోగ్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యం అందరు చురుకుగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీ కోసం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - తహాశీల్దార్ వాసు



**వెలిగండ్ల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన ఒంగోలు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించబడుతున్న మీ కోసం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతమైన కనిగిరి డివిజన్ ప్రజలకు మరింత చేరువ చేయాలన్న సంకల్పంతో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజాబాబు ఈ నెల 29న కనిగిరి డివిజన్లోని అన్ని శాఖల ఉన్నతాధికారులతో మీ కోసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 29న కనిగిరిలో నిర్వహించబడుతున్న మీ కోసం కార్యక్రమంలో మండల ప్రజలు వారి యొక్క సమస్యలను అర్జీ రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందజేసి తమ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని తహాశీల్దార్ వాసు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**కొనకనమిట్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త**
పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయుసీ నాయకులు కోటేశ్వరరావు కోరారు. స్థానిక గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై.పుల్లమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో పాల్గొనిమాట్లాడారు.సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు.యూనియన్ మండల అధ్యక్షురాలు పుల్లమ్మ మాట్లాడుతూ వేతనాలు పెంచాలని,ముఖ్యంగా ఉద్యోగ భద్రతను కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వచ్చే నెల 11,12వ తేదీలలో విజయవాడలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, మధ్యాహ్న భోజన కార్మికులు, స్లీపర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. వేతనాలు నెల నెల అందేలా ప్రభుత్వం చొరువ చూపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోనాయకులు పీవీకొండయ్య,వి.సుబ్బమ్మ,మధ్యాహ్న భోజనకార్మికులు,ఆయాలు పాల్గొన్నారు.

## 29న సంనతూతలపాడులో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో ఈనెల 29న మూల నక్షత్రాన్ని పురష్కరించుకుని చదువుల తల్లి సరస్వతి దేవి అమ్మవారి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం 10గంటల నుండి సామూహిక అక్షరాభ్యాస వేడుకలు జరగనున్నట్లు త్రిపురాంతక స్వామి ఆలయ డైరక్టర్ సన్నమూరి వెంకట సుశీల, సుబ్బనాచారిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ పూజ గురవర్యులు కోదాటి కోటేశ్వరరావుచే చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఈ వేడుకలకు తీసుకొని వచ్చి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాల్సిందిగా వారు కోరారు. ఈ సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతకస్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారి దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకల్లో ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్.వెంకట సుశీల సుబ్బనాచారిలు తెలిపారు.

# పోషకాహారంపై అవగాహన



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
ఐసీడీఎస్ దోర్నాల ప్రాజెక్టు కొర్రపోలు సెక్టార్ పరిధిలోని ఎడవల్లి గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోషకాహార ప్రాముఖ్యత,తల్లిపాలు ప్రాధాన్యం , తల్లులుపిల్లలు ఆరోగ్యం,గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.సూపర్‌వైజర్ అంజమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పొందే పోషకాహారంతో సురక్షితఆరోగ్యం మెరుగు పరుచుకోవాలని సూచించారు. పోషణ్ బి పడాయి బి గురించి, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల సమగ్ర అభివృద్ధికి పౌష్టికాహారం అందించే పక్రియ వివరించారు. ఐటీసీ ప్రధమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకటరావు మాట్లాడుతూ శిశుపోషణ్‌లో పురుషుల యొక్క భాగస్వామ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పేద ముస్లిం యువతికి నిఖా.ఆర్థిక సహాయం అందజేత

### - ఔదార్యాన్ని చాటుకున్న షబానా..



**మార్కాపురం, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త**
నిరుపేద నిరుపేద కుటుంబం.. తండ్రి పక్షవాతంతో అస్వస్థకు గురికాగా,తల్లి కూలీ నాలీ చేసుకుని జీవనం సాగించే ఆ కుటుంబం బిడ్డ వివాహము చేయలేని పరిస్థితుల్లో నేనున్నానంటూ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షబానా ముందుకొచ్చి సొంత బిడ్డగా భావించి నిఖా చేశారు. ఆమె దగ్గరుండి వివాహ తంతు పూర్తి చేయించారు. తన సంపాదనలో దానధర్మాలు చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచిన బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానాను ఔదార్యాన్ని ప్రశంసిస్తున్నారు.మనిషి ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తు అయితే పేదలను ఆర్థికంగా ఆదుకోవడం మరో మరో ఎత్తుగా భావిస్తున్న షబానా ను మార్కాపురం పట్టణంలోని నిరుపేద మైనార్టీ కుటుంబం బిడ్డ వివాహం చేయుటకు ఆర్థిక స్తోమత లేక పలువురుని ఆశ్రయించగా ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న షబానా నేనున్నానంటూ ముందుకు వచ్చారు.పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పేద యువతి నిఖా సొంత ఖర్చులతో చేయించారుఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ తండ్రి పక్షవాతంతో ,తల్లి కూలికి వెళ్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి అండగా నేను నా వంతు ఆర్థిక సహాయంతో నిఖా చేయడం ఆనందంగా ఉందన్నారు.తన బిడ్డకు నిఖా చేసిన ఆదుకున్న బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షబానా కు యువతి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓణీ ఫంక్షన్‌లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు



**కనిగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
కనిగిరి ఐదో వార్డు చింతలపాలెం ఎస్సీ పాలెంలో కరాటపురాజు కుమార్తె ఓణీల ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కనిగిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, షేక్ రిజ్వాన్, షేక్ ఇస్మాయిల్, తిరుపాలు, వెన్న శ్రీనివాసులు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని కరాటపు రాజు కుటుంబాన్ని అభినందించారు. వారి హాజరుతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా, సందడిగా కొనసాగింది.

## జగనన్న కాలనీల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

### - అసెంబ్లీలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఘాటైన విమర్శ



**కనిగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం సమస్యలను అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘాటుగా ప్రస్తావించారు. గూడులేని పేదలకు ఇల్లు ఇస్తామని వైసీపీ ప్రభుత్వం చెప్పి ఒక్క సెంట్ స్థలానికి పరిమితం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి, కనీసం 3 సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు ఇప్పటికీ లబ్దిదారులకు అందించలేదని, వాటిని బ్యాంకులకు తాకట్టు పెట్టి, ఇళ్లను ఇవ్వకుండా నెలవారీ కంతు వసూళ్లు చేయడం దారుణమని విమర్శించారు. జగనన్న కాలనీలు ఊరికి దూరంగా ఉండి వర్షం వస్తే చెరువుల్లా మారిపోతున్నాయని, పిల్లలు ఈతకొట్టే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దూరంగా వచ్చిన కాలనీలను రద్దు చేసి, పేదలకు 3 సెంట్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. రైతుల వద్ద తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి మూడు రెట్లు ఎక్కువగా ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా సుమారు 18 కోట్ల రూపాయలు దోచుకున్నారని తెలిపారు. కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సీఎస్‌పురం, పీసీపల్లి మండలాల్లో ల్యాండ్ లెవలింగ్‌కి మాత్రమే ఖర్చు చేసి ఇళ్ల నిర్మించలేదని ఎత్తిచూపారు. జ్యోతిరావు పూలే స్కూల్ స్థలానికి నీటి కుంటలున్నాయని చెబుతూ, అదే కుంటలో ఇళ్ల స్థలాలు కేటాయించడాన్ని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు 1 సెంట్ ఇస్తూ, తామే 3 సెంట్లలో ఇళ్లు కట్టుకోవడం దారుమణమన్నారు. హనుమంతునిపాడు మండలంలో ఎస్సీలకు కేటాయించిన పట్టాలపై రూ.15లక్షలు ఖర్చు చేసి అదే పట్టాలను వైసీపీ ప్రభుత్వం ఇచ్చిందని గతంలో హౌసింగ్ ఏఈ రూ.30వేల లంచం తీసుకొని ప్రజలను మోసం చేశాడని పేర్కొన్నారు. ఇలాంటి అవకతవకలపై అధికారులపై, పాలకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న బిజేపి నాయకులు



**రాచర్ల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
మండలంలోని అక్కపల్లి గ్రామానికి చెందిన కుప్పాల రవిచంద్ర శ్రీవిద్య దంపతుల చిన్నారుల కేశఖండన కార్యక్రమం శనివారం నిర్వహించగా గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పగడాల రంగస్వామి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుప్పాల రవిచంద్ర, శ్రీవిద్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు బిజెపి సభ్యులు ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో

### అమ్మవారు భక్తులకు దర్శనం



**రాచర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రాచర్లలోని శ్రీ పట్టాభి రామస్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల లో భాగంగా శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కట్ట సతీష్‌శర్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## సంతనూతలపాడులో నాలుగో రోజుకు చేరుకున్న దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని గంగా పార్వతి సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి జరుగుతున్న దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు శనివారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలోఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నవి. నాలుగో రోజున శనివారం నానడు లలిత పరమేశ్వరి దేవి అవతారంలో పార్వతి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆనాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీ లక్ష్మి, మద్దిరాల అంజమ్మ, నీలం చిన్న, సన్నమూరి వెంకట సుశీల, పాలేటి పద్మ, గుంటూరు రంగనాయకులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగ్‌లతో తీర్చిదిద్దారు. శనివారం నాడు సంతనూతలపాడు మండలం మన్నంవారిపాలెం గ్రామానికి చెందిన గొట్టిముక్కల శేషం రాజు, బొడ్డు వెంకటరావు, నల్లూరి రవీంద్రలు ఉభయ దాతలుగా పూజలో కూర్చున్నారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. శివ పార్వతిలను ప్రత్యేక అలంకరణలతో ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ తీర్చిదిద్దారు. సంతనూతలపాడులోని అంకాలమ్మ తల్లి దేవస్థానం, విద్యుత్ కార్యాలయం సమీపంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆవుల వారి బజార్ నందు ఈ దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## శ్రీ గజలక్ష్మీ దేవి అలంకారంలో

### దర్శనమిచ్చిన అమ్మవారు



**కంభం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు శనివారం కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ కోటా సత్యమాంబ దేవి అమ్మవారు శ్రీ మీనాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో

## భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యర్రగొండపాలెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త**
దసరా నవరాత్రులలో భాగంగా య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణతో శనివారం అమ్మవారు భక్తులను కనువిందు చేశారు. శరన్నవరాత్రులలో భాగంగా దేవాలయంలో ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహింస్తున్నారు. పూజారి రెంటచింతల శ్రీరామచంద్రమూర్తి నేతృత్వంలో ఉదయం సాయంత్రం అమ్మవారిని నయనానందకరంగా అలంకరించి పూజలు జరుపుతున్నారు.ఈ పూజలలో భక్తులు దంపత సమేతంగా ఉదయం సాయంత్రం పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు.అధ్యక్షులు కొత్తమాసు ఆనంత వెంకట సుబ్రమణ్యం,ప్రధాన కార్యదర్శి చీదేళ్ళ సుభ్రమణ్యం,కోశాధికారి చలువాది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మీదేవిగా త్రిముఖ దుర్గాదేవి



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా శనివారం ఆరవనాడు శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు శ్రీ గజలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో త్రిముఖ దుర్గాదేవి, భర్గులేశ్వర, కాలభైరవ, నగరేశ్వర ఆలయాల్లో పూజలు నిర్వహించగా ఆలయ ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామ్ సుందర్ రాజుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాదం సమకూర్చారు. కాగా మండల కేంద్రమైన సీఎస్‌పురంలో రాచూరి పెద్దమ్మ అమ్మవారు శ్రీలలితా త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

**నాగులుప్పలపాడు గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వద్ద దసరా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని 10 కేజీలు వెండి పట్టీలతోఅమ్మవారిని అలంకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.**

**నాగులుప్పలపాడు - ప్రభాతవార్త**



# లింగారెడ్డిపల్లిలో రైతులకు యూరియా పంపిణీ




**కనిగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో శనివారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, ఏడీఏ షేక్ జైనులాబ్దిన్ రైతులకు యూరియా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతులకు ఎరువులు సమయానుకూలంగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు

### - ఎస్సై మాధవరావు




**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరిత్య చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై కే.మాధవరావు హెచ్చరించారు. కనిగిరి- వేములపాడు అడ్డరోడ్డు నందు శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పెండింగ్ ఫైన్లను చెల్లించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహన చోదకులకు సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

8_8.qxd 9/28/2025 12:28 AM Page 1



# ఎమ్మెల్యే బాలకృష్ణ పెద్ద సైకో

**- వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు వెన్నా శివకృష్ణారెడ్డి**



**మార్కాపురం,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

మాజీ సీఎం జగన్ సైకో అనడం ఎమ్మెల్యే బాలకృష్ణయే పెద్ద సైకో అని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు వెన్నా శివకృష్ణారెడ్డి విమర్శించారు. కార్యకర్తలపైనే చేయి చేసుకుంటూ పెద్ద సైకోగా మారిన బాలకృష్ణ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎక్కడదన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలు సభ్య సమావేశానికి సిగ్గుచేటు అన్నారు. తెలుగుజాతిని దేశంలో వినిపించేలాగా చేసిన మహానుభావుడు నందమూరి తారక రామారావు కడుపున పుట్టి ఇంత నీచ సంస్కృతికి దిగజారుతావని అనుకోలేదన్నారు. మీకు కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా పద్మభూషణ్ అవార్డు తో సత్కరించుందో అర్థం కావట్లేదని, మన దేశంలో మెంటల్ సర్టిఫికేట్ ఉన్న వ్యక్తి కి పద్మభూషణ్ ఇస్తారేమో మీ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు మీరు ప్రవర్తిస్తున్నారన్నారు. మీరు చేసిన వ్యాఖ్యలు మీ నియోజకవర్గ ప్రజలు సిగ్గుపడేలాగా ఉన్నాయ న్నారు. మీలాంటి మానసిక రోగులు ఇంకొకసారి ఇలాంటి వాక్యాలు చేస్తే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎక్కడ తిరగనివ్వరని, మీరు అసెంబ్లీలో కనిపించిన తీరుచూస్తుంటే మందు తాగి వచ్చి తలపై కళ్ళ జోడు పెట్టడం, చొక్కా గుండీలు విప్పి కనీసం స్పీకర్ అని గౌరవ ఇవ్వకుండా సంబోధించడం సినిమాషూటింగ్‌కి వచ్చినట్టు ఉండడం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. మీ మానసిక స్థితి మెరుగుపడాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాం. మీ మానసిక రుగ్మతకు మా నాయకుడు ఉచితంగా ఎర్రగడ్డ వంటి హాస్పిటల్ లో చికిత్స చేయిస్తారనీ, ఇంకోసారి మా నాయకుడి జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు





**మార్కాపురం,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త**

సెప్టెంబర్ 27పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతవారంరోజులుగా మార్కాపురం పట్టణంలో ప్రతి ప్రాంతాన్ని తనిఖీలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు దసరా పండుగా నేపథ్యంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి పలుసూచనలు చేశారు. అసంఘిక కార్యకలాపాలకు పాల్పడి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మట్కా, జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. మత్తు పదార్థాలు సరపరా చేసే వారిపై వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పట్టణంలోనిబస్టాండ్, లాడ్జీలు ,వాహనలు తనిఖీలు చేసి సీఐ సుబ్బారావు అనుమానిత వ్యక్తులను విచారించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లోపట్టణ, రూరల్ ఎస్సైలు సైదులు, అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన పీడీ జోసఫ్ కుమార్



**ముండ్లమూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరక్టర్ గంగవరపుజోసఫ్ కుమార్ పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా మొదటిగా శంకరాపురం గ్రామపంచాయతీ నందు పల్లె పుష్కరిణి ద్వారా చెరువు గట్లను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, చెట్ల పెంపకం, ఒంటి కార్యక్రమాలను చూపడతారని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని సూచించడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి పీడీని సన్మానించడం జరిగింది. అనంతరం అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2000 మొక్కలు నాటడానికి గుర్తించిన రోడ్లను మారెళ్ల గ్రామ పంచాయతీ నందు పరిశీలించడం జరిగింది. చివరిగా వేముల బండ గ్రామ పంచాయతీ నందు రమణారెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రెయిన్‌పనులను పరిశీలించడం జరిగింది. త్వరగా పనులను పూర్తి చేయాలని, ఇంటిలో వాడిన వాటర్ మొత్తం మ్యాజిక్ డ్రైవింగ్‌లోకి వచ్చే విధంగా పైపులు కనెక్ట్ చేయాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ చిమ్మిలి కోటేశ్వరమ్మకి సూచించడం జరిగింది. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీకి 25 ఎస్ఓఎస్కే పిట్స్ పూర్తి చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులను ఈ నెలాఖరు లోపల పూర్తి చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎఫ్ఏసీ అబ్దుల్‌రహీం, ఈసీశివరామకృష్ణ, టీఏలు భారతి, నాగార్జున, శ్రీనివాసులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మండల మహాసభ



**ముండ్లమూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముండ్లమూరు మండల రెండవ మహాసభ జి.సత్యం అధ్యక్షతన శంకరాపురం గ్రామంలో జరిగింది. ఈ మహాసభను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఇన్సూ రెన్స్ విధి విధానాలు మార్చడంతో రైతులే నగదు చెల్లించేలా మార్పులు చేశారని పీపీపీ పద్ధతిలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి చేస్తామని అధానికి 2 లక్షల నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లను ఇచ్చిందని గత నెలలోనే 5 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల ఎఫ్‌సీఐ గోడౌన్లను అదానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, బి.హనుమంతరావు, వి.ఆంజనేయులు, ఎర్రయ్య, తిరుపతిరావు, మీరావలి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అరకు యాత్రలో ఎస్వీఆర్ స్కూల్ టీంఎం



**దర్శి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

దర్శి పట్టణం పరిధిలోని ఎస్వీఆర్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు , ప్రభుత్వ ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి-2 బి రమాదేవి తదితరులు యాత్రలో పాల్గొన్నారు. అరకు వాలీ కి సమీపంలో మాదగడ దగ్గర ధింసా నృత్యం చేస్తున్న దర్శి టీచర్స్ ఎస్వీఆర్ స్కూల్ టీచర్స్, అన్నవరం, సింహాచలం, కైలాస గిరి, బొర్రా గుహలు, చాపరాతి జలపాతం, గిరిజన మ్యూజియం, మొదలగు వాటిని సందర్శించారు. అనంతరం అక్కడ జరుగుతున్నటువంటి నృత్యాన్ని తిలకించడం జరిగింది.

# గిరిజన, ఎస్సీ రైతులకు శిక్షణ తరగతులు




**దర్శి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గిరిజన రైతులకు, షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎస్సీ రైతులకు మినుము పంట సాగుపై శిక్షణా కార్యక్రమాన్ని కేవీకే కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను గిరిజన రైతులకు, షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎస్సీ రైతుల అభ్యున్నతికి తోడ్పడాలనే ఉద్దేశంతో దేశంలోని అన్ని కేవీకేల ద్వారా వారికి అవసరమైన శిక్షణ అన్ని అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డి, సేద్య విభాగ నిపుణులు మినుము పంట సాగు యాజమాన్య సస్యరక్షణ మొదలగు యాజమాన్య పద్ధతులను వివరించారు. అదే విధంగా టి.మానస, గృహ విజ్ఞాన నిపుణులు పెరటి తోటల పెంపకం యొక్క ప్రాముఖ్యతను, వాటిలోలభించే పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులకు మినుము రకాలు ఎల్‌బీజీ 884, బీబీజీ -904, 10 రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగన్నపాలెం, అలవలపాడు గ్రామాల ఎస్సీ రైతులు, దొర్నాల మండల పరిధిలోని గిరిజన రైతులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి- ఎస్సై ఎం.మురళి

**- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతి**




**దర్శి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

నేటి యువత విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌ని అంతం చేయాలని దర్శి ఎస్సై ఏం.మురళి అన్నారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర సమరయోధులు భగత్‌సింగ్ 119వ జయంతి సందర్భంగా స్థానిక మాస్టర్ కాలేజీ నందు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అధ్యక్షతన సదస్సుని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిధిగా ఎస్సై ఎం.మురళి పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకి ఎదగాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలు త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల జయంతి సందర్భంగా స్మరించుకోవాలన్నారు. ఆనాటి భగత్ సింగ్ స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగమే నేడు మనం మంచి జీవితాలను అనుభవిస్తున్నామని నేటి విద్యార్థులు సమ సమాజ స్థాపనకు పాటుపడే విధంగా బాధ్యతాయుతంగా భగత్ సింగ్ ఆశయ సాధన కోసం మంచి మార్గంలో నేటి యువత ఉండాలన్నారు. మరో అతిధి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు తాండవ రంగారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బ్రిటీష్ పార్లమెంట్‌పై బాంబు దాడి చేసి ప్రాణాలను తృణపాయంగా ఉరి కంభం ఎక్కిన భగత్‌సింగ్ అమర వీరుడు అని ఆ అమరుడు భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య, మాస్టర్ కాలేజీ యాజమాన్యం నవులూరు సుధాకర్, పోతురాజు ఆంజనేయులు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్.జెసిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన

**- ప్రభుత్వ కళాశాలగా కొనసాగించాలని జెసికి వినతి**



**మార్కాపురం,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త**

పశ్చిమ ప్రాంతం మెడికల్ కళాశాల ప్రైవేట్ నాకు వ్యతిరేకంగా న్యాయవాదులు ఉద్యమ బాట పట్టారు. అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో ప్రభుత్వం మెడికల్ కళాశాల ఆవశ్యకత ఎంతైనా ఉందని భావిస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. వైద్యవిద్య పేదవిద్యార్థులకు అందకుండా చేయడమే ప్రభుత్వ ఆలోచనగా ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల గానే కొనసాగించడం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచిన వారు అవుతారని వారు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి న్యాయవాదులు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు న్యాయవాదులు శనివారం వినతి పత్రం అందజేశారు. నివారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, ఒంగోలు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ధర్నాసి హరిబాబు, కొండెపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు దారా మాధవరావు మార్కాపురం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు భూపని కాశయ్య దర్శి నియోజకవర్గ సుబ్బారెడ్డి, ఎర్రగొండపాలెం లీగల్ సెల్ నియోజవర్గ అధ్యక్షులు ఎం సుబ్బారెడ్డి, మార్కాపూర్ నియోజకవర్గ ఆర్టీఐ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, ఒంగోలుసిటీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ కాకుటూరి సంపత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చావలి రమేష్ బాబురావు, కాకుటూరి బాబు రావు జిల్లా లీగల్ కమిటీ సభ్యులు భీమిరెడ్డి నాగ మల్లేశ్వర రెడ్డి, పెళ్లూరు రామకృష, ధర్నాసి రామా రావు గల్లి చౌడేశ్వర రావు, ఎరువ వెంకటేశ్వర రెడ్డి , ఒంగోలు సిటీ సమాచార హక్కు చట్ట విభాగం ప్రెసిడెంట్ తోట సుధా రాణి, ఒంగోల్ నియోజకవర్గ సమాచార హక్కు చట్టవిభాగం అధ్యక్షులు కే. శేషారెడ్డి ఒంగోలు సిటీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు షేక్ హిదయ్యతుల్లా, హనుమంతునిపాడు ఎం.పి.పి, న్యాయవాది గాయం సావిత్రి , పొదిలి న్యాయవాది గాదె సుజాత, మహిళ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా టీచర్ల విభాగ అధ్యక్షుడిగా కల్లూరి రామిరెడ్డి నియామకం



**పామూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ జిల్లా టీచర్ల విభాగ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా టీచర్ల విభాగ నాయకత్వం ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. కల్లూరి రామిరెడ్డిని ఈ పదవికి నియమించినందుకు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో టీచర్ల విభాగం మరింత బలపడుతుందని, పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కల్లూరి రామిరెడ్డి చురుకుగా కృషి చేస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కల్లూరి రామిరెడ్డికి అభినందనలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో టీచర్ల విభాగం మరింత దృఢంగా ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఒంగోలు పాత మార్కెట్‌లో నిర్మించే జీ4 షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం షాపులు కేటాయించాలి

**- మున్సిపల్ తీర్మానం సవరణ చేసి ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం షాపులు కేటాయించాలి**

**- జాయింట్ కలెక్టర్‌గోపాలకృష్ణకు వినతిపత్రాన్ని అందించిన సుజన్ మాదిగ**



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఒంగోలు పాత మార్కెట్ ఆవరణలో జి 4 షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు ఒంగోలు నగర పాలక సంసథ కౌన్సిల్ తీర్మాణం చేసింది. ఆ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీ సెల్ఫ్ మెల్ఫ్ గ్రూపు మహిళలకు 20 శాతం షాపులు కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. శనివారం ప్రకాశం భవనంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోనంకి కలిసి వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు టౌన్ సర్వే నెంబరు 77లో 0.83 సెంట్ల ఖాళీ స్థలంలో నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ 110 షాపులు నిర్మించేందుకు మున్సిపల్ తీర్మానం జరిగిందని, దీనిలో ఆ పరిసర ప్రాంతాల్లో పాత మార్కెట్‌ని నమ్ముకొని ఎస్సీ, ఎస్టీ, నిరుపేద సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో ఉన్న మహిళలు, చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగించాలని, నూతనంగా నిర్మించే కాంప్లెక్స్‌లలో రిజల్యూషన్ నెంబర్ 380 ద్వారా నూతనంగా 110 షాపులు నిర్మించేందుకు ఈనెల 17వ తేదీన టెండర్ల సమయం తక్కువ రోజులు ఇచ్చి, హడావుడిగా మున్సిపల్ తీర్మానం జరిగిందని, దీనిలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా తీర్మానం చేయటం సహేతుకం కాదని, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్ షిప్, పీపీపీ పద్ధతి నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో ఆయా వర్గాలకు 20శాతం షాపులు కేటాయించేలా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవోలు ఉన్నప్పటికి వాటిని పాలకవర్గం అమలు చేయకపోవడం ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల చిన్న చూపు చూపిస్తున్నారని అర్థమవతుందన్నారు. అలా జరగకుండా నగరపాలక సంస్థ కమీషనర్‌కు మున్సిపల్ జీవోల ప్రకారం కొత్తగా జీ 4 ద్వారా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీ సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపులకు తప్పనిసరిగా, 20 శాతం షాపులు కేటాయించేలా చర్యలు చేపట్టాలని, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తప్పనిసరిగా షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యరకమంలో ఎన్ఎస్ఎంసీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె త్యాగరాజు, ఎంఎస్పీఎస్ నాయకులు పత్రా బంగారం, ఒంగోలు నగర యాదవ జేఏసీ అధ్యక్షులు డి.అప్పారావు, ఎంఎస్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు తేళ్ల జయరాజ్, కత్తి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.


# రీ స్వే అభ్యంతరాలపై గ్రామ సభ



**చిన్నగంజాం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

చిన్నగంజాం మండలంలోని చిన్నగంజాం రెవెన్యూ గ్రామ సచివాలయంలో శనివారం నాడు రీ సర్వే అభ్యంతరాలపై గ్రామ సభ నిర్వహించి రైతుల సమస్యలు తెలుసుకొని వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అని తహసీల్దార్ జె.ప్రభాకరావు రైతులకు వివరంగా తెలియజేసి రీ సర్వే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జె.ప్రభాకర రావు మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా పరిష్కరించాలనే ధ్యేయంగా ఈ రీ సర్వే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రౌండ్ ట్రూథింగ్ జరిగేటప్పుడు రైతులు భూమి మీదకి వచ్చేటప్పుడు రైతుల యొక్క హక్కు పత్రాలు ఆధార్, ఫొటోతో వచ్చి భూ సమస్యలు పరిష్కరించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు, రీ సర్వే డీటీ సుజాత, మండల సర్వేయర్ లోకేష్, దానియేల్, వీఆర్వో, ఆమంచి, సత్యనారాయణ, వీఆర్వోలు, వీఎస్, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యర్రగొండపాలెం,సెప్టెంబర్27,ప్రభాతవార్త**

దసరా నవరాత్రులలో భాగంగా య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరిదేవి అలంకరణతో శనివారం అమ్మవారు భక్తులను కనువిందు చేశారు. శరన్నవరాత్రులలో భాగంగా దేవాలయంలో ఉత్సవాలను నిర్వాహకులుఘనంగా నిర్వహిస్తున్నారు. పూజారి రెంటచింతల శ్రీరామచంద్రమూర్తి నేతృత్వంలో ఉదయం సాయంత్రం అమ్మవారిని నయనానందకరంగా అలంకరించి పూజలు జరుపుతున్నారు. ఈ పూజలలో భక్తులు దంపత సమేతంగా ఉదయం సాయంత్రం పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అధ్యక్షులు కొత్తమాసు ఆనంత వెంకట సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చీదేళ్ళ సుబ్రమణ్యం, కోశాధికారి చలువాది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల ఆరో రోజు

# కాత్యాయనీ దేవి అలంకరణలో దివ్య దర్శనం





**మార్కాపురం, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని పదో వార్డులో విజయ థియేటర్ సమీపాన వెలసిన కలియుగ ఆరాధ్య దైవం, కోరికలు తీర్చే అమ్మవారు పెద్దమ్మ శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఆరో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. దేవస్థాన ప్రధాన అర్చకులు పోచంబొట్ల ఉదయ్ కిరణ్ శర్మ, అప్పలాచార్యుల ఆధ్వర్యంలో విశేషపూజలు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించబడ్డాయి. శరన్నవరాత్రుల ప్రారంభం నుండి ప్రతిరోజూ కనకదుర్గాదేవి, బాల త్రిపురసుందరిదేవి, అన్నపూర్ణాదేవి, వైష్ణవి మాత, రాజారాజేశ్వరి దేవి అవతారాలలో ప్రత్యేక అలంకరణాలతో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన వంటి పూజలు భక్తిమయంగా కొనసాగుతున్నాయి. అలయ ప్రాంగణం మొత్తము 'జై దుర్గా మాత' నినాదాలతో మార్మోగిపోతుండగా, అమ్మవారి మాలధారణ ధరించిన భవానీ భక్తులు, కీర్తనలు, నృత్యాలు, పూనకాలు వంటి కార్యక్రమాలు భక్తులను మంత్రిముగ్ధులను చేశాయి. స్థానిక మహిళలు సంప్రదాయబద్ధంగాకుంకుమార్చనలు నిర్వహించగా, సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు పాటలు, నృత్యాలు, శ్లోకాలు, కోలాటాలతో అమ్మవారిని ఆరాధించగా, పెద్దల సహకారంతో నిర్వహించిన పోటీలు సజావుగా సాగాయి. అన్నీ ఏర్పాట్లు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శ్రద్ధగా చేయబడ్డాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పానీయం, ప్రసాదం, దర్శన వ్యవస్థ అందుబాటులో ఉంచారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో భక్తిభావపూరితంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు చదలవాడ అల్లూరి రెడ్డి, కార్యదర్శి భోదనపు వెంకటరెడ్డి, కోశాధికారి పబ్బిశెట్టి ఆదినారాయణ, గురుభవానులు మేడా రంగ సత్యనారాయణ, దాసరి హరిబాబు తదితరుల పర్యవేక్షణ లో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, విశేష పూజలు నిర్వహించబడుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ వారు కోరుతున్నారు

## శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో వల్లూరమ్మ



**టంగుటూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగింది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు.

## దసరా ఉత్సవాల 6వ రోజు

## లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు మహాదర్శనం





**కనిగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలోని దత్తపీఠంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం నవరాత్రి ఉత్సవాల 6వ రోజు కావడంతో భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూజలతో అలంకరించి, ఉదయం ద్రోణాదుల వీరయ్య- విజయలక్ష్మి పండిట్ దంపతుల చేత పుష్పార్చన జరగగా , సాయంత్రం భీమవరపు శ్రీనివాసులు, రమణయ్య, చింతలపూడి వెంకటేశ్వర్లు- జయలక్ష్మి దంపతుల చేత శ్రీచక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ, లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం నిర్వహించారు. దత్త పీఠం ప్రతి రోజు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ మేళతాళాలు, భక్తి సాంస్కృతిక కార్యక్రమాలతో సూర్వాంగ సుందరంగా అలంకరించబడుతోందని నిర్వాహకులు సాగర్ దత్త తెలిపారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.

## కనకదుర్గమ్మ కటాక్షం ప్రజలకు చేకూరాలని దద్దాల ప్రార్థన





**కనిగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

దసరా మహోత్సవాల సందర్భంగా భక్తుల సందోహం మధ్య కనకదుర్గ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరి సంపదలు, సుఖసంతోషాలు పొందాలని, అభివృద్ధి జరగాలని ప్రార్థించాను అని తెలిపారు. ఆలయ అర్చకులు దద్దాల నారాయణయాదవ్ కుటుంబానికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో సైకం ఏడుకొండలు రెడ్డి, అశోక్‌రెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిలకచర్ల, యడవల్లి గ్రామాల్లో డిజిటల్ సర్వే




**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.వెంకట రమణ, మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్‌లు శనివారం చిలకచర్ల, యడవల్లి గ్రామాల్లో శనివారం డిజిటల్ క్రాప్ సర్వేను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ఈ పంట నమోదు ఈ నెలాఖరికి గ్రామాలలో సాగులో ఉన్న ప్రతి పైరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది.

28-9Pg5 9th_28-9Pg5.qxd 9/27/2025 10:30 PM Page 1





పాల ఉత్పత్తి పెంచేందుకు రష్యా కొత్త టెక్నాలజీ

# ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక

**మాస్కో, సెప్టెంబరు 27:** పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే లక్ష్యంతో రష్యాకు చెందిన 'నీరో' అనే సంస్థ సరికొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. ఆవుల మెదడులో నేరుగా న్యూరో ఇంప్లాంట్లను (బ్రెయిన్ చిప్స్) అమర్చి, వాటి ద్వారా పాల దిగుబడిని నియంత్రించేందుకు ప్రయోగాలు ప్రారంభించింది. రష్యాలోని స్వెర్డ్‌లోవ్స్క్ ప్రాంతంలో ఇప్పటికే ఐదు ఆవులపై ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రక్రియలో, ఆవు తల వెనుక భాగంలో ఒక స్టిమ్యులేటర్‌ను అమర్చి, దాని నుంచి వచ్చే ఎలక్ట్రోడ్లను మెదడులోని కీలక భాగాలకు అనుసంధానిస్తారు. ఈ చిప్స్ ద్వారా విద్యుత్ సంకేతాలను పంపి ఆవుల ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వ్యవస్థలను నియంత్రించవచ్చని నీరో సంస్థ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు, ఒక ఆవుకు ఆకలి మందగిస్తే, ఈ సిస్టమ్ ద్వారా మెదడును ఉత్తేజపరిచి తిరిగి ఆకలి పెరిగేలా చేయవచ్చు. శస్త్రచికిత్స సమయంలో ఆవులు స్పృహలోనే ఉన్నాయని, ప్రక్రియ తర్వాత ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా తిరిగి తమ పనుల్లో నిమగ్నమయ్యాయని తేలింది.వేదించింది. పాడి పరిశ్రమలో ఉత్పత్తిని పెంచడానికి ఉన్న మార్గాలన్నీ ఇప్పటికే వాడుకలో ఉన్నాయని, తమ న్యూరోఇంప్లాంట్ టెక్నాలజీ ఈ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని నీరో ఇన్వెస్టర్ అలెక్సీ మరిజా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టెక్నాలజీతో తమకు మార్కెట్లో బలమైన పోటీనిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ చిప్స్‌ను మెరుగుపరిచే పనిలో ఉన్నామని, త్వరలోనే వీటిని వాణిజ్యపరంగా మార్కెట్లోకి విడుదల చేస్తామని కంపెనీ తెలిపింది. అయితే, నీరో సంస్థ ప్రయోగాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్టెప్పీ అగ్రికల్చరల్ హోల్డింగ్ జనరల్ డైరెక్టర్ ఆండ్రీ నెడుజ్కో ఈ టెక్నాలజీని విమర్శించారు. ఈ ఇంప్లాంట్ల వల్ల జంతువుల ఆరోగ్యానికి అనవసరమైన ముప్పు వాటిల్లుతుందని, పైగా వీటి ధర చాలా ఎక్కువగా ఉండటం వల్ల లాభదాయకం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఈ విమర్శలను నీరో సంస్థ తోసిపుచ్చింది. తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గించే మార్గాలను ఇప్పటికే గుర్తించామని, ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ ఆపరేటింగ్ రూమ్‌లలో ఇంప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించింది.



# పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించనుంది. బిల్లులు, విధాన విషయాలను మరింత క్షుణ్ణంగా, లోతుగా పరిశీలించేలా అధ్యయనం చేసేందుకు ప్రస్తుతమున్న ఏడాది పదవీకాలాన్ని రెండు సంవత్సరాలుకు పెంచాలని మోడీ ప్రభుత్వం పరిశీలిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఆయా కమిటీల పదవీ కాలం ఈ నెలలో ముగుస్తున్నందున ఈ అంశాన్ని ప్రాధాన్యత ఏర్పడింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తన పార్టీతో విభేదాల నేపథ్యంలో మోడీ సర్కార్ చర్య రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. గత ఏడాది సెప్టెంబర్ 26న విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ థరూర్ నియమితులైన విషయం తెలిసిందే. ప్రభుత్వ వర్గాల సమాచారం, ఛైర్మన్‌గా శశిథరూర్‌ను కొనసాగించడంతోపాటు, పదవీ కాలాన్ని రెండేళ్లకు పెంచనున్నారు. ప్రస్తుతం 24 స్టాండింగ్ కమిటీలున్నాయి. ఒక్కొక్క కమిటీలో 31 మంది సభ్యులు, వీరిలో లోక్‌సభ నుండి 21 మంది, రాజ్యసభ నుండి 10 మంది ఉన్నారు. ప్రతి కమిటీ ఒక నిర్దిష్ట మంత్రిత్వ శాఖ లేదా విభాగం కార్యకలాపాలు, బడ్జెట్‌లు, విధానాలను పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీలను లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ నామినేట్ చేస్తారు. అయితే రాజకీయ పార్టీల నుండి వచ్చిన నామినేషన్ల ఆధారంగా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రతి సంవత్సరం స్టాండింగ్ కమిటీలను పునర్నిర్మిస్తారు. ప్యానెల్స్‌లో కొత్త సభ్యుల ప్రవేశం తరచుగా కొనసాగింపుకు అంతరాయంకలిగిస్తుంది. ఇటువంటి సవాళ్ల దృష్ట్యా బిల్లులు,నివేదికలు,సమస్యల లోతైన పరిశీలనకు వీలుగా కమిటీ పదవీకాలాన్ని పొడి గించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మాది అంతా హైబ్రిడ్ పాలన.. ఆర్మీ, పౌర పాలన చెరిసగం

## రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు

**కరాచి, సెప్టెంబరు 27:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, మానవ హక్కుల విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, తమ దేశంలోని పాలనా వ్యవస్థను గట్టిగా సమర్థించుకుంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా మాట్లాడుతూ తమ దేశంలో సైన్యం, పౌర ప్రభుత్వం కలిసి పనిచేసే 'హైబ్రిడ్ మోడల్' పాలనను సమర్థించారు. అంతేకాకుండా అమెరికా పాలనా వ్యవస్థను 'డీప్ స్టేట్' అంటూ విమర్శించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌లో అమె రికాలో పర్యటించిన సందర్భంలో రక్షణ మంత్రి వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'పాకిస్థాన్‌లో సైన్యం, పౌర నాయకులు అధికా రాన్ని పంచుకుంటారు. కానీ అసలైన అధికారం సైన్యం చేతిలోనే ఉంటుంది కదా? రక్షణ మంత్రిగా మీరు ఆర్మీ చీఫ్‌కు జవాబుదారీగా ఉంటారు. మీ కంటే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ శక్తిమంతుడు కాదా?' అని మీడియా ప్రతినిధి మెహదీ హసన్ సూటిగా ప్రశ్నించారు. ఈ వాదనను ఖ్వాజా ఆసిఫ్ తోసిపుచ్చారు. 'అలా ఏమీ లేదు. నేను రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వాడిని' అని ఆయన బదులిచ్చారు. అమెరికాలో రక్షణ మంత్రి అక్కడి సైనిక జనరల్స్‌ను తొలగించే అధికారం కలిగి ఉంటారని, కానీ పాకిస్థాన్‌లో ఆ పరిస్థితి లేదని జర్నలిస్ట్ గుర్తు చేయగా ఆసిఫ్ ఘాటుగా స్పందించారు. "అమెరికాలో భిన్నమైన వ్యవస్థ ఉంది. దానిని 'డీప్ స్టేట్ అంటారు' అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌లో అధికారం ఎవరి చేతిలో ఉందని పదేపదే ప్రశ్నించగా తమది 'హైబ్రిడ్' వ్యవస్థ అని ఆసిఫ్ సమాధాన మిచ్చారు. దేశంలో నిర్ణయాలన్నీ ఏకాభిప్రాయంతోనే తీసుకుంటామని, ఒకరి మాటే చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. దేశ ఆర్థిక, పాలనాపరమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ హైబ్రిడ్ విధానం ఒక ఆచరణాత్మక అవసరమని ఆయన గతంలోనూ అభిప్రాయపడ్డారు. దేశంలో సైన్యం ప్రభావం ఎక్కువగా కనిపించడానికి గత సైనిక పాలకులే కారణమని ఆయన పేర్కొన్నారు.

# ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టానికి ఎంట్రన్స్ విరుద్ధం



## సుప్రీం కోర్టును ఆశ్రయించిన 11 యేళ్ల బాలుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సర్వోన్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఎలాంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించరాదని విద్యాహక్కు చట్టం స్పష్టంగా చెబుతోందని పిటిషన్‌లో గుర్తుచేశాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. మరోవైపు, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి 2020) ప్రకారం ఈ సీఎం శ్రీ పాఠశాలలను ప్రత్యేక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. అయినప్పటికీ, విద్యాహక్కు చట్టంలోని ప్రాథమిక నిబంధనలను ఈ పాఠశాలలు కూడా పాటించాల్సిందేనని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు త్వరలో విచారణ చేపట్టే అవకాశం ఉంది.

గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా?

# ఈ పొరబాటు చేయొద్దు

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** విదేశాల నుంచి వచ్చిన వారు అమెరికాలో శాశ్వత నివాసం పొందేందుకు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటుంటారు. ఆ సమయంలో చేసే ఒక చిన్న పొరబాటు దరఖాస్తు తిరస్కరణకు దారి తీయొచ్చని అగ్రరాజ్య వలస సేవల విభాగం తాజాగా హెచ్చరిక చేసింది. అమెరికాలో శాశ్వత నివాసానికి ఉద్దేశించిన గ్రీన్‌కార్డు కోసం ఐ-485 దరఖాస్తును పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే అందులోని పార్ట్-9లో అడిగిన ప్రశ్నలకు చాలా మంది సమాధానాలు ఇవ్వడం లేదని వలసల విభాగం వెల్లడించింది. దాని వల్ల దరఖాస్తు తిరస్కరణకు గురికావచ్చని లేదా ఆ ప్రక్రియ ఆలస్యం కావొచ్చని హెచ్చరించింది. ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా యేటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీచేసేందుకు వీలుంటుంది. గ్రీన్‌కార్డు పొందే ప్రక్రియలో ఐ-485 దరఖాస్తుకు ఆమోదం లభించడం అత్యంత కీలకమైనదిగా భావిస్తారు. ఒక కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. అలాగే చట్టపరంగా అమెరికాకు వచ్చామని నిరూపించే పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం, వైద్య పరీక్షల రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది.




**అక్టోబరు 20 నుంచి గ్రీన్‌కార్డు టెస్టింగ్‌లో మార్పులు:** ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన విధానాల్లో మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రీన్ కార్డులు పొందాలనుకునేవారిని పరీక్షించే ప్రక్రియలో మార్పులు ఉంటాయని, అక్టోబరు 20నుంచి అవి అమలులోకి వస్తాయని అమెరికా ప్రభుత్వం తాజాగా నోటిఫై చేసింది. కొన్ని అదనపు అంశాలను పరిగణనలోకి తీసుకోనుంది. 'అమెరికా విలువలను పూర్తిగా స్వీకరించేవారికి మాత్రమే గ్రీన్‌కార్డును కేటాయించాలన్నదే మా విధానం. దానిని నిర్ధారించేందుకే ఈ మార్పులు' అని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి వెల్లడించారు. యుఎస్ చరిత్ర, ప్రభుత్వం గురించి దరఖాస్తుదారుడి అవగాహనను పరీక్షిస్తారు. సరైన నైతిక ప్రవర్తన కలిగి ఉన్నారా? అని టెస్ట్ చేయనున్నారు. మొత్తం 20 ప్రశ్నల్లో 12 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మరణించిన వ్యక్తుల ఖాతాల సెటిల్‌మెంట్

# 15రోజుల్లోపు చేయాల్సిందే..

## వాణిజ్యబ్యాంకులకు ఆర్బీఐ ఆదేశాలు

**ముంబయి, సెప్టెంబరు 27:** మరణించిన వారి ఖాతాలను 15 రోజుల్లోనే సెటిల్‌చేయాలని ఆర్‌బిఐ కొత్త ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం దేశంలోని వాణిజ్యబ్యాంకుల్లోను, ప్రైవేటు బ్యాంకుల్లోను మరణించిన వ్యక్తుల పేరిట ఉన్న ఖాతాల్లో సొమ్మును వారి వారసులుగా సూచించినవారికి లేదా సంరక్షకులకు తగిన ఆధారపత్రాలుచూపించి బదలాయించడం వస్తోంది. ఇపుడు అదే లావాదేవీని 15 రోజుల్లోపు పూర్తిచేయాలని సూచించింది. 15 లక్షలవరకూ ఉన్న డిపాజిట్లను వారి నామినీలకు సులువైన పద్ధతిలో బదలాయించాలి. సహకార బ్యాంకులకు అయితే ఈపరిమితిని రూ.5 లక్షలకు మాత్రమేనిర్ణయించింది. డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాలు, డిపాజిట్ లాకర్లు, సేఫ్ కస్టడీలో ఉన్న ఆభరణాలను నిర్దిష్టమైన మార్గదర్శకాలను అనుసరించి జాప్యం నివారిస్తూ బదిలీ చేయాలని సూచించింది. ఏకీకృత డాక్యుమెంటేషన్‌ను ఈసారి సూచించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంముగింపునుంచే ఈ సూత్రాలు అమలుకావాలనిసూచించింది. నామినీ లేకుండా ఉన్న డిపాజిట్లు సర్వైవర్‌షిప్ క్లాజ్ లేదా విల్లు, వంటివి కోర్టు ఆర్డర్లు లేని పక్షంలో బ్యాంకులు ఈక్లెయిమ్‌లను డెత్ సర్టిఫికేట్; క్లెయిమ్ వ్యక్తి అధీకృత గుర్తింపు తోపాటు ఇండెమ్నిటి బాండ్, ఇతర వారసులుంటే నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు అందచేయాల్సి ఉంటుంది. వారసత్వ సర్టిఫికేట్ లేదా స్వతంత్ర వ్యక్తి డిక్లరేషన్ ఉండాలని సూచించింది. బ్యాంకులు థర్డ్‌పార్టీ స్యూరిటీ బాండ్లను ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించకూడదని సూచించింది. అన్ని డిపాజిట్లు అందుకున్న తర్వాత వాణిజ్య బ్యాంకులు,సహకార ప్రైవేటు బ్యాంకులు మొత్తం 15రోజుల్లోపు సెటిల్‌చేయాలని ఆదేశించింది. ఇక లాకర్లు, సేఫ్‌కస్టడీలో ఉన్న ఆభరణాలకు సంబంధించి బ్యాంకులు క్లెయిమ్‌చేసే వ్యక్తులను సంప్రదించి 15రోజుల్లోపు పరిష్కరించాలని సూచించింది. జాప్యం జరిగితే బ్యాంక్‌రేట్ ప్రకారం సాలీనా నాలుగుశాతం చొప్పున డిపాజిట్లకు చెల్లించాలి. రోజుకు ఐదువేల రూపాయలు లాకర్లు,సేఫ్‌కస్టడీ ఉత్పత్తులపైనా చెల్లించాలి. బ్యాంకులు 2026 మార్చి 31కంటే ముందే ఈ మార్గదర్శకాలు వెంటనే అమలుకు తీసుకురావాలనిసూచించింది.



# దక్షిణ అమెరికాకు రాహుల్ గాంధీ

## బ్రెజిల్, కొలంబియా దేశాలలో పర్యటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దక్షిణ అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆయన నాలుగు దేశాలలోని రాజకీయ నాయకులు, యూనివర్శిటీ విద్యార్థులు, వ్యాపార దిగ్గజాలతో సమావేశం కానున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి పవన్ ఖేరా తన 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. కాంగ్రెస్ వర్గాల ప్రకారం, రాహుల్ గాంధీ బ్రెజిల్, కొలంబియాలో పర్యటిస్తారు. ఆయా ప్రాంతాల్లోని యూనివర్శిటీ విద్యార్థులతో సమావేశమవుతారు. ఆయా దేశాల అధ్యక్షులు, సీనియర్ నేతలతో భేటీ అయి, ప్రజాస్వామ్య, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో భారత్ వాణిజ్యం, భాగస్వామ్యాల



ను వైవిధ్యపరచడానికి ప్రయత్నిస్తున్నందున అవకాశాలను అన్వేషించడానికి రాహుల్ గాంధీ పారిశ్రామిక వేత్తలతోనూ సమావేశం కానున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. భారత్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే వాణిజ్యం, సాంకేతికత, పరస్పర సహకారం తదితర వాటికి రాహుల్ పర్యటన కొత్త మార్గాలను తెరుస్తుందని పార్టీ అభిప్రాయపడింది.

# సంక్షిప్తంగా..

## బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ వచ్చేనెల భారత్ రాక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ వచ్చే నెల రెండో వారంలో భారత్‌లో తన తొలి అధికారిక పర్యటన చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూలైలో రెండు దేశాలు చారిత్రాత్మక సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం (సెటా)పై సంతకం చేసిన తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. మూడేళ్లకుపైగా చర్చలు సాగిన దరిమిలా కుదిరిన ఈ ఒప్పందంలో భారత్-యుకె మధ్య ద్వైపా క్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 120 అమెరికా బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం 2026 నుంచి అమలులోకి వస్తుందని భావిస్తున్నారు. బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ తన పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్యం, సాంకేతిక, రక్షణ రంగాలపై చర్చించనున్నారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఇరు దేశాలు ముందడుగు వేస్తున్నాయి.

## అరాచకాలకు పాల్పడితే ఉపేక్షించం: సిఎం యోగి

**లక్నో, సెప్టెంబరు 27 :** ఉత్తరప్రదేశ్‌లో పలువురు 'ఐ లవ్ మహమ్మద్' ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు. అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం. మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు



పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం అని యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగి అన్నారు.

# మీ కంపెనీలో ఆమెను వెంటనే తీసేయండి..

## లీసా మొనాకోపై మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఆ సంస్థలో గ్లోబల్ అఫైర్స్ హెడ్‌గా పనిచేస్తున్న లీసా మొనాకోను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లీసా మొనాకో ఒక అవినీతిపరురాలని, ఆమె అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పు అని ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం నుంచి మైక్రోసాఫ్ట్ కీలక కాంట్రాక్టులు పొందుతోంది. అలాంటి సంస్థలో ఉన్న లీసాకు అత్యంత సున్నితమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. ఆమెను అస్సలు నమ్మలేమని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా, తాను ఇప్పటికే మొనాకోకు ఉన్న భద్రతా అనుమతులను రద్దు చేశానని, ప్రభుత్వ కార్యాలయాల్లోకి ఆమె ప్రవేశాన్ని నిషేధించానని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది మే నెలలోనే లీసా మొనాకో మైక్రోసాఫ్ట్‌లో చేరారు. అంతకు ముందు ఆమె జో బైడెన్ ప్రభుత్వంలో 39వ డిప్యూటీ అటార్నీ జనరల్‌గా అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ కింద పనిచేశారు. బైడెన్ యంత్రాంగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించడమే ప్రస్తుతం ట్రంప్ ఆగ్రహానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వారాంతపు నాయకుడిని కాదు: ఉదయనిధి స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమిళ స్టార్ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్‌పై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదంటూ విజయ్‌ని ఉద్దే



శిస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కాగా విజయ్ ప్రతి శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేను వారంలో దాదాపు ఐదు రోజులు అధికారిక పర్యటనలతో బిజీగా ఉంటాను. ఆదివారాల్లో కూడా పర్యటిస్తాను. కొందరిలా శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదని అన్నారు.

## బాక్సర్ మేరీకోమ్ ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

**ఫరీదాబాద్(హర్యానా), సెప్టెంబరు 27:** భారత ఒలింపిక్ మెడలిస్టు బాక్సర్ మేరికోమ్ ఇంట్లో దొంగతనం జరిగింది. తనకు ఫరీదాబాద్‌లో ఉన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దొంగతనం జరిగిందని ఆమె పోలీసులకు ఫిరానయదు చేసింది. టివి ఇతర విలువైన వస్తువులు తస్కరించుకుపోయారని ఆమె చెప్పింది. తాను ప్రస్తుతం ఆ ఇంట్లో లేనని, తనవాళ్లు కూడా ఎవరూలేని సమయం చూసి దొంగతనం చేసారని, సిసిటివి ఫుటేజ్‌లో దొంగతలు టివి ఇతర వస్తువులు తీసుకుపోతున్నట్లు కనిపిం చిందన్నారు. నా ఇంటికి పొరుగుననే ఉన్న వారు మొత్తం సమాచారం ఇచ్చారని ఈనెల 24వ తేదీ ఈదొంగతనం జరిగిందని పోలీ సులకు ఫిర్యాదు చేసారు. ఆరుసార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ టైటిల్ కైవసం చేసుకన్న మేరికోమ్ మొట్ట మొదటి భారత మహిళా బాక్సర్‌గా నిలిచింది. ఐదుసార్లు ఆసియా ఛాంపియన్‌గాను 2014 ఏసియన్ గేమ్స్‌లో మొదటిసారి గోల్డ్ మెడల్ సాధించింది. 2012 ఒలింపిక్స్‌లో రజతపతకం సాధించిన ఈమెను 18 ఏళ్ల వయసులోనే ఆమె అమెరికా పెన్సిల్వేనియా ప్రాంతంలోని స్క్రాంటన్‌లో జరిగిన ప్రపంచ మీట్‌కు హాజరయింది.

# వలసలకట్టడికి బ్రిటన్‌లో కొత్త డిజిటల్ ఐడి స్కీం



**లండన్,సెప్టెంబరు 27:** యూకే ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ అక్రమ వలసలను అరికట్టడానికి కొత్తప్రక్రియను ప్రారంభిస్తున్నారు. జాతీయ పౌరులతో పాటు దేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఉచితంగా డిజిటల్ ఐడీ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఈ కొత్త గుర్తింపు కార్డు ఫోన్లలో డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఈచర్య అక్రమవలసలను అడ్డుకో వడంతోపాటు పన్ను పరిధిలోకిరాని ఆర్థిక కార్యకలాపాలు కూడా తగ్గిస్తుందని వెల్లడించింది. ఇది ఆరోగ్య, శిశు సంక్షేమ పథకాలతో పాటు ఇతర సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయనుంది. ఈఐడీని అన్నిసందర్భాల్లో చూపించాల్సిన అవసరంఉండదని స్పష్టం చేసింది.

# 'అనంత శస్త్ర' క్షిపణుల కొనుగోలుకు టెండర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పాకిస్తాన్, చైనా సరిహద్దుల వెంట రక్షణ స్వావలంబన, భద్రత పెంపుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా భారత్ సైన్యం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనంత శస్త్ర ఉపరితలం నుండి గగనతలానికి (సర్ఫేస్ టు ఎయిర్) ప్రయోగించే క్షి పణి వ్యవస్థల కోసం 56 రెజిమెంట్ల కొనుగోలుకు టెండర్ జారీ చేసింది. ఈ వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దుల వద్ద వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయ నున్నాయి. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ 'అనంత శస్త్ర' క్షి పణి వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీనిని కొనుగోలు చేసేందుకు సైన్యం ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)కు టెండర్ జారీ చేసినట్టు రక్షణ



అధికారులు తెలిపారు. ఈ క్షి పణి వ్యవస్థను గతంలో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ వ్యవస్థగా పిలిచేవారని చెప్పారు. ఈ ప్రాజెక్టు దాదాపు రూ.30 వేల కోట్ల విలువ కలిగి ఉంటుందన్నారు. భారత సైన్యంలోని ఆర్మీ, ఎయిర్ డిఫెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. గత మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ కొనుగోలు మండలి ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఆమోదం లభించిన తర్వాత, ఈ 'అనంత శస్త్ర' వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో మోహరించనున్నారు.

## వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు: లడఖ్ డిజిపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టారన్న ఆరోపణలతో సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న అరెస్టు జోధ్‌పుర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయన అరెస్ట్ నేపథ్యంలో తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వాంగ్‌చుక్‌కు దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు పాక్‌తో పాటు మన పొరుగుదేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డిజిపి ఎస్‌డి సింగ్ జామ్వాల్ తెలిపారు. లేహ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిజిపి మాట్లాడుతూ పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి ఒకరితో వాంగ్‌చుక్ సం



బంధాలు ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని వివరించారు. అంతేకాదు పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి వాంగ్‌చుక్ హాజరైనట్లు కూడా తేలింది.

28-09pg6exHMNWJQE 10_28-09pg6exHMNWJQE.qxd 9/27/2025 10:34 PM Page 1



## ఎన్నికల హామీలపై వెనకడుగు లేదు



**సచివాలయం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమం హామీల అమలు, విజన్ 2047 లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం పాలన దూసుకెళ్తున్నదని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ... శాసనసభ సమావేశాల్లో రోజుకొక కీలక అంశాలపై సవివరంగా ముఖ్యమంత్రి మాట్లాడడం హర్షించదగ్గ విషయమన్నారు. మొదటిసారి ఎమ్మెల్యేలమైన తమకే కాదు అనుభవం ఉన్న వారికి కూడా వారిలోతైన అవగాహన పై ఆశ్చర్యకరంగా ఉంది. ఇంకో వైపు బురద చల్లడమే లక్ష్యంగా కూటమిని రెచ్చగొట్టడమే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి పెట్టుకుంటున్నట్లు ఉన్నారు. ఎక్కడో బెంగళూరు లేదా తాడేపల్లిలో కూర్చొని చెప్పకుండా శాసనసభకు రావాలి, ఇదిలా ఉంటే, శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్యేలు కూటమిని రెచ్చగొట్టాలి, చర్చ జరగకుండా మళ్లించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉన్నారు. ఒక ముఖ్యమంత్రిని కుప్పం ఎమ్మెల్యే అని ఎంఎల్సీ రమేష్ యాదవ్ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. జగన్మోహనరెడ్డికి పులివెందుల ఎమ్మెల్యే అనే హోదా తప్పితే ఏమీ లేదు. ఆయనను పులివెందుల ఎమ్మెల్యే అనడంలో ఏ తప్పులేదు. ఒక సభా నాయకుణ్ని ఇలా అవమానకరంగా మాట్లాడడం సరికాదు. మొన్న వ్యవసాయ రంగంపై సీఎం మాట్లాడినప్పుడు వ్యవసాయంపై ఆయన లోతైన అవగాహన చూసి ఆశ్చర్యపోయాము. సభ అయిపోయిన తర్వాత పవన్ కల్యాణ్ తమతో మాట్లాడుతూ... ఆయనని ఐటి మ్యాన్ అని అంటారు గానీ ఆయన వ్యవసాయ రంగంలో చేసిన సేవలకు అంత గుర్తింపు రాలేదు అని అన్నారు.

## జిఎస్‌టి తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చేపడుతున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. దసరా నుంచి దీపావళి వరకూ నెల రోజుల పాటు జిఎస్‌టిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. తేదీల వారీ కార్యాచరణను వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ బాబు.ఎ వివరించారు.

### డయేరియా వ్యాప్తిపై చర్యలు

డయేరియా, జీర్ణశయాంతర (జిఐ) వ్యాధులు వ్యాప్తి కాకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. డయేరియా, జీర్ణశయాంతర వంటి కేసులు నమోదైన వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తి కంటైన్మెంట్ చేసి, ఫుడ్ స్టాల్స్‌ను నిలిపివేయాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. ఇటీవల గుంటూరు, విజయవాడల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యేల గళం

● రసవత్తరంగా క్వశ్చన్, జీరో అవర్లు ● నియోజకవర్గ సమస్యలు ప్రస్తావన ● మంత్రుల సమాధానాలు

### శాసనసభ సమావేశాలు



**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో రసవత్తరంగా క్వశ్చన్, జీరో అవర్లు కొనసాగాయి. వర్షాకాల సమావేశాలు శనివారం చివరి రోజు కావడంతో అత్యధికంగా ఎమ్మెల్యేలకు స్పీకరు అయ్యన్న పాత్రుడు సభలో మాట్లాడటానికి అవకాశం కల్పించారు. కోనసీమ ప్రాంతాల్లోని తీర ప్రాంత నియోజక వర్గాలు ఓఎన్జీసీ, గెయిల్ కార్యకలాపాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. శాసనసభ జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ 60 పంచాయితీల్లో భూగర్భ జలాలు ఉప్పుగా మారాయన్నారు. భూమి కుంగుతోంది. డ్రైన్లు పొంగుతున్నాయి. కొబ్బరిచెట్లు చనిపోతున్నాయని పేర్కొన్నారు. ఆయా సంస్థలు పట్టించుకోవడం లేదని, సీఎస్ఆర్ నిధులు రూ.కోటి కూడా జిల్లాలో ఖర్చుపెట్టే పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయనంతో వీటిని అరికట్టాలని కోరారు.

పి.గన్నవరం, రాజోలు, అమలాపురం నియోజక వర్గాల్లో ఓఎన్జీసీ, గెయిల్ డ్రిల్లింగ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై రోగాలు వస్తున్నాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యన్నారాయణ తెలిపారు. భారీ వాహనాలతో రోడ్డు వంతెనలు దెబ్బతిన్నట్లు చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని, గ్యాస్ తవ్వకాలపై ఒక పాలసీ తయారు చేసి సూచన చేయాలని కోరారు. భూమి కుంగుతోందనే అంశంపై సాంకేతిక అధ్యయనం ఏమైనా చేశారా? లేనిపక్షంలో అధ్యయనం కోసం ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

పి.గన్నవరం జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గెయిల్, ఓఎన్జీసి గ్యాస్ లీకేజీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కంపెనీల వల్ల స్థానిక ప్రజలకు ఎటువంటి ఉపయోగమూ లేదని, ప్రమాదాల్లో మాత్రం చనిపోతున్నారని అన్నారు. 2014లో గ్యాస్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని గెయిల్ ప్రకటించిందని, ఇప్పటి వరకూ ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

వీటిపై మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ పి.గన్నవరంలో తాటిపాక ఏడుగురు ఉద్యోగులు ఉంటే వారిలో ఆరుగురు ఎపికి చెందిన వారేనన్నారు. కోనసీమ తాటిపాకలో 67 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఉన్నారని, వారందరూ కూడా ఏపీ వారేనని, స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో 18 గ్రామాలు కలిపారని, వాటిల్లో సదుపాయాల కల్పన లేదని వివరించారు. మంచినీరు సదుపాయం కల్పించాల్సి ఉందని చెప్పారు. ఇక్కడ సదుపాయాల కోసం అమృత్ ఫేజ్1 కింద 22 కోట్లు, ఫేజ్2 కింద రూ.33 కోట్లు మొత్తం రూ.55 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించామని వివరించారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ అమృత్‌లో రూ.33.50 కోట్లతో పనులు చేపడతామని అన్నారు. డిసెంబర్ 31లోపల పూర్తి చేస్తామని చెప్పారు.

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకులో వేసవిలో మంచినీటి సమస్య ఉందని, అమృత్‌లో భాగంగా గోదావరి గ్రిడ్‌లో పనులు చేపట్టేందుకు రూ.118 కోట్లకు అనుమతి వచ్చిందని అన్నారు. దీనిపై టెండర్లు ఇప్పటి వరకూ పూర్తి కాలేదని పేర్కొన్నారు. గోదావరి గ్రిడ్ ప్రాజెక్టు పనులు ఒక ఏజెన్సీకి ఇస్తున్నారా వేర్వేరు ఏజెన్సీలకు ఇస్తున్నారా తెలపాలని కోరారు. ఈ పనుల వల్ల మున్సిపాలిటీ మీద ఎటువంటి భారం పడుతుందో కూడా చెప్పాలని కోరారు. మున్సిపాలిటీ నుండి ఏమైనా చెల్లించాల్సి ఉంటుందా అనే విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. దీనిపై మున్సిపల్ మంత్రి నారాయణ మాట్లాడుతూ తణుకు, నిడదవోలు, నర్సాపురం, భీమవరం, ఆకివీడు మంచినీటి సరఫరా అమృత్2లో పెట్టామని అన్నారు. తణుకులో రావాటర్‌కు రూ.38 కోట్లు, 65 కిలోమీటర్ల పైపులైన్లు, 4009 ఇళ్లకు కనెక్షన్లకు రూ.80.11 కోట్లు ఖర్చవుతాయని తెలిపారు. దీనిపై కేబినెట్‌లో ఆమోదించి 2027 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పనుల అనంతరం రోడ్లను రిస్టోరేషన్ చేస్తామని అన్నారు. రాబోయే 30 సంవత్సరాలకు ప్రజల పెరుగుదలను అంచనా బట్టి ఎస్టిమేషన్లు వేస్తామని వివరించారు. అలాగే ప్రస్తుతం మనిషికి 75 లీటర్లు సరఫరా చేస్తున్నామని, భవిష్యత్‌లో 135 లీటర్ల నీటిని సరఫరా చేసేలా చూస్తామని తెలిపారు.

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో నవోదయ స్కూలు నిర్మించాలని కోరారు.

అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఐదు నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, వాటిల్లో మూడు అసెంబ్లీలూ ఎస్‌సి రిజర్వుడు అన్నారు. అక్కడ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మచిలీపట్నం, కెఆర్‌పురం, అనపర్తి పాలిటెక్నిక్‌కు అనుమతి వచ్చినా గత ప్రభుత్వం భూములు ఇవ్వలేదని, సొంత భవనాలూ లేవని తెలిపారు. వీటిని బడ్జెట్, ఎంపిలాడ్స్, సిఎస్ఆర్ ద్వారా భవనాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నవోదయ స్కూళ్ల అంశం కేంద్రం పరిధిలో ఉందని, దీనిపై కేంద్ర మంత్రితో మాట్లాడి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కోనసీమలోనూ డిగ్రీ కళాశాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. పాలిటెక్నిక్ ఏర్పాటుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అయితే పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం 70 శాతం మాత్రమే ఉందని, మార్కెట్ అనుబంధం కోర్సులు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, దీనివల్ల ప్రవేశాలు పెరుగుతాయని తెలిపారు.

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో కోర్టులకు శాశ్వత భవనం లేదని, ఆర్అండ్‌బి భవనంలో నడుపుతున్నారని, అది కూడా శిథిలమైందని అన్నారు. రికార్డులు భద్రపరిచే చోట కూడా ఇబ్బందిగా ఉందని చెప్పారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు మాట్లాడుతూ యూనివర్శిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని తెలిపారు. ఎస్‌వి యూనివర్శిటీ విసి రామకృష్ణారెడ్డి అరాచకాలకు దిగి బెదిరింపులకు దిగారని అన్నారు. కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు చేశారని అన్నారు. 100 కంప్యూటర్లు చోరీ అయితే ఫిర్యాదుపై ఎటువంటి చర్యలూ లేవని తెలిపారు. విసి వాహనాలను విహారయాత్రకు వాడుకున్నారని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అన్ని అంశాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా నేషనల్ లా స్కూల్సు ఏర్పాటు చేస్తున్నారని, అమరావతిలోనూ ఒక లా స్కూలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్ధసారధి తదితరులు పలు అంశాలను లేవనెత్తారు. నేటి సభలో ఉప సభాపతి కనుమూరి రామకృష్ణంరాజు ఆయా సందర్భాల్లో సభ్యులను చలోక్తులతో నవ్వించారు.

## వైసిపి అధికారంలోకి రావాలంటే గ్రామ కమిటీలదే పూర్తి బాధ్యత



మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సదుం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే గ్రామ కమిటీలదే పూర్తి బాధ్యత అని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో వైసిపి పుంగనూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. అదేవిధంగా గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ వారు చేసిన దౌర్జన్యాలు, అక్రమాలపై పార్టీ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అందులో నమోదు చేయాలని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వాటన్నిటిపై విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీపైన రాష్ట్రంలో వ్యతిరేకత ఉందని చెప్పారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ కేసులో ఇరికించారన్నారు. మిథున్ రెడ్డి జైలు నుంచి వచ్చాక విజయవాడ నుంచి పార్టీ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ వారితోనే రాబోయే ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నియోజకవర్గ సమన్వయకర్తలు భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ మంత్రి నారాయణస్వామి, మాజీ ఎంపీ ఎన్ రెడ్డప్ప, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, కృష్ణమూర్తి, కొండవీటి నాగభూషణం, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, తితిదే మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, వైఎస్ఆర్సిపి పుంగనూరు నియోజకవర్గం సమన్వయకర్తలు అనీషా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ భరత్, వైసిపి సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ విభాగాల అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల మరణానంతరం ప్రయోజనం రూ.9 లక్షలకు పెంపు

● వైద్య సహాయం రూ.2.50 లక్షలకు పెంపు
● అక్టోబర్ 1 నుండే అమలు ● రాష్ట్ర బార్ కౌన్సిల్ తీర్మానం

**విజయవాడ క్రైం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** న్యాయవాదుల మరణానంతరం వారి వారసులకిచ్చే ప్రయోజనాలను రూ.6 లక్షల నుండి 9 లక్షలకు పెంచుతూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశమైంది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా న్యాయవాదులకు సంబంధించిన సంక్షేమ ప్రయోజనాలను పెంచుతూ తీర్మానం చేశారు. ఈ ప్రయోజనాలు అక్టోబరు 1 నుండి అమల్లోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. వైద్య సహాయం గతంలో ఉన్న లక్షా 50 వేల నుండి రూ.2,50లక్షలకు పెంచుతూ తీర్మానం చేసింది. వీటిని న్యాయవాదులకు, వారి జీవిత భాగస్వాములకు చెల్లిస్తారని తెలిపారు. అదనంగా బార్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని న్యాయవాదులకు దేశంలోనే అత్యధిక స్థాయిలో సంక్షేమ సాయం అందచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. వీటిలో న్యాయవాదుల మరణానంతర ప్రయోజనం రూ.9 లక్షలకు, వైద్య సహాయం 2.50లక్షలకు, రాష్ట్ర ప్రభుత్వ మాచింగ్ గ్రాంట్ రూ.4 లక్షలకు, ప్రమాదవశాత్తు మరణం జరిగితే రూ.5 లక్షలను బార్ కౌన్సిల్ నిధుల నుండి చెల్లిస్తారు. మొత్తం కలిపి రూ.20.50 లక్షల సంక్షేమ ప్రయోజనాలు న్యాయవాదుల సమాజానికి అందుబాటులోకి రానున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోనే ఏ ఇతర బార్ కౌన్సిల్ తన న్యాయవాదులకు ఇంతటి విశాలమైన ఆర్థిక సహాయం అందించడం లేదని బార్ కౌన్సిల్ అధ్యక్షులు నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

## భారత్ ప్రపంచానికి మార్కెట్ కాదు విశ్వానికే మాస్టర్

బిఎస్ఎన్ఎల్ రజతోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని



**విజయవాడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాచార సాంకేతిక వ్యవస్థలో ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు అద్భుత ఫలితాలను సాధిస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు విజయవాడలో బిఎస్ఎన్ఎల్ రజతోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. బిఎస్ఎన్ఎల్ ప్రారంభంలో చాలా అద్భుతంగా తన సేవలను అందించిందని, అలాంటి బిఎస్ఎన్ఎల్ సంస్థను 2004-14 మధ్య కాలంలో 2జి స్కామ్స్‌తో బిఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల బారిన పడిందన్నారు. 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక ప్రణాళిక బద్ధంగా దేశాన్ని డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి వ్యూహాత్మక కార్యక్రమాలతో అనేక మైలురాళ్లను దాటడమే కాకుండా బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావటానికి దోహదపడ్డాయన్నారు.

ప్రపంచంలోని 197 దేశాల్లో 4జీ టెక్నాలజీని స్వీడన్, ఫిన్లాండ్, చైనా, సౌత్ కొరియా లాంటి నాలుగు దేశాల్లో మాత్రమే మొబైల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తుండగా మనది ఐదవ దేశం కాగా నాయకుల దృఢ సంకల్పంతోనే ఇది సాధ్యమైందన్నారు. 10 నెలల్లో లక్ష టవర్లు ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. బిఎస్ఎన్ఎల్ కూడా టవర్ల సంఖ్య పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. అలాగే బిఎస్ఎన్ఎల్‌ని మళ్ళీ లాభాల బాటలోకి తీసుకొస్తామని, భారత్ ప్రపంచానికి మార్కెట్ కాదు మనమే మాస్టర్లుగా అవ్వబోతున్నామని, భారత దేశమంటే ప్రవాహంలో కలిసే ఒక జలధార కాదు, ప్రవాహాన్ని మార్చే ఒక మహా సముద్రం అని తెలియజేసే విధంగా కృషి చేస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు.

### సమాచార సాంకేతిక విప్లవం: రాష్ట్ర మంత్రి సత్యకుమార్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ మన చేతిలో ఉంటే మనం ప్రపంచాన్ని చుట్టి రావడానికి అవకాశం ఉందన్నారు. మన పిల్లలు ఏ విషయం మీదైనా జ్ఞాన సంపాదన చేసుకోవడానికి, రైతు తాను పండించిన పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకోవడానికి అవకాశం ఉందని, అదే విధంగా ఉత్పత్తులను గాని, చేనేత వస్త్రాలు గాని, లేదా మన చేతి వృత్తుల వారు తయారు చేసిన ఉత్పత్తుల్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారం చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్ నెట్ కలిగిన దేశంగా భారత్ గుర్తింపు పొందిందని తెలిపారు.



## కుక్కల దాడిలో 30 మేకలు మృతి

### కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం జౌకుపల్లిలో ఘటన

**బ్రహ్మంగారిమఠం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** బ్రహ్మంగారిమఠం మండలంలో పలుగురాళ్ళ పల్లి పంచాయితీ జౌకుపల్లి గ్రామంలో రాత్రివేళ మేకల దొడ్డిలో కుక్కలు పడి 30 మేకలు పిల్లలను కొరికి చంపేయడం జరిగింది. వివరాల్లోకెళితే జౌకుపల్లిలో నివాసం ఉంటున్న జాల ప్రసాద్, జాల జ్యోతి దంపతులు మేకలు కాసుకుంటూనే జీవనం సాగించేవారని, శుక్రవారం జాల ప్రసాద్‌కు జ్వరం రావడంతో ఇంటిలో నిద్రించగా, దీంతో రాత్రి మేకల దొడ్డిలో కుక్కలు పడి సుమారు 30 మేక పిల్లలను కొరికి చంపేశాయని ఆవేదన చెందారు. జీవనోపాధి కోల్పోయామని, లక్షలలో అప్పులు అయ్యాయని, ఇక బతుకుతెరువు కోసం ఏమి చేయాలో అర్థం కాలేదు అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వారిని చూసి గ్రామస్తులు అందరూ కన్నీరు పెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సామాన్య భక్తులకే పెద్దపీట

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శనివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మీషాలు ఇతర అధికారులతో కలిసి సామాన్య భక్తులకు ఏ విధంగా దర్శనమవుతుందో తెలుసుకోవడానికి పర్యవేక్షించారు. శనివారం వారిద్దరూ సామాన్య భక్తుల్లాగా నడుచుకుంటూ అంతరాలయం, శివాలయం, మహామండపం, లిఫ్ట్ మార్గం, అన్నదానం, ప్రసాదం తయారు చేసే ప్రాంతాలతో పాటు కనకదుర్గా నగర్, ప్రసాదం కౌంటర్లు, రథం సెంటర్, వినాయక టెంపుల్, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించారు. ఈ క్రమంలో కొంత మంది అనధికారికంగా లిఫ్ట్ మార్గం ద్వారా దర్శనాలకు తీసుకెళ్తున్నారనే సమాచారం రావడంతో ఆ మార్గాన్ని వారు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేశారు. అన్నదానం జరిగే ప్రదేశం వద్ద భక్తులను ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రసాదం క్యూలైన్లను పరిశీలించి అక్కడి సిబ్బందికి భక్తులు ఎంతో వ్యయప్రయాసలతో అమ్మవారి దర్శనం చేసుకొని కిందకు వచ్చి ప్రసాదం కోసం అక్కడకు వస్తారని, వారితో మర్యాదగా వ్యవహరించాలని, సంయమనం పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎస్పి గంగాధర్, పశ్చిమ జోన్ ఏడిసిపి రామకృష్ణ, ఏసిపి దుర్గారావు, సిఐ గురుప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, సిపి రాజశేఖరబాబు



## కాత్యాయని అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.

ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు చేశారు.

## కోనసీమలో కాలుష్యంపై నివేదిక తెప్పిస్తాం

\- మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఓఎన్జీసీ, గెయిల్ కార్యకలాపాలతో భూమి కుంగిపోవడం, సముద్రంలోకి నీరు వెళ్ళకుండా మురుగు డ్రైన్లు పొంగుతుండటం, కాలుష్యం, సీఎస్ఆర్ నిధులు సరిగ్గా ఖర్చు చేయకపోవడం లాంటి సమస్యలు సభ దృష్టికి వచ్చాయి. అధికారులను పంపి వివరాలు తెప్పిస్తాం. నిజమని తేలితే ఆయా సంస్థలపై చర్యలు తీసుకుంటాం' అని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి మాట్లాడారు. గెయిల్ ఇండియా లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో అఖిత భారత స్థాయిలో నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓఎన్జీసీ నియామక విధానం ప్రకారం



ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ రిజర్వేషన్లు తప్ప స్థానికులకు ఉద్యోగాలు రిజర్వు చేయడానికి ఎలాంటి నిబంధన లేదని పేర్కొన్నారు. పి.గన్నవరంలోని తాటిపాక ఫేజ్. రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ సెక్షన్‌లో ఉద్యోగాలు, స్థానికులకు దక్కిన ప్రాధాన్యం వివరాలు వెల్లడించారు.

## శ్రీకాళహస్తిలో రిటైర్డ్ సీజే ఎన్‌వి రమణ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. శనివారం ఆయన కుటుంబ సభ్యులతో రాగా దక్షిణగోపురం వద్ద వేదపండితుల వేద మంత్రాలతో ఆలయ మర్యాదలతో ఎఇఓ మోహన్ సారధ్యంలో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఎఇఓ మోహన్ సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. వేదపండితులు శాస్త్రోక్తంగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించిన మంత్రాలను పఠిస్తుండగా పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం, వేదాశీర్వచనాలు అందించారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఆలయ ఎఇఓ విద్యాసాగర్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, ఎపిఆర్ఓ రవి, స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస్ నాయక్, బేబీరాణి, పర్యవేక్షకులు రవిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కాగా మధ్యప్రదేశ్ డెప్యూటీ ముఖ్యమంత్రి రాజేంద్రశుక్ల కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు.



జ్యోతి ప్రజ్వలనతో పర్యాటక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

# పర్యాటకానికి పూర్వ వైభవం

● పారిశ్రామిక హోదా కల్పించాం ● టూరిజంతోనే దేశాభివృద్ధి ● సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగమే దేశాల ఆర్థిక వ్యవస్థను శాసిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించిన చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ టూరిజం ద్వారా ట్రాన్స్ఫర్మేషన్ తీసుకురావాలన్న లక్ష్యంతో టూరిజం డే నిర్వహించుకుంటున్నామన్నారు. గతంలో పర్యాటకం అంటే దేవాలయాలకు వెళ్ళి రావడమేనన్నారు. 2.6 ట్రిలియన్ డాలర్ల ఆదాయం పర్యాటకంపై ఆయా దేశాలకు వస్తోంది. వాటితో పోలిస్తే భారత్‌లో పర్యాటక రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయి. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు పారిశ్రామిక హోదా కల్పించామన్నారు. పర్యాటకం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయాన్ని, ఉపాధిని, ఉద్యోగాలను సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఒక్క ఇజమే నిలిచి ఉంటుంది. అది టూరిజం మాత్రమే నన్నారు. పర్యాటకం కోసం భారతీయులు ఇతర దేశాలకు వెళుతున్నారు. కానీ మనకు ఉన్నన్ని పర్యాటక ప్రదేశాలు ఇంక ఎక్కడా లేవు సరికొత్త విధానాలతో ఏపీ పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు.

### 15 నెలల్లోనే రూ.10,644 కోట్ల పెట్టుబడులు

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల కాలంలోనే రూ.10,644 కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట పర్యాటక ప్రాజెక్టులు, సూర్యలంక బీచ్ అభివృద్ధి, అన్నవరం, అహోబిలం, సింహాచలం దేవాలయాల అభివృద్ధి, బొర్రా గుహలు, నాగార్జున సాగర్ అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి మాట్లాడుతూ విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, తిరుపతి, అమరావతి, గండికోట, శ్రీశైలం ఈ ఏడు ప్రాంతాలను టూరిజం పాలసీలో భాగంగా టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఈ రంగంలో 105 ఎంఓయులను ఇప్పటికే చేసుకున్నామని, దీని ద్వారా రూ.10వేల కోట్లకుపైగా పెట్టుబడులు రానున్నాయన్నారు. పీపీపీ పద్ధతిలో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వివరించారు.

టూరిజం శాఖ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ఇండస్ట్రీ హోదా టూరిజంకు ఇవ్వడం వల్ల ఈ రంగం మరింత వృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రపంచ, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. ముందుగా టూరిజం కార్వాన్ వాహనాల శ్రేణిని సీఎం చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే కేరళ రాష్ట్రంలోని హౌస్ బోట్ ఆపరేటర్స్‌తో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. స్వదేశీ దర్శన్ 2.0 స్కీం ఫౌండేషన్ స్టోన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం పాలసీ ఆపరేషన్ గైడ్ లైన్స్ ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. బాపట్ల గోల్డెన్ శాండ్ బీచ్‌ను సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్‌ను కూడా విడుదల చేశారు. అనంతరం అరకు పాడేరు, అస్సేల్ మెట్ట విశాఖపట్నం, కోనసీమలోని మలికిపురంలలోని హోం స్టే యజమానులతో వర్చువల్‌గా మాట్లాడారు. చివరగా రాష్ట్ర పర్యాటక ఎక్సలెన్స్ అవార్డులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి. స్వామి, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్విని, ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, స్టేక్ హోల్డర్లు, అధికారులు, అవార్డు గ్రహీతలు, నగరవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డిఏలైనా ఇవ్వాలి

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు కోరారు. దసరా పండుగ సందర్భంగా దసరా కానుకగా కనీసం రెండు డిఏ లైనా ప్రకటిస్తే ఉద్యోగుల్లో అసంతృప్తి కొంతవరకైనా తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ గత ప్రభుత్వంలో రివర్స్ పిఆర్సి, ఉద్యోగులకు రావలసిన వేల కోట్లు బకాయిలు గురించి గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతి ఇచ్చి కూటమి ప్రభుత్వం రావడానికి ఉద్యోగులు కృషి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులు ఐఆర్ ప్రకటిస్తారని ఎంతో ఆశపడ్డారని గుర్తు చేశారు.కానీ ఇప్పటివరకు ఐఆర్, సంగతి పక్కన పెడితే కనీసం నాలుగు పెండింగ్ డిఏలు ఉన్న ఇప్పటివరకు సుమారు 20 క్యాబినెట్ సమావేశాలు జరిగితే ప్రతి కేబినెట్‌లో ఉద్యోగులకు సంబంధించి డిఏలు, ఐఆర్, పిఆర్సి కమిషన్, పెండింగ్ బకాయిలు గురించి చర్చిస్తారని ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూశారు కానీ ఇప్పటివరకు ఉద్యోగులకు సంబంధించి కనీసం చర్చించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. కనీసం దసరా పండుగ సందర్భంగానైనా ఉద్యోగులకు కనీసం రెండు డీఏలు చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు విజ్ఞప్తి చేశారు.

## కృష్ణా మిల్క్ యూనియన్‌లో అక్రమాలపై విచారణ

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

● అసెంబ్లీలో మంత్రి అచ్చెనాయుడు వెల్లడి ● శైవ ఆలయాల్లో అర్చకుల జీతాలు పెంచాలి ● గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కృష్ణా మిల్క్ యూనియన్‌లో అక్రమాలపై విచారణ జరుపుతున్నామని నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కె.ఆచ్చెనాయుడు శాసనసభలో ప్రకటించారు. శనివారం సభలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ లేవనెత్తిన సమస్యకు స్పందించిన మంత్రి కూటమి ప్రభుత్వం తప్పులు చేసిన వారిని వదిలే ప్రసక్తేలేదు, తప్పు చేసిన వారికి శిక్షతప్పదని స్పష్టం చేసారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ శాసనసభలో మాట్లాడుతూ కృష్ణామిల్క్ యూనియన్‌లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, గత అసెంబ్లీ సమావేశాల్లో తాను సభ దృష్టికి తీసుకురావటంతోపాటు, అందుకు సంబందించిన ఆధారాలను సైతం సమర్పించినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ఒక్కరోజు ముందు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి తదనంతరం తనకు రాజకీయాలు సంబంధంలేదని, తనది పాల పార్టీ అంటు ప్రకటించుకున్న చైర్మన్ కృష్ణా మిల్క్ యూనియన్‌లో వైసిపి కార్యకర్తలకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వటంతోపాటు, పాల బూత్‌లు సైతం వైసిపి వారికే ఇచ్చారని ఆరోపించారు. పాల పార్టీ అంటూ వైసిపికి పెద్దపీట వేసిన సదరు చైర్మన్ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తాను టిడిపి అంటూ ప్రచారం చేసుకోవటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసారు. 2024 సంవత్సరంలో పాలక మండలిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో తనకు అనుకూలంగా ఉన్నవారిని నియమించుకోవటం దారుణమన్నారు. బాపులపాడు మండలం వీరవల్లిలో పాల ఉత్పత్తుల కర్మాగారం నిర్మాణంలోనూ, భూముల కొనుగోలులోనూ ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రాలైన ద్రాక్షారామం, భీమేశ్వరాలయం, గుడిమెల్లం తదితర శైవ ఆలయాల్లో ప్రతిరోజూ పంచామృతాభిషేకాలు జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని వారి జీతాలు పెంచి ఆదుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**


కొల్లేరు ప్రాంత సమస్యలపై మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధి సమీక్ష సమావేశం

**విజయవాడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై ఏలూరు జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లా ఎమ్మెల్యేలు, అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్ మంత్రి ఛాంబర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు తమ సమస్యలు తెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగు నీరు, రహదారులు, తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డుపడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని ప్రజలపై మానవీయ కోణంతో పరిశీలించాలని సుప్రీం కోర్ట్ ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ దృష్టికి తీసుకువెళ్లి కోరడం జరిగిందన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మంత్రి పార్థసారధి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అటవీ భూములకు సంబంధించి సరిహద్దుల సమస్య ఉందని, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి సరిహద్దులు నిర్ణయించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములకు సంబంధించి రైతులకు పట్టాలు జారీ చేయాలనీ, వారి భూములలో సాగుచేసుకునేందుకు, బోర్ వెల్స్ వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు అనుమతి మంజూరు చేయాలన్నారు. కొల్లేరు, నూజివీడు నియోజకవర్గంలో అటవీ సమస్య లపై తీసుకుంటున్న చర్యలను అటవీ శాఖాధికారులు సంబంధిత ప్రజలప్రతినిధు లకు తెలియజేయాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరులోని లంక గ్రామాలలోని ప్రజలు త్రాగునీటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొండికోడు రోడ్డు మరమ్మత్తులకు అనుమతి మంజూరు చేయాలనీ కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని 64 నోటిఫైడ్ డ్రైన్ల మరమ్మత్తులకు త్వరితగతిన మంజూరు చేయాలనీ, డ్రైన్లను ప్రతీ ఏటా దేసిల్టింగ్ చేయించాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరులో ప్రస్తుతం ఉన్న నగరవనంకు ప్రత్యామ్నాయంగా వేరే విశాల ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా అటవీ శాఖ వారిని కోరడం జరిగిందని, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ విషయంలో నిర్వాసితులకు అటవీ శాఖ అధికారులకు మధ్య వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వెదురు మొక్కల పెంపకానికి మొక్కలను పంపిణీ చేయవలసిందిగా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని, సదరు సమావేశానికి సమస్యలపై పరిష్కార చర్యలతో కూడిన పూర్తిస్థాయి నివేదికలతో అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ ఉన్నత స్థాయి, జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.


వర్ణమయ పుష్పాలంకరణతో దుర్గమ్మవారి ఆలయం

# శ్రీలలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా భక్తులను శనివారం అనుగ్రహించారు. రాత్రి పది గంటల వరకు దుర్గమ్మవారిని ఒక లక్ష పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 18,358 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు రు.37లక్షల 17,37 ల ఆదాయం వచ్చిందన్నారు. కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, కమీషనర్ రామచంద్రమోహన్ ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలించారు. దుర్గమ్మవారికి శ్రీ ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి, విశాఖపట్నం శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానాల నుండి పట్టువస్త్రాలు అందించారు. శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ఇఓ కె శోభారాణి, ద్వారకా తిరుమల స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎన్‌వివిఎస్ఎన్ మూర్తి శనివారం పట్టువస్త్రాలు ఊరేగింపుగా తీసుకురాగా ఇఓ వికె శీనా నాయక్ మేళతాళాలు మంగళవాయిద్యాలతో వేదమంత్ర పఠనాలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం వారికి వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదాలు, మెమెంటో, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### వైభవంగా నగరోత్సవం

సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. నగర వీధుల్లో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. దుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆధ్యాత్మిక ఆనందంలో భక్తులను ఓలలాడించాయి.

### దుర్గమ్మవారి సేవలో విఐపిలు


దుర్గమ్మవారిని ఎమ్మెల్యేలు బాష్యం ప్రవీణ్, నందమూరి బాలకృష్ణ, కూన రవికుమార్, బత్తుల రామకృష్ణ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, విశాఖ మెట్రో రీజియన్ డెవలెప్‌మెంట్ అథారిటి చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, సింగర్ సునీత తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

శనివారం కృష్ణానదిలో పెరిగిన వరద నీటని కలెక్టర్ లక్ష్మీషా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు జల్లు స్నానాలు మాత్రమే చేయాలని చెప్పారు. వరద వల్ల ఇబ్బంది లేకుండా రెండంచెల బ్యారికెడ్లు ఏర్పాటు చేయించారు. దసరాకు వచ్చే భక్తులను జల్లు స్నానాలు మాత్రమే చేయడానికి అనుమతించాలని అధికారులను ఆదేశించారు.

### వైభవంగా అర్చక సభ

శనివారం దుర్గమ్మవారి ఆలయంలో అర్చకసభ వైభవంగా నిర్వహించారు. ఏపి, తెలంగాణలకు చెందిన ప్రధాన దేవాలయాల అర్చకుల వేదమంత్ర పఠనాలతో దుర్గమ్మవారి ఆలయ ప్రాంగణం మార్మోగింది. సుమారు వంద మంది అర్చకులు వేదమంత్ర పఠనాలు గావించారు. యాదగిరిగుట్ట, శ్రీశైలం, భద్రాచలం తదితర ప్రముఖ దేవస్థానాలకు చెందిన అర్చకులు పండితులు పాల్గొన్నారు.


శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం నుండి పట్టువస్త్రాలు తెస్తున్న ఇఓ


బాలకృష్ణకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తన్న దృశ్యం



ద్వారకా తిరుమల ఇఓ, పట్టువస్త్రాలు దుర్గమ్మ ఆలయ ఇఓకు అందిస్తున్న దృశ్యం



# ట్రాక్టర్ బోల్తా ఇద్దరు మృతి

**బాపట్ల జిల్లా తిమ్మాయిపాలెం ఎస్.సి. కాలనీలో విషాద ఛాయలు**

**అద్దంకి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** బ్రతుకుతెరువు కోసం కూలి పనికి బయలుదేరిన మహిళలు, పనిలోకి వెళ్ళకముందే జరిగిన ప్రమాదంలో ఇరువురు మహిళలు, అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి గాయాలు అయ్యాయి. అందిన వివరాలు ప్రకారం బాపట్ల జిల్లా అద్దంకి మండలం తిమ్మాయిపాలెం గ్రామం ఎస్‌సి కాలనీకి చెందిన వేము నరసమ్మ (60), కొప్పోలు స్వరూప రాణి (47)తోపాటు మరికొందరు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పోలవరం గ్రామ పొలాలలో పనులకై ఉదయం బయలు దేరారు. తిమ్మాయిపాలెం సమీపంలో ఒక ట్రాక్టర్ ఇటుకబట్టీలో లోడ్ చేయించుకొని, తిమ్మాయిపాలెం వైపు నుండి ముండ్లమూరు వైపు దర్శి రోడ్డులో వెళుతున్నది. అదే సమయంలో పొలం పనులకై వెళుతున్న వేము నరసమ్మ, స్వరూపరాణిలను ట్రాక్టర్ డ్రైవర్ తిమ్మాయిపాలెంలో ఇటుకల లోడుపై ఎక్కించుకుని వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో నరసమ్మ, స్వరూపరాణి అక్కడికక్కడే మృతి చెందారు. ఇంటిముందు ఇంకుడుగుంట తవ్వకుండగా ట్రాక్టర్ దూసుకొస్తున్న పరిస్థితిని గమనించిన టి.శ్రీనివాసరావు గుంటలో కూర్చోవడంతో ప్రాణాపాయస్థితి తప్పి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే శ్రీనివాసరావును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. అయితే మృతులు, నరసమ్మకు 5ఏళ్ళమే భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమెకు ముగ్గురు సంతానం, మరొక మృతురాలు స్వరూపరాణికి భర్త ముగ్గురు పిల్లలు వున్నారు. ఈ సంఘటనతో గ్రామంతోపాటు ఎస్‌సి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అద్దంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మూసీ ఉగ్రరూపం... పాతబస్తీ మునక

**నార్సింగి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర ప్రజలను శుక్రవారం రాత్రి మూసీ నది భయపెట్టింది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరద నీరు జంట జలాశయాలలోకి చేరింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట, హిమాయత్ జలాశయాల గేట్లు ఒకేసారి ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు మూసీలోకి వచ్చింది. శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు 11 ఎత్తి 21 వేల క్యూసెక్కుల నీటిని, గండిపేట జలాశయం గేట్లు 15 ఎత్తి 12 వేల క్యూసెక్కుల నీటిని ఒకేసారి 33.వేల క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి వదిలిపెట్టారు. దీంతో మూసీనది మహోగ్రరూపం దాల్చింది. అడ్డు వచ్చిన బ్రిడ్జిలన్నింటిని ముంచెత్తుతూ, పరివాహకంలో వెలిసిన ఇళ్లు, దేవాలయాలు, దోభీఘాట్‌లు, స్మశాన వాటికలన్నింటిని తనలో కలిపేసుకుంది. అంతకంతకూ వరద నీరు పెరుగుతుండడంతో పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లల్లో ఉండే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బికుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. రాత్రంగా నిద్రపోకుండా జాగారం చేశారు. శనివారం వరుణ దేవుడు కరుణించడంతో జంట జలాశయాలలోకి వరద నీరు రావడం తగ్గిపోయింది. దీంతో అధికారులు క్రమంగా గేట్లను మూసివేస్తూ వచ్చారు. మూసీలోకి వచ్చే వరద నీరు 33 వేల క్యూసెక్కుల నుంచి శనివారం సాయంత్రానికి కేవలం 14 వేల క్యూసెక్కులకు పడిపోయింది. అంటే 19,వేల క్యూసెక్కుల నీరు తగ్గిపోయింది. దీంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# సమన్వయంతో బందోబస్తు నిర్వహించాలి

**- విజయవాడ నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు**



**విజయవాడ క్రైం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ బందోబస్తు నిర్వహించాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కీలకమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారిని దర్శించుకోడానికి ముందురోజు రాత్రి నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అమ్మవారి దర్శనం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దేవాలయానికి వస్తున్న దృష్ట్యా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తీసుకోవాల్సి న పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసులతో కూలంకుషంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో సీపీ మాట్లాడుతూ చివరి ఐదు రోజుల్లో స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం నిమిత్తం వస్తారని, ఈ క్రమంలో ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియాల గురించి, అక్కడ భక్తుల కోసం ఏర్పాటు చేసే అవసరాలైన నీరు, పాలు, ఆహారం తదితరాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆదేశించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ భక్తులతో మర్యాదగా వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించేలా అధికారులు కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రొటీన్ బందోబస్తులా కాకుండా కొంత మనస్సు పెట్టి భక్తిశ్రద్ధలతో విధులు నిర్వహిస్తే భక్తుల మన్ననలతో పాటు అమ్మవారి ఆశీస్సులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, దేవాలయ ఇఓ సేనానాయక్, ఎస్‌పిలు కెజివి సరిత, కె.శ్రీనివాసరావు, ఆనందరెడ్డి, ఎస్‌విడి ప్రసాద్, ఏడిసిపిలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

28-09pg10fB 12 ong_28-09pg10fB.qxd 9/27/2025 11:06 PM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps